ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన
గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 11

డిసెంబర్, 2014

ఎడిటర్
**జె. రేమండ్ పీటర్** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**కె. యాదయ్య**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగా, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్, అపార్డ్**
**కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

Estd. 1954
AMR-APARD

ఎ.ఎం.ఆర్. -అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు
వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా
ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా
భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ....4
ఇంటింటికి మంచినీరు ....5
గుజరాత్‌లో వాటర్‌గ్రిడ్ పథకం అమలు తీరు ....8
పంచాయితీరాజ్ పరిపుష్టానికి చర్యలు ....9
అర్హులందరికీ 'ఆసరా' .... 10
నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వ వరం ఆసరా ....11
యువకులకు ఉచిత శిక్షణా అవకాశం .... 12
ధన్యజీవి -బియన్వీ .... 13
శ్రమ శక్తి చట్టాలు .... 14
జిల్లా ప్రణాళిక కమిటీచే జిల్లా అభివృద్ధి .... 18
వికలాంగుల అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు .... 21
వ్యవసాయం ఫలవంతానికి 'ఆత్మ' పథకాలు .... 22
పంచాయితీ స్థానిక పాలన .... 24
ధీరవనిత తెలంగాణ 'చాకలి ఐలమ్మ' .... 25
మూలాన్ని విస్మరించొద్దు .... 26
పాడి పరిశ్రమ – ఉపాధి కల్పనకు చేయూత –గ్రామాభివృద్ధి .... 27
ఎంపిటిసిల శిక్షణకు మెటీరియల్ .... 28
మహిళలకు సగ భాగం అందేలా చూడాలి .... 29
తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూధనాచారి .... 30
పార్లమెంటు సభ్యుల గ్రామదత్తత పథకం .... 31
నెల్లూరు జిల్లాలోని పుట్టంరాజు కండ్రిగను ఎం.పి సచిన్ తండూల్కర్ దత్తత .... 32
దేశ పౌరులు (కవితలు) .... 33
భారత్ నిర్మాన్ వాలంటీర్ల అపూర్వ విజయాలు .... 34
ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వికేంద్రికరణ 13 జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక .... 36
పెట్టుబడుల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ .... 40
సన్సద్ ఆదర్శ్ గ్రామయోజనపై అపార్డు – కేంద్ర గ్రామీణాభివృద్ధి
జాయింట్ సెక్రటరీతోవీడియో కాన్ఫెరెన్సు .... 41
మహిళలకు సంపూర్ణ భద్రత .... 42
గ్రామీణ రోడ్లను విస్తరించనున్న తెలంగాణ రాష్ట్రం .... 43
స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో గ్రామీణ ప్రజలు గాత్తేజంతో పాల్గొనాలి .... 44
శ్రీ విఘ్నేశ్వర ఎత్తిపోతల పథకం .... 46
రైతు సేవలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం .... 47
వరదలు – నివారణ చర్యలు .... 49
జెడ్‌పిటిసిలు ప్రజల అవసరాలను తీర్చేందుకు పకడ్బందిగా పని చేయాలి .... 51
వర్షపాతం – పూర్వాపరాలు .... 52
హైదరాబాద్ ఖ్యాతిని పెంచిన మెట్రో పోలీస్ ప్రపంచ కాంగ్రెస్ .... 54
పజల కలల్ని సాకారం చేసే బడ్జెట్ .... 56
'ఎయిడ్స్' వ్యాధి బారి నుండి బయటకు రావాలి .... 58
జెండర్ సమానత్వాన్ని వేతనాలు చెల్లింపులో పాటించాలి .... 59
అందరిని ఆనందపరచే "క్రిస్టమస్" పండుగ .... 60
గ్రామ పంచాయతీలు సౌరవిద్యుత్‌ను ప్రోత్సహించాలి .... 61
ఆదర్శనీయులు-వెలుగోడు భారత్‌నిర్మాణ్ వాలంటీర్లు .... 63
తెలంగాణ రాష్ట్ర జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ .... 64
నా రంగు చిరునామా -పల్లె .... 65

# ప్రతి ఇంటికి పైపు నీళ్ళ సరఫరాకు వాటర్‌గ్రిడ్ పథకం

మనిషి మనుగడకు మంచినీరు ఎంతో ముఖ్యావసరం. త్రాగునీటి కోసం గ్రామవాసులు రెండు నుండి మూడు కిలోమీటర్ల దూరం నడిచి కొండలు, వాగులు నీటి ఊట నుండి నీరు తీసుకొంటూ తమ రోజువారి వాడకంకు ఉపయోగించుకొంటున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకొంటున్నాయి. అయినను సుదూర, మారుమూల ప్రాంతాలలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం లేదు. ప్రకృతి ప్రసాదించిన వర్షాకాలంలో నీరంత వృధాగా సముద్రంలోకి పోతుంది. ఆ వర్షపు నీటిని నిల్వ చేసుకొనేందుకు తగిన చెఱువులు, కుంటలు గతంలో ఉండేవి. నేడు అవి కనుమరుగయ్యాయి. భూమిపై వత్తిడి, అవసరాలకు మించి ఆవాసాలను నిర్మించుట వలన, వ్యవసాయానికి చెరువులను పూడ్చి పంటలు పండించటానికి ఉపయోగించటంతో మొత్తంగా నీటికొరతకు దారితీస్తుంది.

అంతేగాక పట్టణీకరణలో భాగంగా నీటి నిల్వకు ఉపయోగించే చెరువుల్లో చేపల పెంపకంకు ఉపయోగించడం ద్వారా త్రాగునీరు నిల్వ సదుపాయాలను కోల్పోయాము. దానితో గ్రామాల్లో నీటి కొరత ఏర్పడింది. భూగర్భ జలాలను త్రాగునీటి కోసం వాడకంతో వాటిలోని శిలా, పటికలు మనిషి ఎముకల ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. ఏ త్రాగునీటి ఆధారం లేక ఆ భూగర్భ జలాలను వినియోగించుట ద్వారా గ్రామీణ జనం అంగవి కలురుగా మారడం, అనారోగ్యానికి గురికావడమో జరుగుతుంది. ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారంను చూపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'వాటర్ గ్రిడ్' పథకం ద్వారా రాష్ట్రంలోనున్న 8,600 గ్రామాలకు త్రాగు నీటిని పైపులు ద్వారా సరఫరా చేసేందుకు నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రజలకు వరం వంటిదని చెప్పాలి. ఈ వాటర్ గ్రిడ్ పథకంను గుజరాత్ రాష్ట్రంలో అమలుచేసి అన్ని గ్రామాలకు సురక్షితమైన మంచినీరును అందిస్తూ వుంది. అదే మోడల్‌గా తీసుకొని 9 జిల్లాల్లో వాటర్‌గ్రిడ్ పథకాన్ని అమలు చేసి ప్రతి ఒక్కరికి రోజుకు 110 లీటర్ల మంచినీరు పైపులు ద్వారా సరఫరా చేయటానికి నిర్ణయించింది తెలంగాణా ప్రభుత్వం. ఈ పథకం దిశల వారీగా, జిల్లాల వారీగా అమలు చేసి 2019 కల్లా అందరికీ ఇంటింటా సురక్షితమైన త్రాగునీరును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో గ్రామీణ వాటర్ గ్రిడ్ పథకం అమలును చేపడతాయి.

ఈ పథకం వ్యయం దాదాపు 27 వేల కోట్ల రూపాయలు. వచ్చే 2019 సంవత్సరం లోపు ఏ గ్రామం కూడా సురక్షిత మంచినీరు లేకుండా ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు లక్ష్యాన్ని నిర్ధేశించారు. ఈ కార్యక్రమం మంత్రి కె. తారకరామారావు నాయకత్వంలో అమలు చేయబడుతుంది. ఇప్పటికే ఈ వాటర్ గ్రిడ్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్ల రూపాయలను విడుదల చేసింది. యుద్ధ ప్రాతిపదికన ఈ పథకంను అమలు చేసేందుకు నీటి సరఫరా మంత్రిత్వశాఖ (RWS) చర్యలు చేపట్టింది. ఇందుకోసం 1,26,036 కిలోమీటర్ల పొడవున పైపులైన్లు వేస్తారు. ఈ వాటర్‌గ్రిడ్ పథకంలో అత్యంత ఆధునికమైన 'స్మార్ట్ టెక్నాలజీ'ని ఉపయోగిస్తారు. ఈ స్మార్టులు సాంకేతికత ద్వారా ఏదైనా నీటిపంపు పగిలినా, పూడుకుపోయినా, మురుగునీటి కాలువ పొంగి పొర్లుతున్నా తక్షణమే కనుగొని నివారణ చర్యలు చేపట్టడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. నీటి దుర్వినియోగాన్ని కూడా అరికట్టవచ్చు. ఈ వాటర్‌గ్రిడ్ పథకం టెక్నాలజీ ఆస్ట్రేలియా, అమెరికాలలో ఉపయోగించి నీటి కొరతను తీర్చే పద్ధతిని అవలంభిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో నీటి కొరతను తీర్చేందుకు భగీరథ యజ్ఞం ద్వారా శాశ్వత పరిష్కారం చేకూర్చనున్నారు. ఈ వాటర్ గ్రిడ్ పథకం అమలు జరిగితే మొత్తం తెలంగాణ ప్రజలకు సురక్షిత మంచినీటి కోరిక నెరవేరుతుందని ఆశిద్దాం.

( జె. రేమండ్ పీటర్ )



# ఇంటింటికి మంచినీరు

**తెలంగాణలోని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా మంచినీరు అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దాదాపు రూ. 25 వేల కోట్లతో గ్రిడ్‌ను ఏర్పాటు చేయడానికి ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. తొలి సంవత్సరం గ్రిడ్ పనుల కోసం వార్షిక బడ్జెట్‌లో రూ. 2 వేల కోట్లు కేటాయించింది. గ్రిడ్ పనుల సర్వే నిర్వహణకు రూ. 105 కోట్లు విడుదల చేసింది.**

**రాష్ట్రంలోని కోటికిపైగా కుటుంబాలకు రక్షిత మంచినీరును నల్లాల ద్వారా సరఫరా చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు సంకల్పించి అత్యంత ప్రతిష్టాత్మకంగా పథకం అమలుకు చర్యలు వేగవంతం చేశారు. రాబోవు నాలుగేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా ఉపరితల జలాలను రక్షిత మంచినీరుగా అందించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు.**

ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కోటి ఐదు లక్షల 76 వేల 922 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణలోని 25 వేలకు పైగా ఉన్న ఆవాస ప్రాంతాల్లో 31 శాతం ప్రాంతాలకే పూర్తి స్థాయిలో మంచినీరు అందుతుందని నిర్ధారించారు. దాదాపు 95 శాతం వరకు గ్రామాలు, పట్టణాలకు మంచినీటి సౌకర్యం కోసం పలు పథకాలు వచ్చినప్పటికీ, అవన్నీ కొంత మేరకే పని చేస్తున్నాయని అధికారులు నిర్వహించిన సర్వేలో తేలింది. దళిత వాడలు, గిరిజన తండాలు, ఆదివాసి గూడేలకు మంచినీరు అందడం లేదు. ప్రస్తుతం అమలులో ఉన్న మంచినీటి పథకాలు పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా చేయలేక పోతున్నాయి. ప్రజలకు అవసరమైన మేరకు నీటి సరఫరా జరగడం లేదు.

గ్రామీణ ప్రాంతాల్లోని అత్యధికులైన ప్రజలకు రక్షిత మంచినీరు అందడం లేదు. ప్రస్తుతం ఉన్న మంచినీటి పథకాల ద్వారా ఒక్కొక్కరికి రోజుకు 20 నుండి 40 లీటర్ల మేరకే మంచినీటిని సరఫరా చేస్తున్నారు. నగరాలు, పట్టణాల్లో శుభ్రమైన మంచినీరు లేకపోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మనిషికి జీవశక్తిని ఇచ్చేది పరిశుభ్రమైన మంచినీరే.

## రూ. 25 వేల కోట్లతో వాటర్‌గ్రిడ్

తెలంగాణలో కృష్ణా, గోదావరి లాంటి జీవనదులు ప్రవహిస్తున్నప్పటికీ ప్రజలు రక్షిత మంచినీటిని పొందలేకపోతున్నారు. తాగేనీళ్ల కోసం గ్రామీణ మహిళలు మైళ్లదూరం నడిచి వెళ్లాల్సి వస్తుంది.

రక్షిత మంచినీటిని నోచుకోక ఆదిలాబాద్ జిల్లాలోని గొండులు రోగాల బారిన పడుతున్నారు. నల్లగొండ జిల్లా ప్రజా జీవితం శాపగ్రస్తంగా ఫ్లోరోసిస్ బారిన పడుతున్నారు. అనేక ప్రాంతాల్లో నీటిలో ఫ్లోరైడ్ శాతం పెరిగిపోయింది. ప్రస్తుతం అమలులో ఉన్న మంచినీటి పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడటం లేదు. ప్రతి జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వేసవి కాలంలో నీటి లభ్యత మరింత తీవ్రతరమవుతుంది. కొన్ని పురపాలక సంఘాలు, మేజర్ గ్రామ పంచాయతీల్లో వారానికి ఒకసారి కొద్దిపాటి పరిమాణంలోనే మంచినీటిని సరఫరా చేసే పరిస్థితి నెలకొంది.

అందరికీ మంచినీళ్లు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ అనే పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం కింద ఇంటింటికి మంచినీటిని నల్లాల ద్వారా అందించడానికి చర్యలు వేగవంతం చేసింది. ప్రతి ఒక్కరికి గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 100 లీటర్లు, పట్టణాల్లో 135 లీటర్ల మంచినీటిని అందించే విధంగా ప్రణాళిక రూపుదిద్దుకుంది. రాబోయే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రిడ్‌కు రూపకల్పన చేసింది. తెలంగాణలో హైదరాబాద్ మినహా ప్రస్తుతం 2.19 కోట్ల మంది గ్రామీణ ప్రజలు, 67 లక్షల మంది పట్టణ ప్రాంత ప్రజలు ఉన్నారు. కాని వాటర్ గ్రిడ్ మాత్రం గ్రామీణ ప్రాంతాల్లో 3.24 కోట్ల మందికి, పట్టణ ప్రాంతాల్లో 1.46 కోట్ల మందికి మంచినీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రతి సాగునీటి ప్రాజెక్టులో పదిశాతం నీటిని వాటర్ గ్రిడ్‌కు కేటాయించాలని సంకల్పించింది. జూరాల, శ్రీశైలం, నాగర్జునసాగర్ పాలేరు, కిన్నెరసాని, వైరా, రామప్ప, ఎల్‌ఎండి, ఎంఎండి, కడెం, ఎల్లంపల్లి, కొమురంభీమ్, ఎస్ఆర్ఎస్‌పి, గడ్డెన్న, నిజాంసాగర్, మంజీర

తదితర ప్రాజెక్టుల నుండి నీటిని తీసుకొని పైపులైన్ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు 25 వేలకుపైగా ఉన్న జనావాస ప్రాంతాలకు మంచినీరు అందించాలని నిర్ణయించారు. వాటర్ 5గ్రిడ్ కోసం లక్షా 32 వేల కిలోమీటర్ల పొడవైన పైపులైన్లు ఏర్పాటు చేయడానికి సిద్ధపడ్డారు.

తెలంగాణలోని ప్రతీ ఇంటికి నల్లా ద్వారా మంచినీరు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న వాటర్ గ్రిడ్ పనులు మూడున్నర ఏళ్లలో పూర్తి కావాలని, గరిష్టంగా నాలుగేళ్లలో ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు అందించాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు లక్ష్యంగా పెట్టుకున్నారు.

అందుకు అనుగుణంగా పనులు వేగవంతం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కె.టి. రామారావు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రేమాండ్ పీటర్ నేతృత్వంలోని బృందం ఇప్పటికే గుజరాత్ సందర్శించి పైపుల నాణ్యతతో పాటు ఇతర సాంకేతిక అంశాలపై అధ్యయనం చేసి వచ్చింది. పూర్తి సర్వే కోసం రూ. 105 కోట్లు విడుదల చేసింది. గ్రిడ్‌ను నిర్వహించడానికి అవసరమైన విద్యుత్‌ను సమకూర్చేందుకు ప్రత్యేక సబ్ స్టేషన్లు నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తెలంగాణ అంతటా సమీప నీటి వనరుల నుండి నీటిని తోడి ఎత్తైన కొండలపైకి ఎక్కించి అక్కడి నుండి గ్రావిటీ ద్వారా గ్రామాలకు నీరు అందిచాలనేది ఈ గ్రిడ్ ప్రధాన ఉద్దేశం. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సిద్దిపేట సభ్యునిగా ఉన్న సమయంలో తన నియోజక వర్గం ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎల్ఎమ్‌డి నుండి పైపులైన్ల ద్వారా సిద్దిపేట దగ్గరలోని గుడ్డేలగుల గుట్ట పైకి నీటిని తరలించారు. అక్కడి నుండి గ్రావిటీ ద్వారా నీటిని నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు సరఫరా చేశారు. అదే స్ఫూర్తితో తెలంగాణ వాటర్ గ్రిడ్‌కు రూపకల్పన చేశారు.



వాటర్ గ్రిడ్ నిర్వహణకు 90.04 టిఎంసీల నీరు అవసరం అవుతుందని అంచనా వేశారు. గోదావరి బేసిన్ నుండి 51.35 టిఎంసీలు, కృష్ణా బేసిన్ నుండి 38.69 టిఎంసీల నీటిని గ్రిడ్ అవసరాల కోసం పొందాలని భావిస్తున్నారు. ఇతర నీటి వనరుల నుండి కూడా అందుబాటులో ఉన్న జలాలను గ్రిడ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియ కూడా పరిశీలనలో ఉంది. ఈ గ్రిడ్‌ను పూర్తి చేసిన పక్షంలో 2050 వరకు కొత్తగా మంచినీటి కోసం పథకాలు చేపట్టాల్సిన అవసరం ఉండబోదు. కృష్ణా నది నీటిపై నిర్మించిన జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్, కోయిల్ సాగర్, ఎస్ఎల్‌బిసి, గోదావరి బేసిన్‌లోని ఎస్ఆర్ఎస్‌పి, సింగూరు, ఎల్ఎండి, మిడ్ మానేరు, కొమురమ్‌భీమ్, కడెం, నిజాంసాగర్, దేవాదుల తదితర ప్రాజెక్టు నుండి అవసరమైన నీటిని మంచినీటి కోటా కింద తీసుకొని గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు.

గ్రిడ్ ద్వారా ప్రజల మంచినీటి అవసరాలను తీర్చడంతో పాటుగా పరిశ్రమలకు కూడా నీరందించడం జరుగుతుంది. గ్రిడ్ ఏర్పాటులో భాగంగా ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంకులు, పైపులైన్లూ ఉపయోగించుకుంటారు. అవసరమైన చోట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నిర్మించడం జరుగుతుంది.

నీటి వనరుల నుండి ఇంటికి నల్లా ఏర్పాటు చేసే వరకు వివిధ దశల్లో పైపులైన్ల నిర్మాణం చేపడతారు. ప్రధానమైన గ్రిడ్ కోసం 5,227 కిలో మీటర్ల పొడవున ట్రంక్‌లైన్ పైప్‌లైన్ ఏర్పాటు చేస్తారు. సెకండరీ నెట్‌వర్క్ కోసం 45,809 పొడవున పైప్‌లైన్ నిర్మించడం జరుగుతుంది. మరో 75 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తారు. ఈ గ్రిడ్ పనులన్నింటిని గ్రామీణ మంచినీటి పథకం పరిధిలోకి తీసుకొచ్చారు.

తెలగాణ వాటర్ గ్రిడ్‌ను 26 విభాగాలుగా విభజించారు. ఇందుకోసం 26 పాయింట్లను గుర్తించారు. ఎక్కడి నుండిఎంత నీరు తీసుకొని ఎక్కడికి పంపింగ్ చేయాలనేది కూడా నిర్ణయించారు. ఎక్కడి నీటి వనరును అక్కడే ఉపయోగించుకొనే విధంగా గ్రిడ్ నిర్మాణం జరుగనుంది.

*గ్రిడ్‌ల స్వరూపం ఈ క్రింది విధంగా ఉంది.*

- శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా కొల్లాపూర్ నియోజక వర్గంలోని ఎల్లూరు నుండి నీటిని తోడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని 23 మండలాలకు, 5 పురపాలక సంఘాలకు నీరు అందిస్తారు. కొల్లాపూర్, కొడంగల్, అచ్చంపేట, జడ్చర్ల, నాగర్ కర్నూలు, షాద్‌నగర్, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మంచినీరు అందిస్తారు.
- జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుండి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్, దేవరకద్ర, గద్వాల, మహబూబ్‌నగర్, మక్తల్, నారాయణపేట, వనపర్తి, నియోజకవర్గాల్లోని 36 మండలాలు, 5 పురపాలక సంఘాలకు మంచినీరు అందించడం జరుగుతుంది.
- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్టణం, మేడ్చల్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్ నియోజక వర్గాల్లోని 14 మండలాలు, 3 మున్సిపాలిటీలకు నీరు అందుతుంది.
- పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, పరిగి, తాండూరు నియోజక వర్గాల్లోని 14 మండలాలు, మూడు మున్సిపాలిటీలకు నీరిస్తారు.
- నాగార్జునసాగర్ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నల్లగొండ జిల్లాలోని ఆలేరు, భువనగిరి, దేవరకొండ, మునుగోడు, నియోజకవ ర్గాల పరిధిలోని 20 మండలాలు, రెండు పురపాలక సంఘాలకు నీరు అందిస్తారు.

* ఉదయం సముద్రం ద్వారా నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల్లోని 20 మండలాలు, రెండు పురపాలకు సంఘాలకు నీరిస్తారు.
* నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ నుండి నల్లగొండ జిల్లాలోని హుజూర్ నగర్, కోదాడ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజక వర్గాల్లోని 15 మండలాలు, మూడు మున్సిపాలిటీలకు మంచినీరు అందిస్తారు.
* సింగూరు ప్రాజెక్టులోని మెదక్ గ్రిడ్ ద్వారా మెదక్ జిల్లాలోని దుబ్బాక, మెదక్, నారాయణఖేడ్, నియోజక వర్గాల్లోని 14 మండలాలు, రెండు పురపాలకు సంఘాలకు నీటిని సరఫరా చేస్తారు.
* సింగూరు ప్రాజెక్టు పరిధిలోని సంగారెడ్డి గ్రిడ్ ద్వారా మెదక్, రంగారెడ్డి జిల్లాల్లోని ఆందోళ్, పటాన్‌చెరువ, సంగారెడ్డి, వికారాబాద్, జహీరాబాద్ నియోజక వర్గాల్లోని 19 మండలాలు, 4 మున్సిపాలిటీలకు మంచినీరు అందించడం జరుగుతుంది.
* మంజీరా బ్యారేజీ పరిధిలోని గజ్వేల్ గ్రిడ్ ద్వారా మెదక్ జిల్లాలోని గజ్వేల్, నర్సాపూర్ నియోజక వర్గాల్లోని 18 మండలాలు, 3 మున్సిపాలిటీలకు మంచినీరు అందిస్తారు.
* ఎస్సారెస్పీ బాల్కొండ నుండి నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి నియోజక వర్గాల్లోని 21 మండలాలు, 2 మున్సిపాలిటీలకు నీరందిస్తారు.
* నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నిజామాబాద్ జిల్లాలోని బోధన్, బాన్సువాడ, జుక్కల్ నియోజక వర్గాల్లోని 16 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు మంచినీటిని సరఫరా చేస్తారు.
* ఎస్ఆర్ఎస్‌పి ద్వారా కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి, జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల్లోని 11 మండలాలు, 3 మున్సిపాలిటీలకు మంచినీరు అందిస్తారు.
* ఎమ్ ఎమ్ డి డెడ్ స్టోరేజ్ నుండి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల , వేములవాడ, నియోజక వర్గాల్లోని 9 మండలాలు, 2 మున్సిపాలిటీలకు మంచినీరు అందజేయడం జరుగుతుంది.
* ఎమ్ ఎమ్ డి డెడ్ స్టోరేజ్ నుండి మరో గ్రిడ్ ఏర్పాటు చేసి కరీంనగర్, వరంగల్ జిల్లాల పరిధిలోని హుస్నాబాద్, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గాల్లోని 21 మండలాలు, 2 మున్సిపాలిటీలకు మంచినీటిని సరఫరా చేస్తారు.
* ఎల్ ఎమ్ డి మానకొండూర్ నుండి కరీంనగర్, వరంగల్ జిల్లాలోని మనకొండూర్, హుజూరాబాద్, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 16 మండలాలు, రెండు కార్పోరేషన్లు, ఒక మున్సిపాలిటీకి మంచినీరు ఇస్తారు.
* ఎల్లంపల్లి బ్యారేజ్ నుండి కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లోని 20 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు మంచినీటిని అందించడం జరుగుతుంది.
* ఎస్ ఆర్ ఎస్ పి బాల్కొండ నుండి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్, నిర్మల్ నియోజకవర్గాల పరిధిలోని 15 మండలాలు, 2 మున్సిపాలిటీలకు మంచినీరు అందచేస్తారు.
* కొమురంభీమ్ ప్రాజెక్టు నుండి ఆదిలాబాద్ జిల్లాలోని అసిఫాబాద్, సిర్పూర్ నియోజక వర్గాల్లోని 10 మండలాలు, ఒక మున్సిపాలిటీకి మంచినీరు సరఫరా చేస్తారు.
* ఎల్లంపల్లి బ్యారేజి నుండి ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల నియోజకవర్గాలలోని 13 మండలాలు, 3 మున్సిపాలిటీలకు మంచినీరు ఇస్తారు.
* కడెం ప్రాజెక్టు నుండి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని 5 మండలాలకు మంచినీటిని సరఫరా చేస్తారు.
* పాలేరు రిజర్వాయర్ నుండి వరంగల్ జిల్లాలోని డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి నియోజక వర్గాల్లోని 10 మండలాలు, 2 మున్సిపాలిటీలకు మంచినీరు సరఫరా చేస్తారు.
* రామప్ప సరస్సు ద్వారా వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, ములుగు, పరకాల, వర్ధన్నపేట నియోజక వర్గాల్లోని 17 మండలాలు 2 మున్సిపాలిటీలకు మంచినీరు ఇస్తారు.
* గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, వరంగల్, జిల్లాల పరిధిలోని అశ్వరావుపేట, భద్రాచలం, కొత్తగూడెం, నర్సంపేట, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల్లోని 30 మండలాలు, 6 మున్సిపాలిటీలకు మంచినీరు అందిస్తారు.
* పాలేరు రిజర్వాయర్ ద్వారా ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల్లోని 8 మండలాలు, ఒక మున్సిపాలిటీకి మంచినీరు సరఫరా చేస్తారు.
* వైరా రిజర్వాయర్ ద్వారా ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా నియోజక వర్గాల్లోని 13 మండలాలు, ఒక మున్సిపాలిటీకి మంచినీరు ఇస్తారు.

గడ్డన్న ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ జిల్లాలోని 4 మండలాలకు, ఎల్ఎమ్‌డి ద్వారా సిద్దిపేట నియోజకవర్గంలోని 3 మండలాలకు ఒక మున్సిపాలిటీకి ఇప్పటికే మంచినీరు అందుతున్న గ్రిడ్ నుండి మినహాయించారు.

సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం నల్లగొండ జిల్లాలో 11,69,692 మంది, నిజామాబాద్ జిల్లాలో 7,21,775 మంది, ఖమ్మం జిల్లాలో 8,30,939 మంది, కరీంనగర్ జిల్లాలో 12, 66,720 మంది, వరంగల్ జిల్లాలో 11,07,000 మంది, మహబూబ్‌నగర్ జిల్లాలో 10, 01,243 మంది, మెదక్ జిల్లాలో 8,55,004 మంది, హైదరాబాద్‌లో 19,43,000 మంది జనాభా ఉన్నట్లు గుర్తించారు.

మరో రెండున్నర లక్షల మంది సర్వే పరిధిలోకి రాలేదని భావిస్తున్నారు. వీరందరికి సరిపడ రక్షిత మంచినీటిని సరఫరా చేయడానికి గ్రిడ్ రూపకల్పన జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి రోజుకు 100 లీటర్లు, పట్టణ ప్రాంతాల్లో 135 లీటర్లు అందించాలని సంకల్పించారు. 2050 సంవత్సరం వరకు నీటి సభ్యత, ప్రజల అవసరాలు తీర్చే విధంగా గ్రిడ్‌ను రూపొందించారు. పైపుల ద్వారా గ్రామాలకు నీటిని చేరవేయడం అక్కడి నుండి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వడంతో ఇంటింటికి మంచినీటి పథకాన్ని నాలుగేళ్ల కాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

ప్రజలకు మంచినీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. ఇప్పటి వరకు 95 శాతం గ్రామాలు, పట్టణాలకు మంచినీటి పథకాలు ఉనప్పటికీ వాటి నిర్వహణ సరిగా లేని కారణంగా అత్యధికులైన ప్రజలు రక్షిత మంచినీటిని పొందలేక పోతున్నారు. పలు గ్రామాల ప్రజలు దూరం నుండి బిందెల్లో నీరు తెచ్చుకుంటున్నారు. ఇక మీదట తెలంగాణలో అలాంటి పరిస్థితి ఉండదు. ఇంట్లోకే రక్షిత మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుంది.

*– శంకర్ పంతంగి*
*సీనియర్ జర్నలిస్టు*



# గుజరాత్‌లో వాటర్‌గ్రిడ్ పథకం అమలు తీరు

**నేడు ప్రతి ఒక్కరు గుజరాత్ మోడల్ అభివృద్ధి పథకాలను గూర్చి మాట్లాడుతున్నారు. గత దశాబ్ద కాంలో గుజరాత్‌లో నరేంద్రమోది ప్రభుత్వం ఆ రాష్ట్రంలో అనేక జటిలమైన సమస్యలకు పరిష్కారం చూపి శాశ్వత పరిష్కారంను చూపింది. ముఖ్యంగా అందులో వాటర్ గ్రిడ్ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి ఫలితాలను చూపారు.**

దేశ భూభాగంలో గుజరాత్ 6.39% వున్న మొత్తం జల వనరుల్లో ఆ రాష్ట్రం వాటా 2.28%గా ఉంది. ప్రతి 10 ఏళ్ళలో మూడేళ్ళు కరువు కోరల్లో చిక్కుకొనే రాష్ట్రం. దక్షిణ గుజరాత్, మధ్య గుజరాత్‌లో 80% ఉపరితల వనరులు కేంద్రీకృతం అవ్వగా మిగిలిన మూడు వంతులు భూభాగం 20% జలలాతోనే సరిపెట్టుకోవాల్సిన స్థితి. గుజరాత్ ప్రభుత్వం ప్రజల దాహార్తిని తీర్చేందుకు, మూగ జీవాలకు నీటిని సరఫరా చేయడం బోర్ల వినియోగంతో విద్యుత్ ఖర్చు పెరిగి మోపడంతయింది.

భూగర్భజలాలు అడుగంటి ఫ్లోరైడ్, నైట్రేట్ లవణ శాతం పెరగడంలో అక్కడి ప్రభుత్వం వాటర్ గ్రిడ్ నిర్మాణంకు మొగ్గు చూపింది. మోది ధృడసంకల్పం, అవినీతికి తావులేని సుపరిపాలనతో వాటర్‌గ్రిడ్‌ను విజయవంతం చేశారు.

కేవలం భూగర్భజలాల మీద ఆధారపడకుండా నదీ జలాలను సరియైన రీతిలో ఉపయోగంలోకి తెచ్చారు. నీరున్న చోట నుండి లేనిచోటకు తరలించడం చేశారు. దుర్భిక్షంతో ఉండే 'ఖచ్' సౌరాష్ట్ర గ్రామాలకు రాజధాని గాంధీనగర్ పరిసర గ్రామాల్లో సమానంగా త్రాగునీరు అందించాలన్న లక్ష్యంతో మోడీ వాటర్‌గ్రిడ్‌ను అమలు చేశారు. ఎలాంటి రాజకీయ అవరోధాలు వచ్చినా ధృఢ సంకల్పంతో కంట్రాక్టర్ల ధనదాహంకు ఆస్కారం లేకుండా, పనుల్లో రాజీ పడకుండా, నిర్ధేశించిన లక్ష్యాలను మార్చకుండా లక్ష్యభావంతో వాటర్‌గ్రిడ్ పథకాన్ని అమలు చేసి దేశానికే మార్గదర్శకమయ్యారు. వాటర్‌గ్రిడ్ భారీ కార్యక్రమం కాబట్టి భూసేకరలణలో ఎలాంటి అవరోధాలు వచ్చినా వాటిని అధిగమించేందుకు ప్రత్యేక చట్టాన్ని తెచ్చారు. త్రాగునీటిపై పైపులైన్లు భూమిలో 1.5 మీ లోతున వేసుకోవడానికి వీలుగా చేసిన చట్టం వల్ల ఎవరికీ ఇబ్బందులు రాలేదు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును నర్మదా -మేష నది జలాల ద్వారా ఆ రాష్ట్రంలో 60% మంది ప్రజలకు నీటి అవసరాలు తీరుతున్నాయి. మిగిలిన 40% ప్రజల దాహార్తిని ఇతర నదుల నీరు తీరుస్తుంది.



గ్రామీణ ప్రాంతాల్లో వాటర్‌గ్రిడ్ వల్ల ప్రతివ్యక్తికి రోజుకు వందలీటర్లు, పట్టణ ప్రాంతాలలో 140 లీటర్లు. త్రాగునీరు సరఫరా అవుతుంది. సర్దార్ సరోవర డాం నుంచి నర్మదా జలాలను, మహినది జలాలను పంట కాలువల ద్వారా తీసుకోవడంతో వాటర్ గ్రిడ్‌కు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం 2684 కిలో మీటర్లు పైపులైన్లు వేశారు. ఇందుకోసం 1,20,769 పైపులు పంపిణీ చేశారు.

గ్రిడ్‌లో భాగంగా 23,693 ఉపరితల రిజర్వాయర్లు 181 వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు నిర్మించారు. గుజరాత్ వాటర్ గ్రిడ్ ద్వారా 131 పట్టణాలు, 11,600 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుంది. గ్రిడ్ ద్వారా మొత్తం 4 కోట్ల జనాభాకు ప్రయోజనం చేకూరి వారి దాహాన్ని తీరుస్తుంది. ఈ వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు నిర్వహణకు కూడా గుజరాత్ సర్కారు పకడ్బందీ చర్యలు తీసుకుంది.

నది నీటిని ఇంటింటికి చేర్చేందుకు పనులు చేపట్టాల్సి ఉన్నందున అందుకోసం మూడు సంస్థలను ఏర్పాటు చేశారు. గుజరాత్ నీటి మౌలిక సదుపాయాల కల్పన సంస్థ, గుజరాత్ నీటి సరఫరా మురుగు నీటి బోర్డు, నీరు పారిశుధ్ధ్య నిర్వహణ సంస్థలను ఏర్పాటు చేశారు. మొత్తంగా నీటిని తరలించేందుకు అవసరమైన పనులను చేపట్టే బాధ్యతను జిడబ్ల్యు ఐఎల్ కు అప్పగించారు. భారీ పైపులైన్లు అవసరమైన పంపింగ్ చేసి నీటిని అందించే పనులను ఈ సంస్థ చూస్తుంది.

ఈ నీటిని శుద్ధి చేసి గ్రామాల వరకు చేర్చే బాధ్యతను జి డబ్ల్యుఎస్, ఎస్‌బిది మొత్తం 5 జోన్లుగా విభజించి 5 గురు చీఫ్ ఇంజనీర్లకు ఈ బాధ్యతను అప్పగించారు. గ్రామం పొలిమేర నుంచి ఇంటింటికి నీటిని సరఫరా చేసే బాధ్యత జిడబ్ల్యుఎస్ఎస్‌ది. నీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్న లక్ష్యంతో దీని బాధ్యత జిడబ్ల్యుఎస్ఎస్‌బి (వాస్మో)ది. నీటిని సక్రమంగా వినియోగించుకోవాలి అనేది ప్రజలకే అప్పగించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం పానీ సమితీలను ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణలో గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థను నిర్వహిస్తున్నాయి. స్వచ్ఛంద సేవల సహకారాన్ని కూడా ఈ పానీ సమితులు తీసుకొంటున్నాయి.

# పంచాయతీరాజ్ పరిపుష్టానికి చర్యలు



**పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె. తారకరామారావు పేర్కొన్నారు.**

2014-2015 ఆర్థిక సంవత్సరానికి పదమూడో ఆర్థిక సంఘం నిధులను పెద్దఎత్తున ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో అక్టోబర్ 29న కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

గ్రామ పంచాయతీలతో పాటు, స్థానిక సంస్థలు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసున్నదని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 2014-2015 ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో 1410.09 కోట్ల ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థల ద్వారా ఖర్చు చేయబోతున్నామని చెప్పారు. ఈ నిధులను గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల పరిషత్తులకు 10శాతం, జిల్లా పరిషత్‌లకు 20 శాతం కేటాయించనున్నట్లు మంత్రి చెప్పారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలతోనే ప్రభుత్వ విధానాలు రూపొందాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల్లోంచే 'మన ఊరు - మన ప్రణాళిక' ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 'మన ఊరు -మన ప్రణాళిక' కార్యక్రమంలో ప్రజలు సూచించిన ప్రాధాన్యతల ఆధారంగానే పనులు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. గ్రామ పంచాయతీలకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపించినట్లు వెల్లడించారు. గ్రామాల్లో దాహార్తి తీర్చేందుకు ప్రస్తుతమున్న తాగునీటి పథకాల నిర్వహణకు ఈ నిధులను ఉపయోగిస్తామని తెలిపారు.

ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం సర్పంచ్‌లు, కార్యదర్శులు వార్షిక ప్రణాళికలను రూపొందించి జిల్లా పంచాయతీ అధికారులకు సమర్పించాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారులతోపాటు ఎంపీడీవోలు, ఆర్డీవోలు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. గ్రామ పంచాయతీలతో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్‌లను బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

*- ఎస్.పి.ఆర్*

నేడు గుజరాత్‌లో 18,478 గ్రామాల్లో 18,185 పానీ సమితులు పని చేస్తున్నాయి. దాదాపు రెండు లక్షల మంది పానీ సమితుల్లో సభ్యులుగా ఉన్నారు. వీరిలో 74 వేల మంది మహిళలే దాదాపు 5,500 మంది పైగా పానీ సమితులకు మహిళలే నాయకత్వం వహిస్తున్నారు. 71 పానీ సమితుల్లో పూర్తిగా మహిళలే ఉన్నారు. 2610 పానీ సమితుల్లో సగం మంది మహిళలు ఉన్నారు. 10 నుంచి 12 మంది సభ్యులు ఉండే పానీ సమితుల గడువు రెండుళ్ళుగా నిర్ణయించారు. నీటి నిర్వహణతో పాటు కొత్త నీటి కనెక్షన్స్, నీటి చార్జీలు వసూళ్ళు మరమ్మత్తులు, తదితర పనులన్నిటిని ఈ పానీ సమితులు, వాస్మో పర్యవేక్షణలో నిర్వహిస్తున్నాయి.

గ్రావీటి ద్వారానే నీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్ వినియోగం తగ్గించడంపై దృష్టి పెడతారు. వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు కోసం ఎమ్ఎస్, డిఐ, పివిసి హెచ్‌డిపి పైపులను వాడారు. టర్న్‌కీ విధానంలో ప్రాజెక్టులు నిర్మించారు. 3 ఏళ్ళు పాటు ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత నిర్మాణ సంస్థలదే. కాగా వినియోగదారుల్లో కూడా బాధ్యత పెంచేలా నీటిని వినియోగించుకున్నందుకు కొంత మొత్తం చెల్లించి ఈ పద్ధతిని సమితులు అమలు చేస్తున్నాయి.


గృహా అవసరాలకు ఇచ్చే నీటికి వెయ్యి లీటర్లకు రెండు రూపాయలు వసూలు చేస్తున్నారు. పురపాలక సంఘాలకు రూ. 6 చొప్పున, కార్పొరేషన్ల నుంచి 1000 లీటర్లకు 10 రూపాయలు చొప్పున, పరిశ్రమలకు సరఫరా చేసే నీటికి రూ. 15 చొప్పున వసూలు చేస్తున్నారు. అయితే నీటికి ఎంత వసూలు చేయాలనేది గ్రామసభలు నిర్ణయించే విధంగా అధికారం ఇచ్చారు.

కొన్ని గ్రామాల్లో ఇంటికి 120 నుంచి 600 రూపాయల వరకు వసూలు చేస్తారు. ఇళ్ళ నిర్మాణం సందర్భంగా అడుగుకు రెండు రూపాయలు, పశువులు ఉంటే వాటికి కూడా నెలకు 8 రూపాయల చొప్పున, కొత్తనీటి కనక్షన్‌కు రూ. 2500. వంతున వసూలు చేస్తారు. పబ్లిక్ కుళాయిని ఉపయోగించుకునే కుటుంబాలు కూడా ఏడాదికి రూ. 60 చెల్లించాలి.

కాగా గుజరాత్‌లో నిర్మించిన వాటర్ గ్రిడ్ వల్ల గ్రామాల్లో ప్రజలంత రక్షిత మంచినీటినే ఉపయోగిస్తున్నారు. కాబట్టి వ్యాధులు లాంటివి పూర్తిగా అదుపులో వున్నాయి. ప్రజల జీవన ప్రమాణం క్రమంగా మెరుగవుతున్నాయి. నివాస ప్రాంతాల్లోనే నీరు లభ్యమవుతుందన్నందున సమయం చాలా ఆదా అవుతుంది. నీటి లభ్యత కారణంగా గ్రామాల నుండి వలసలు ఆగిపోయాయి. పట్టణాలపై వత్తిడి తగ్గుతొంది. ప్రజలు స్థానికంగానే ఉపాధి పొందుతున్నారు. నీటి లభ్యతతో గ్రామాల్లో పాడి పరిశ్రమ పురోగమిస్తొంది.

గుజరాత్‌లో గతంలో భూకంపంతో చిందర అయిన కచ్ ప్రాంతం ఈ వాటర్‌గ్రిడ్ పుణ్యమా అని నేడు పారిశ్రామికంగా ముందుకెళుతుంది. అత్యల్ప వర్షపాతం కలిగిన 'కచ్' ఏరియాలో నీటివసతి అందుబాటులోకి రావడం పారిశ్రామికంగా విస్తరిస్తోంది. అసాధ్యమనుకున్నది సుసాధ్యం చేసి చూపించి గుజరాత్ వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు ఇపుడు తెలంగాణ రాష్ట్రానికి కూడ స్ఫూర్తిదాయకమవుతుందని ఆశిద్దాం.

*- సి.ఎం.పి.*



# అర్హులందరికీ 'ఆసరా'

**పింఛన్లు, రేషన్‌కార్డుల అంశంపై తెలంగాణ ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావు చెప్పారు**

**మహబూబ్‌నగర్ జిల్లా కొత్తూరులో 'ఆసరా' సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నవంబర్ 8న లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.**

"తెలంగాణ రాష్ట్రంలో కొన్ని కష్టాలు ఉన్నాయని నేను ఎన్నికల సమయంలోనే చెప్పిన. ముక్కుసూటిగా మాట్లాడటమే నాకు తెలిసిన విద్య. అబద్దాలు చెప్పడమో, రాజకీయాల కోసం ప్రజలను గోల్‌మాల్ చేయడమో అది నా జన్మకే లేదు. రేషన్‌కార్డులు, పింఛను తొలగిస్తారంటూ కొంతమందిలో రకరకాల అనుమానాలు ఉన్నాయి. ప్రజలు ఆందోళన చెందవద్దు. ఒక్క అర్హుడిని కూడా వదిలి పెట్టకుండా ప్రభుత్వం పింఛన్, రేషన్‌కార్డులు ఇస్తది. అనర్హులకు కార్డులు అందకుండ చూస్తం. ఎవరికైనా అర్హత ఉండి కార్డులు రాకపోతే తహసీల్దార్ ఆఫీసులో దరఖాస్తు చేసుకోండి. మళ్లీ విచారణ జరిపించి కార్డులు ఇస్తం. కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నా ఒక్కొక్కరికి ఆరుకిలోల బియ్యాన్ని రూపాయికి కిలో చొప్పున ఎలాంటి సీలింగ్ లేకుండా ఇస్తం" అని సి.ఎం. పేర్కొన్నారు.

## మాటమీద నిలబడతాం

అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తామని, మాటమీద నిలబడతామని కేసీఆర్ స్పష్టం చేశారు. "ఎన్నికల సమయంలో సాధారణంగా రాజకీయ నాయకులు అబద్దాలు చెప్తరు. మనం ఇక్కడ రుణమాఫీ చేస్తమని చెప్పి అమలు చేసినం. రాబోయే రెండేళ్లలో మొత్తం రుణమాఫీ చేయబోతున్నం. కరెంట్ కష్టాలు ఉంటాయని మీ అందరికీ ఎన్నికల్లోనే చెప్పిన. అది షాపులో దొరికే వస్తువు కాదు. ఛత్తీస్‌గఢ్ నుంచి రావాలె. దానికి మరో ఏడాదిన్నర పడుతది. మూడేళ్ల తర్వాత ఒక్క క్షణం కూడా కరెంట్ పోనివ్వం. ఇది కేసీఆర్ మాట. ప్రజలు, రైతులు సహకరించాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు.

తాము నిరుపేదలకు రెండుపూటలా తిండి పెట్టడంతో పాటు వారి ఇతర అవసరాలూ కూడా తీరాలనే ఉద్దేశంతో 'ఆసరా'ను అమలు చేస్తున్నామని కేసీఆర్ చెప్పారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత టీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకే వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, వికలాంగులకు రూ. 1500 చొప్పున ఇస్తున్నామని తెలిపారు. ఈ పింఛన్లకు మూడువేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతోందని కెసిఆర్ వెల్లడించారు.

## గ్రామీణ రోడ్లకు తాగునీటికి ప్రాధాన్యమిస్తాం

గ్రామీణ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపయోగపడే గ్రామీణ రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యమిస్తామని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 20 వేల కిలోమీటర్ల బీటీ రోడ్లను రూ. 600 కోట్ల వ్యయంతో మెరుపరుస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల చెరువుల్లో ఏడాదికి 9 వేల చొప్పున చెరువులను పునరుద్ధరిస్తామని కేసీఆర్ వెల్లడించారు. దాంతోపాటు తాగునీటి కోసం వాటర్‌గ్రిడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూ. 30 వేల కోట్లతో చేపడుతోందని, దానికి సర్వే కోసం ఇటీవల రూ.110 కోట్లు విడుదల చేశామని తెలిపారు. సర్వే పూర్తయిన వెంటనే అన్ని జిల్లాల్లో వాటర్‌గ్రిడ్‌కు శంకుస్థాపన చేస్తామని సిఎం చెప్పారు

ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చే బాధ్యత తనదని సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. "మీ బిడ్డగా శపథం చేస్తున్న. . .ప్రతీ ఇంటికీ నల్లా ఇవ్వకపోతే మళ్ళీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ మీ ఓట్లడగదు. నిబద్ధత, ధైర్యం, మీ అందరి దీవెన, సహకారం, అండదండలు ఉంటేనే హరిత తెలంగాణ సాధ్యమవుతుంది. పేదల ముఖంలో చిరునవ్వుతో కూడిన తెలంగాణను చేసి అప్పచెప్పే బాధ్యత నాది. . ." అంటూ సీఎం తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎంపీలు జితేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

"సంక్షేమ రాజ్యంలో ప్రభుత్వాలు అమలు చేసే పథకాల మంచి చెడులు చూసేందుకు పేదవాడి ముఖమే ప్రతిబింబం. పేదల మోములో చిరునవ్వులు పలికించే పథకం ఏదైనా అది మంచి పథకమే. అందులో సందేహం లేదు. ప్రభుత్వ పథకాల మంచి చెడులను కొలిచేందుకు అదే ప్రామాణికం" అని జాతిపిత మహాత్మాగాంధీ ఎప్పుడో అన్న మాటలివి. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర తొలి ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆ మాటలను నిజం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

"ప్రతి పేదవాడి మోములో చిరునవ్వు చూడాలని, ఆత్మ హత్యలు లేని తెలంగాణా కావాలని కలలుగన్నం. ఉద్యమ పథంలో నాడుదే లక్ష్యంగా పనిచేసినం. నేడు తెలంగాణా సిద్ధించింది. నాటి కళల ను సాకారం చేసేందుకు రాత్రింబవళ్ళు శ్రమిస్తున్నం. తెలంగాణాలో ఎవరికీ చెందాల్సింది వారికే చెందాలి. అర్హులకు పూర్తి న్యాయం జరగాలి. అందుకే రాష్ట్రం ఏర్పడగానే తెలంగాణ పేరిట పథకాలను ప్రారంభిస్తున్నం" పేదల కంటి వెలుగు కోసం రూపొందించిన ఆసరా పథకం ప్రారంభం సందర్భంగా చేసిన ప్రసంగంలో మహాత్ముడి స్ఫూర్తి కనిపించింది, అందుకే బాపూజీ బాటలో తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు అడుగులు వేస్తున్నారని భరోసాగా చెప్పగల్గుతున్నం."

పథకాలుగానే కొనసాగాయి. అందుకు విరుద్ధంగా పేద ప్రజలను ఆదుకునే లక్ష్యంతో తెలంగాణా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, అవసరాల ఆధారంగా 'ఆసరా' పథకాన్ని ప్రవేశపెట్టారు.

అంతేకాదు గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని మొత్తంలో పింఛను మొత్తాన్ని పెంచారు. గతంలో వృద్ధులు, వితంతువులు, కల్లు గీత కార్మికులకు నెలకు కేవలం రూ. 200 మాత్రమే పింఛనుగా ఇచ్చేవారు, అలాగే వికలాంగులకు నెలకు రూ. 500 మాత్రమే ఇచ్చారు. అయితే, పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఈ మొత్తం ఒక వ్యక్తి జీవన పోషణకు సరిపోదని గ్రహించి, నిరుపేదలు సగౌరవంగా, సురక్షితంగా సమాజంలో బ్రతికేందుకు కనీసంగానే అయిన నెలకు రూ. 1000 రూపాయలు అవసరమని భావించారు.

అందుకే, కేవలం రూ. 200 ఉన్న వృద్ధాప్య, వితంతు, కల్లు గీత కార్మికుల పింఛను మొత్తాన్ని రూ. 1000 కి పెంచారు. అలాగే వికలాంగుల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి ఇచ్చే పింఛను మొత్తాన్ని రూ. 500 నుంచి ఒకేసారి రూ. 1500 లకు పెంచారు.

గతంలో అవిభక్త రాష్ట్రంలో పింఛను పథకాలకు ప్రభుత్వం సాలీనా రూ. 881.23 కోట్లు ఖర్చు చేసింది. కానీ, తెలంగాణ తొలి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఏకంగా రూ. 3,350 కోట్ల రూపాయలకు పెంచింది. ఇది 'న భూతో న భవిష్యతి' అని చెప్పవచ్చును.

# నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వ వరం ఆసరా

నవంబర్ 8 వ తేదీన తెలంగాణ ప్రభుత్వం గతానికి భిన్నంగా, వినూత్నంగా, ఉపయుక్తంగా వాండే 'ఆసరా' సామాజిక భద్రత పింఛన్ల పథకాన్ని ప్రారంభించింది. నవంబర్ 8వ తేదీన తెలంగాణ ప్రభుత్వం గతానికి భిన్నంగా, వినూత్నంగా, ఉపయుక్తంగా ఉండే 'ఆసరా' సామాజిక భద్రత పింఛన్ల పథకాన్ని ప్రారంభించింది.

మహబూబ్‌నగర్ జిల్లా కొత్తూరులో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పథకానికి శ్రీకారం చుట్టారు. అప్పుడే ఆయన తమ మనసులోని మాటను చాల స్పష్టంగా ప్రజల ముందుంచారు. చాలా స్పష్టంగా,"అర్హులందరికీ పథకాలు అమల య్యేలా చేస్తాం. అదే సమయంలో అనర్హులను ఉపేక్షించేది లేదు" అని అన్నారు. అదే రోజు జిల్లాల్లో మంత్రులు ఆసరాకు శ్రీకారం చుట్టారు.

ఆ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛను ఈ మేరకు పెంచింది, ఎందుకు పెంచింది, పెంపుదలకు వెనక ఉన్న సామాజిక దృక్పథం ఏమిటీ అన్న విషయాలను కూడా ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా ప్రజల ముందుంచారు.

ఇది చూడడానికి గత ప్రభుత్వాలు అమలు చేసిన పింఛను పథకాల అనిపించినా నిజానికి గతానికి - ప్రస్తుతానికి చాలా వ్యత్యాసం ఉంది. గతంలో పింఛను పథకాలన్నీ, ముఖ్యమంత్రి పేర్కొన్నట్లుగా ఇంచుమించుగా రాజకీయ ఓటు బ్యాంకు

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 1000 వంతున, వికలాంగులకు రూ. 1500 వంతున పింఛను ఇవ్వడం లేదు. అంతేకాదు ఇంత పెద్ద మొత్తం (రూ. 3,350కోట్లు) సామాజిక భద్రత కోసంగా ఖర్చు చేయలేదు. అందుకే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం పింఛన్ల విషయంలో ఇతర రాష్ట్రాలకు తలమానికంగా ఉంది. ముఖ్యమంత్రి మాటల్లో చెప్పాలంటే నెంబర్‌వన్‌గా ఉంది.

ఇలా సంక్షేమం, సామాజిక భద్రతా అవసరాలను పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు సమాజంలోని నిరుపేదలకు సామాజిక భద్రత కల్పించడంతో పాటుగా, నిరుపేదలకు నిండిన భరోసాను ఇచ్చేవిధంగా 'ఆసరా' అవకాశం కలిపిస్తుంది. అందుకే ఈ పథకం పేదల మొహంలో చిరునవ్వులు పూయిస్తోంది. చిరుదివ్వెలు వెలిగిస్తోంది.

అదొకటి అయితే, సామాజిక భద్రత పేరిట గతంలో జరిగిన అవకతవకలు చాలానే ఉన్నాయి. నిరుపేదలకు అందవలసిన పింఛన్లు పెద్దలు గద్దల్లా ఎగరేసుకపోయిన ఉదంతాలు అనేకం గతంలో వెలుగు చూశాయి. అంతేకాదు, లబ్దిదారుల ఎంపికలో రాజకీయ, ప్రాంతీయ వివక్ష చోటు చేసుకున్న సందర్భాలు కోకొల్లలుగానే ఉన్నాయి. పట్టుమని పాతికేళ్లు నిండని 'అస్మదీయులకు' వృద్యాప్య పింఛన్లు మంజూరైన రోజులున్నాయి.



Sthanika_BW_Dec14.indd 1 28/11/14 3:36 PM

రాజకీయ అండదండలుంటే చాలు ఇంటిల్లి పాదికీ ఏదో ఒక పింఛను మంజూరైన చిత్ర విచిత్ర విన్యాసాలు గత చరిత్రలో ఎన్నో ఉన్నాయి. అందుకే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టారు. గత చరిత్ర పునరావృతం కాకుండా ఉండేందుకు లబ్ధిదారుల ఎంపికలో నిండు వడపోత విధానాన్ని తీసుకొచ్చారు.

పింఛన్ల కోసంగా ప్రత్యేక నమోదు చేపట్టారు. వ్యక్తీగతంగా ఎవరికీ వారు తమ పేరును నమోదు చేసుకునే వీలు కలిపించారు. ఇది సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయం. అందులో సందేహం లేదు. పేదల సొమ్ము పేదలకు మాత్రమే చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఆహార భద్రత రేషన్ కార్డులు, పింఛను లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను చేపట్టింది.

ఇందులో భాగంగానే 39.63 లక్షల మంది పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 25 లక్షలకు పైగా దరఖాస్తుల పరి శీలన పూర్తయింది. అంతేకాదు, ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగి ంచాలని, నిరుపేదలు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది.

అయితే, దురదృష్టవశాత్తు ఈ పథకం విషయంలో కొన్ని అపోహలు, అనుమానాలు ప్రచారంలోకి వచ్చాయి. కొందరు ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి ప్రచారం సాగిస్తున్నరేమో అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలు చిన్ని చిన్ని లోపాలను భూతద్దంలో చూపే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రజలకు భరోసా ఇవ్వవలసిన రాజకీయ పార్టీలు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి.

అర్హులైనవారికి మరింత మెరుగైన ప్రయోజనం చేకుర్చాలనేది ప్రభుత్వ సంకల్పం. ఈ విషయం అందరికీ తెలిసిందే అయినా, ఇంత చక్కటి పథకాన్ని కూడా రాజకీయ కోణంలో చూడడం వలన కొన్ని అనర్థాలు చోటు చేసుకున్నాయి.

మరో వంక క్రిందిస్థాయి సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడం, వారిలో సరైన అవగాహన లేకపోవడం వలన కూడా కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న మాట వాస్తవం. అయితే అ పరిస్థితిని ముఖ్య కె. చంద్రశేఖరరావు అన్నట్లుగా ప్రభుత్వం ఆరు నూరైనా ఆసరా పథకాన్ని అమలు చేయాలనే ధృఢ సంకల్పంతో ఉంది. ఇందులో మరో అభిప్రాయానిక తావు లేదు.

*-రాజనాల బాలకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్*

# యువకులకు ఉచిత శిక్షణా అవకాశం

**ఆంధ్రప్రదేశ్ బ్యాంకర్ల గ్రామీణ మరియు ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ గ్రామీణ నిరుద్యోగుల యువతకు శిక్షణా తరగతులు డిసెంబర్ 18, 2014 నుండి ఫిబ్రవరి 04, 2015 వరకు జరుపబడతాయి.**

☆ కోర్సు మొబైల్ సర్వీసు - అర్హత ఎస్.ఎస్.సి ఆ పైన. 30 మంది. వయస్సు 18- 30 సంవత్సరాలు.

☆ యం. ఎస్. ఆఫీసు - ఇంటర్‌పాస్, ఆపైనా. 35 మంది. వయస్సు 18-30 సంవత్సరాలు.

☆ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ ఇంటర్ పాస్ మరియు పి.సి. హార్డ్‌వేర్‌లో నిపుణత, 40 మంది. వయస్సు 18-30 సంవత్సరాలు.

☆ డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్ అగ్రికల్చర్ పంపుసెట్ రిపెయిర్ యస్.ఎస్.సి పాస్/ ఫెయిల్ మరియు ఆ పైన, 25 మంది. వయస్సు 18-30 సంవత్సరాలు.

ఇందు చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు ఇది వరకే ఇటువంటి శిక్షణ పొందిన అభ్యర్థులు, ఇంజనీరింగ్, యంబిఎ ఎంసిఎ చదివినవారు అర్హులు కారు. శిక్షణా సమయంలో అభ్యర్థులు ఇనిస్టిట్యూట్ హాస్టల్‌లోనే బస చేయాలి. శిక్షణార్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యంతో శిక్షణ ఇస్తారు. ఎంపిక చేసిన అభ్యర్థులు 18.12.2014న ఉ॥ 9.30 గం॥ లోపు మా ఆ సంస్థ ఆవరణకు రావాలి.

**అభ్యర్థులు తమతో తీసికొని రావలసిన ముఖ్య పత్రాలు:**

☆ ఒరిజినల్ యస్.యస్.సి / ఇంటర్ / డిగ్రీ సర్టిఫికేట్లు, మరియు వాటి జిరాక్స్ కాపీలు రెండు సెట్లు (శిక్షణ పూర్తి అయిన తరువాత ఒరిజినల్ సర్టిఫికేట్లు తిరిగి ఇవ్వబడును).

☆ మూడు పాస్‌పోర్టు సైజు కలర్ ఫోటోలు.

☆ రేషన్ కార్డు / ఆధార్ కార్డు / ఆరోగ్య శ్రీ కార్డు / ఓటర్ కార్డు జిరాక్స్ కాపీలను, కుల ధృవీకరణ పత్రాలు (యస్.సి., యస్.టి., బి.సి. అయినచో).

అదనపు సమాచారం / సహాయం కోసం అన్ని పని దినములలో, పని వేళలలో (ఉ॥ 10:00 నుండి సా॥ 5:00 గం॥) ఈ క్రింది నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించగలరు.

**ఫోన్ నెం. 040 - 6002 6350, 6002 6351**

*- ఎం.ఎం.ఆర్. - అపార్డు*



Sthanika_BW_Dec14.indd 2 28/11/14 3:36 PM

# ధన్యజీవి - బియన్వీ

**భా**రత నిర్మాణానికి
వాలంటీర్లొస్తున్నరు
క్లుప్తంగా 'బియన్వీ'
అసలైతే 'ప్రజల మనిషి'

ప్రభుత్వ పథకాలకైతే
ప్రచార కర్తలు వీరు
ప్రజల కాంక్ష వీడేర్పగ
వారధుల వంటి వారు

సంక్షేమపు పథకాలను
ప్రజల దరికి చేరవేయ
ప్రజలకు ఆప్తులు వీరు
ప్రభుత్వంకేమో సన్నిహితులు

ఉద్యోగులు కారు వారు
జీత బత్తెములు లేవు
సామాజిక చైతన్యపు
'దీపకళిక' వంటి వారు

తాము వెలుగుచుంటారు
ప్రజకు వెలుగునిస్తారు
తమ బ్రతుకులు బ్రతుకుతూనే
జన హితాన్ని కోరుతారు

ప్రజల మధ్య జీవిత మది
'జావళీల' పాటగాడు
జన చేతన క్రతువు నందు
జపం చేస్తూ వుంటారు

పాలన విధి విధానాలు
పలు విధాల తెలుసుకొని
పథకాల అమలునకై
పరితపించెదరు వీరు

ప్రజల అవసరాలేమిటో
పరిశోధించెదరు వీరు
పథకాలను అన్వయించి
ఫలితాలను చేకూర్తురు

సామాజిక 'కాపులు' గా
సమన్వయంతో వ్యవహరించి
మంచితనం మూటగట్టి
మందికి చేర్పించెదరు.

ధన్యులు 'బియన్వీలు'
జయహో 'బియన్వీలు'
పథనిర్దేశమునకు
పెదకాపులు మీరయ్యా !

జయహో బియన్వీలు
జయ జయహో బియన్వీలు

– *జనార్ధన రావు హజారి*
*హెచ్ ఆర్డీ కన్సల్టెంట్*
*జిల్లా నీరు మరియు పారిశుధ్య కమిటీ*
*రంగారెడ్డి జిల్లా*



Sthanika_BW_Dec14.indd 3 28/11/14 3:36 PM

# శ్రమ శక్తి చట్టాలు

మహిళల పట్ల లింగవివక్షత చూపకుండా అర్హులయిన వారికి పని కల్పించాలిని ఈ చట్టాలు చెపుతున్నాయి.

### సమాన వేతన చట్టం 1976

ఆడవారు చేసినా, మగవారు చేసినా కూలి/జీతం ఒకే మాదిరిగా ఇవ్వాలి, ఒకరికి ఎక్కువ మరొకరికి తక్కువ ఇవ్వకూడదు. ఇదే సూత్రాన్ని సమాన వేతన చట్టం 1976 చెపుతుంది.

ఈ చట్టం ఒకే రకమైన పనిని, ఒకే విధమైన బాధ్యతలు కలిగిన పనిని చేసిన ఆడవారికి, మగవారికి సమానమైన జీతాన్ని ఇవ్వాలి అని యజమానిని ఆదేశిస్తుంది.

### ప్రసూతి చట్టం 1961

ఈ చట్టం ప్రకారం గర్భవతి అయిన స్త్రీలను ప్రసవించే సమయానికి ఆరువారాల ముందు మరియు ప్రసవించిన తరువాత ఆరువారాల వరకు పనిలో నియమించుకోకూడదు. ఆ మొత్తం కాలానికి యజమాని ఆమెకు పూర్తి వేతనం చెల్లించాల్సి ఉంటుంది.

### తోట కార్మికుల చట్టం1951

సెక్షన్ 11 ప్రకారం 50 లేక అంతకంటే ఎక్కువ స్త్రీలు పనిచేస్తుంటే లేదా 20 మంది చిన్న పిల్లలున్నా, యాజమాన్యం క్రెష్‌లు నడపాలి. సెక్షన్ 25 ప్రకారం స్త్రీలను రాత్రి సమయాలలో పనికి వినియోగించరాదు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే 3 నెలల జైలు లేదా రూ. 500 జరిమానా లేదా రెండూ కలిపి విధించవచ్చు.

### ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థలు చట్టం 1988

ఈ చట్టం ప్రకారం సెక్షన్ 23 క్రింద స్త్రీలను రాత్రి 8.30 నుంచి 6.00 గంటల దాకా పనికి వినియోగించరాదు. సెక్షన్ 24, 25 స్త్రీలకు ప్రసూతి సెలవు, సౌకర్యాలు మంజూరు చేస్తాయి. కనీసం 6 నెలలు ఒకే సంస్థలో పనిచేసిన స్త్రీలు కాన్పుకు ముందు 6 వారాలు, కాన్పు తర్వాత 6 వారాలు సెలవు ఉపయోగించుకోవచ్చు. సెలవు తీసుకోకుండా పనిచేసి జీతం పొందటం, వారంలో ఒక రోజులసెలవు, ఉద్యోగ భద్రత, పనిగంటలు, వేతనాలు సకాలంలో చెల్లించడం మొదలైన ఎన్నో నిబంధనలు, స్త్రీ పురుషులందరికీ వర్తిస్తాయి.

### చట్ట పరిజ్ఞానం

**పోలీసు స్టేషన్ నుండి కోర్టు వరకు**

పోలీస్ స్టేషన్‌ను తలుచుకోగానే ఖాకీ బట్టలు, లాఠీలు, తుపాకులు, నేరస్థులు, అరుపులు, కొట్లాటలు, గుర్తుకు వస్తాయి కదా! అలాంటి భయం కొలిపే వాతావరణాన్ని తలుచుకొని 'అమ్మో' అనుకుంటాం. ఈ కేసులు పెట్టడం, పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరగడం ఎందుకు అనుకుంటాం.

కానీ మన చట్టాలు ఏం చెపుతున్నాయి? మనకున్న హక్కులేమిటీ ఎప్పుడు, ఎట్లా, ఏ పద్ధతిలో పోలీసు స్టేషన్‌కు వెళ్ళాలి? అనే ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటే అన్యాయాన్ని ఎదిరించగలుగుతాం. మన హక్కులను కాపాడుకోగలుగుతాం. పోలీసు స్టేషన్‌కు వెళ్ళాల్సిన అవసరం మనకు రెండు సందర్భాలలో కలుగుతుంది.

ఒకటి - పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి

రెండు - పోలీసులు మనల్ని అరెస్టు చేసినప్పుడు

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడానికి ఎలా, ఎప్పుడు వెళ్ళాలి?

మనకు అన్యాయం జరిగినప్పుడు, క్రిమినల్ కేసు పెట్టడానికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు వ్రాత పూర్వకంగా ఇవ్వాలి. అందులో జరిగిన అన్యాయం ఏ రోజున, ఏ సమయాన జరిగింది, దానిని చూసిన సాక్ష్యులెవరైనా ఉంటే ఆ వివరాలు స్పష్టంగా వ్రాసి క్రింద సంతకం చేయాలి. రాయటం రాని వారయితే తనకు నమ్మకమైన వ్యక్తులతో లేక సంబంధిత పోలీసు అధికారితో రాయించుకోవాలి. ఏం రాశారో చదివించుకున్న తరువాతనే క్రింద తన వేలిముద్ర/ సంతకం పెట్టాలి. అప్పుడు ఆ కేసును పోలీస్ వారు నమోదు చేస్తారు. దీనినే కేసు రిజిష్టరు చేయడం లేక ఎఫ్.ఐ.ఆర్. నమోదు కావడం అంటారు.

### ఎఫ్.ఐ.ఆర్. అంటే ఏమిటి?

ఇది పోలీసు వారి దగ్గర ఉండే ప్రథమ సమాచార నివేదిక ఎఫ్.ఐ.ఆర్. నమూనా ఈ క్రింది విధంగా ఉంటుంది.

ప్రథమ సమాచార నివేదిక

ఎ.పి.యం. ఆర్డర్ 470

ఫారము : 62

1. జిల్లా ....................................... పోలీసు స్టేషన్.........................

   సంవత్సరం ..........................................................................

   ప్రథమ సమాచార నివేదిక నెం.................................................

2. 1. చట్టం............................ విభాగాలు...........................

   2. చట్టం............................ విభాగాలు...........................

   3. చట్టం............................ విభాగాలు...........................



Sthanika_BW_Dec14.indd 4 28/11/14 3:36 PM

| | | | | |
|---|---|---|---|---|
| **సెక్షన్ 342** | ఎక్కడికీ పోకుండా చట్ట వ్యతిరకంగా బంధించడం | సంవత్సరం వరకు జైలు శిక్ష, వేయి రూపాయల వరకు జరిమానా లేక రెండూ | బెయిలబుల్ | ఏ మెజిస్ట్రేట్ కోర్టు అయినా |
| **సెక్షన్ 354** | అత్యాచారం జరపాలనే ఉద్దేశ్యంతో స్త్రీపై దౌర్జన్యం చేయడం | రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేక రెండూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం ఏడు సంవత్సరాలు జైలు శిక్ష | బెయిలబుల్ | ఏ మెజిస్ట్రేట్ కోర్టు అయినా |
| **సెక్షన్ 363** | కిడ్నాపింగ్ (బలవంతంగా ఎత్తుకుపోవడం) | ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష | నాన్ బెయిలబుల్ | ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ |
| **సెక్షన్ 372** | మైనర్ బాలికను వేశ్యావృత్తికోసం అమ్మేయడం, అత్యాచారం | పది సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమాన పది సం. వరకు | నాన్ బెయిలబుల్ | సెషన్స్ కోర్టు |
| **సెక్షన్ 376** | పన్నెండు సంవత్సరాల లోపు బాలిక శారీరక సంబంధం (భార్య అయినా సరే) | జైలు శిక్ష మరియు జరిమాన లేక జీవితఖైదు | నాన్ బెయిలబుల్ | సెషన్స్ కోర్టు |
| **సెక్షన్ 494** | భార్య బ్రతికి ఉండగానే మరొక పెళ్ళి చేసుకోవడం | ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా | బెయిలబుల్ | ఫస్ట్‌క్లాస్ |
| **సెక్షన్ 495** | మొదటి పెళ్ళిని దాచిపెట్టి రెండవ పెళ్ళి చేసుకొనే భర్త / భార్య | పది సంవత్సరాల జైలు శిక్షణ మరియు జరిమానా | బెయిలబుల్ | ఏ మెజిస్ట్రేట్ అయినా |
| **సెక్షన్ 497** | వివాహేతర సంబంధం | అయిదు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేక జరిమానా లేక రెండు | బెయిలబుల్ | ఏ మెజిస్ట్రేట్ అయిన |
| **సెక్షన్ 498-ఎ** | పెళ్ళైన స్త్రీతో ఆమె భర్త అతని తరపు చుట్టాలు క్రూరంగా ప్రవర్తించడం | మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా | నాన్‌బెయిలబుల్ | ఫస్ట్ క్లాసు మెజిస్ట్రేట్ |
| **సెక్షన్ 509** | స్త్రీని అగౌరపరిచే విధంగా మాట్లాడటం, సైగలు చేయడం లేక ఏదైనా చర్య చేయడం | సంవత్సరం వరకు సాధారణ జైలు శిక్ష లేక జరిమానా లేక రెండు | బెయిలబుల్ | ఏ మెజిస్ట్రేట్ అయిన |

**కాగ్నిజబుల్ నేరం :** పోలీసు అధికారి నేరుగా వారెంటు లేకుండానే అరెస్టు చేయవచ్చు.

**నాన్ కాగ్నిజబుల్ నేరం** : మెజిస్ట్రేట్ నుండి వారెంటు లేకుండా అరెస్టు చేసే అధికారం పోలీసులకు ఉండదు.

3. ఎ.జనరల్ డైరి నిర్దేశం నమోదు నెం......... .... .... సమయం.........

   బి. జరిగిన నేరం దినం.......... .... .తేది...........సమయం.............

   సి. పోలీసు స్టేషనులో అందిన సమాచారం తేది.......... .... .... ....

   సమయము........ .... .... .... .... .జి.డి. పేజి. నెం..........................

ఈ విధంగా మొత్తం 13 పాయింట్లు ఉంటాయి. చివరగా ఎవరైతే ఫిర్యాదు ఇస్తారో వారి సంతకం, ఎవరు ఫిర్యాదును తీసుకున్నారో ఆ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి సంతకం ఉంటుంది.

మనం ఇచ్చిన ఫిర్యాదును చూసుకుని దీనిలోని ఖాళీలను, పోలీసు అధికారి నింపుతాడు. మనం పెట్టిన కేసు చివరి వరకు నిలబడి



Sthanika_BW_Dec14.indd 5 28/11/14 3:36 PM

నిందితుడికి శిక్ష పడాలంటే మనం ఫిర్యాదులో రాసిన విషయాలకు, ఎఫ్.ఐ.ఆర్. కాపీలో ఉన్న వివరాలకు ఏ మాత్రం తేడా ఉండకూడదు.

ఆ తర్వాత ఈ ఫైలుకు ఒక నంబర్ ఇస్తారు. దానినే ఎఫ్. ఐ.ఆర్. నంబర్ అంటారు. ఉదాహరణకు మన కేసుకు సంఖ్య 4 ఇచ్చారనకోండి, దానిని మనం ఏ సంవత్సరంలో ఆ ఫిర్యాదును ఇచ్చామో కలిపి ఎఫ్.ఐ.ఆర్. నంబర్ 4/ 2003 అని ఇస్తారు. ఈ సంఖ్యను మనం తప్పనిసరిగా గుర్తించుకోవాలి.

## పోలీసులు అరెస్టు చేస్తే

- ★ మనకు బేడీలు వేసి తీసుకుపోకూడదు. అట్లా చేయాలంటే ముందుగా జడ్జి అనుమతి ఉండాలి.
- ★ అరెస్టు చేసేటప్పుడు ఒకవేళ అరెస్టు వారెంటు లేకుండా అరెస్టు చేస్తే ఆ వ్యక్తిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో పూర్తి వివరాలు తెలపాలి. బెయిలు తీసుకోవచ్చని, ఆ పద్ధతిని చెప్పాలి. (సి.ఆర్.పి. సి. సెక్షన్ 50)
- ★ మహిళలను సోదా చేసినప్పుడు మహిళా కానిస్టేబుల్ ఉండాలి. లేక ఆ సమయానికి వారు ఉండకపోతే వేరే ఎవరైనా మహిళలతో సోదా చేయించాలి. అలాగే వైద్య పరీక్షలకు పంపాల్సిన అవసరం వస్తే, మహిళా డాక్టరుతోనే పరీక్ష చేయించాలి.
- ★ అరెస్టు అయిన వ్యక్తులకు తన లాయరును కలుసుకునే హక్కు, తన కేసు వాదించుకునే హక్కు ఉంటుంది. (భారత రాజ్యాంగం అధికరణం 22)
- ★ అరెస్టు చేసిన 24 గంటలలోపే కోర్టులో హాజరు పరచాలి. (సి.ఆర్.పి.సి.సెక్షన్ 57)

## బెయిలు

ఒక వ్యక్తిపై నేరం ఆరోపించబడి అరెస్టు అయినప్పుడు అతనిపై నేరం నిరూపించబడే వరకు అతడిని నిర్దోషిగానే చట్టం భావిస్తుంది. అందుకే అరెస్టు అయిన ప్రతివ్యక్తికి బెయిల్ పైన విడుదలయ్యే హక్కు ఉంటుంది. కొన్ని కేసులలో మాత్రమే బెయిల్ దొరకదు. అరెస్టయిన వ్యక్తి బెయిల్‌పై బయటకు రావడానికి ఆ కోర్టు ఆదేశించిన ప్రకారం వ్యక్తులు పూచికత్తు (జామీను) ఇవ్వవలసి ఉంటుంది. కోర్టు పెట్టిన షరతులకు లోబడి ఉండాలి.

## మీరిది మరువకండి

- ★ ఎఫ్. ఐ.ఆర్. కాపీ కొరకు పోలీసు వారు మనలను డబ్బులు అడగకూడదు.
- ★ ఎఫ్. ఐ.ఆర్ కాపీ ఉచితంగా పొందడం మన హక్కు.
- ★ ఎక్కడ నేరం జరిగిందో ఆ ప్రదేశానికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌లో మాత్రమే ఫిర్యాదు చేయాలి. అంటే నేరం ఒక ఊర్లో జరిగితే పక్క ఊరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకూడదు.
- ★ కొన్ని కేసులలో వ్యక్తులను వారెంటు లేకుండా అరెస్టు చేయవచ్చు. కొన్ని కేసులలో తప్పనిసరిగా అరెస్టు వారెంటుఉండాలి.

## చట్టాల అమలు

చట్టాలు చట్టసభలలో తయారవుతాయి. అంటే ఒక చట్టం తయారైన తర్వాత అది రాజ్యసభ మరియు లోక్‌సభలో ఉండే మన మంత్రుల మరియు సభ్యుల ఆమోదం పొందాలి. దానిని అమలు పరిచేవి ప్రభుత్వ యంత్రాగాలు - పోలీసుస్టేషన్‌లు, కోర్టులు.

## న్యాయస్థానాలు

పోలీసులు అరెస్టు చేసిన తర్వాత ఆ వ్యక్తిపై విచారణ కోర్టులలో జరుగుతుంది. సివిల్ కేసులన్నీ కూడా అంటే భూమి తగాదాలు, ఆస్తి పంపకాలులాంటివే కాకుండా, కుటుంబ సంబంధమైన వివాదాలు, విడాకులు, పిల్లల సంరక్షణ మొదలైనవి అన్ని సివిల్ కోర్టులలో జరుగుతాయి. దొంగతనాలు, దోపిడిలు, హత్యలు, మానభంగాలు మొదలైన క్రిమినల్ చర్యల నేర విచారణలన్నీ క్రిమినల్ కోర్టులలో జరుగుతాయి. కోర్టుల నిర్మాణక్రమం ఈ విధంగా ఉంటుంది.

| సివిల్ కోర్టులు | క్రిమినల్ కోర్టులు |
|---|---|
| ★ అసిస్టెంట్ కోర్టులు | ★ జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు |
| ★ అడిషనల్ కోర్టులు | ★ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు |
| ★ చీఫ్ జడ్జి కోర్టులు | ★ సబ్ డివిజనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు |
| ★ హైకోర్టు | ★ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు |
| ★ సుప్రీంకోర్టు | ★ జిల్లా సెషన్స్ కోర్టు |
| | ★ హైకోర్టు |
| | ★ సుప్రీంకోర్టు |

## మహిళా కోర్టులు

ఇవి మహిళలపై జరిగే అన్యాయాలపై విచారణ జరిపే కోర్టులు. వరకట్న హత్యలు వరకట్న వేధింపులు మొదలైన నేరాలను ఈ న్యాయస్థానాలు విచారిస్తాయి. ఇవి మిగతా సాధారణ కోర్టులవలె కాకుండా కేవలం స్త్రీలకు సంబంధించిన కేసులనే పరిశీలించడం వలన కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు సాధ్యమవుతుంది.

## ఫ్యామిలి కోర్టులు

ఇది జిల్లా స్థాయి కోర్టు. జిల్లా కేంద్రంలో ఉంటుంది. కుటుంబంలో వచ్చే తగదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు కుటుంబ కోర్టులు (ఫ్యామిలీ కోర్టులు) స్థాపించబడ్డాయి.

- ★ ఫ్యామిలీ కోర్టులలో పార్టీలు తమ కేసులను తామే వాదించుకోవచ్చు. అవసరముంటే లాయర్లను పెట్టుకోవచ్చు.
- ★ ఈ కోర్టులలో మిగతా కోర్టులలో మాదిరిగా కాక విచారణ తక్కువ సమయంలో తొందరగా జరిగేందుకు చర్యలు తీసుకుంటారు.



Sthanika_BW_Dec14.indd 6 28/11/14 3:36 PM

★ కోర్టు ఫీజులు కట్టనవసరం లేదు.

★ సాధారణంగా మహిళా జడ్జిలనే నియమిస్తారు.

★ ఫ్యామిలీ కోర్టులలో భరణం, విడాకులు, పిల్లల సంరక్షణ మొదలైనవి కుటుంబ సంబంధ విషయాలపై విచారణ జరుగుతుంది.

## హైకోర్టు

ఇది మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉంది.

*హైకోర్టులో విచారణకు వచ్చే కేసులు*

★ జిల్లా కోర్టులలో సివిల్ లేక క్రిమినల్ కేసులలో ఓడిపోయిన వారు హైకోర్టుకు అప్పీలుకు వస్తారు.

★ గవర్నమెంటు ఉద్యోగులకు సంబంధించిన కేసులు

★ కోర్టులు ఇచ్చిన తీర్పులను ఖాతరు చేయకపోతే ఆ వ్యక్తులు లేక ప్రభుత్వ యంత్రాంగంపైన వేసిన కోర్టుధిక్కార కేసులు (కంటెంప్ట్ కేసులు) విచారణ.

★ ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాచి వేయబడినపుపడు, ప్రభుత్వం చేతకానీ, వ్యక్తులచేత కానీ రిట్ పిటిషన్ దాఖలు చేయడం.

★ ఒక వ్యక్తి కనిపించడంలేదని లేక అక్రమ నిర్భంధానికి గురయినాడని చెపుతూ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు.

★ ప్రజలందరీ జీవితాలు ప్రమాదంలో పడనున్నాయనో లేక వారి ప్రయోజనాలకు భంగం వాటిలే విధంగా ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయి అని చెపుతూ, అలాంటి చర్యలను ఆపమని కోరుతూ కోర్టులలో కేసులు వేయవచ్చు. దానిని ప్రజాప్రయోజనాల వ్యాజ్యం (పబ్లిక్ ఇన్‌ట్రెస్ట్ లిటిగేషన్) అంటారు.

ఉదా: ఇటీవల ఆడవాళ్ళు తాము పనిచేసే చోట్ల లైంగిక వేధింపులకు గురి అవుతున్నారని వారికి రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ కొన్ని స్వచ్ఛంద సంస్థలు కలిసి ఒక ప్రజాప్రయోజనాల వాజ్యాన్ని సుప్రీంకోర్టులో దాఖలు చేశాయి. దానికి సుప్రీంకోర్టు స్పందించి మంచి తీర్పును కూడా ఇచ్చింది.

## న్యాయసేవ అధికార సంస్థ

ప్రతి కోర్టులోను పేదప్రజలకు, అన్యాయానికి గురైన వారికి న్యాయ సహాయం అందించడానికి ప్రభుత్వం దీనిని ఏర్పాటు చేసింది. ఈ సంస్థలు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కోర్టులోను ఉంటాయి. న్యాయసహాయం కావాలనుకున్న బాధితులు ఒక కాగితంపై న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలి. దీనివల్ల కోర్టు, ఫీజులు, కోర్టు ఖర్చులు నుండి మినహాయింపు లభిస్తుంది. ప్రభుత్వమే వకీలును కూడా నియమిస్తుంది.

## జాతీయ మహిళా కమిషన్

దీని కార్యాలయం ఢిల్లీలో ఉంది. బాధితురాలు మహిళా కమిషనర్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. కొన్ని సందర్భాలలో కమిషన్ తనంతట తానుగా కూడా కేసును స్వీకరిస్తుంది. ఈ కమిషన్ జాతీయ మహిళా కమిషన్ చట్టం, 1990 ద్వారా ఏర్పాటు చేయబడినది.

అలాగే మన రాష్ట్రంలో మహిళా కమిషన్ ఉంది. దీని కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది.

## కుటుంబ న్యాయ సలహా కేంద్రాలు

కుటుంబంలో వస్తున్న అలజడులు, అశాంతి కారణంగా కుటుంబ సభ్యుల మధ్య అపార్థాలు మొదలౌతాయి. ఇవి ఇంకా తీవ్రమైతే, ఆ కుటుంబం విడిపోవడానికి కారణాలు అవుతున్నాయి.

అలాంటి కుటుంబ సభ్యులను ముఖ్యంగా భార్యభర్తలను ఒక దగ్గరకు పిలిపించి వారి మధ్య సామరస్య పూర్వక వాతావరణం నెల కొల్పడానికి కుటుంబ న్యాయసలహా కేంద్రాలు పనిచేస్తున్నాయి. వారి సమస్యలను విని వారిద్దరు ఒక రాజీకి లేక అంగీకారానికి, లేక ఒక నిర్ణయానికి రావడానికి సహాయం చేస్తున్నాయి.

ప్రభుత్వం స్థాపించే కుటుంబ న్యాయ సలహా కేంద్రాలే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, మరికొన్ని రాజకీయ సంస్థలతో సంబంధాలు ఉన్న మహిళా సంఘాలు కూడా ఈ కేంద్రాలను నడుపుతున్నాయి.

## కుల పంచాయితీలు

కుటుంబంలో ఏదైన సమస్య వచ్చినప్పుడు కుల పెద్దలను పిలిచి పంచాయితీ పెట్టడం ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీ. పంచాయితీ చెప్పే పెద్దల తీర్పుకు ఎంతో విలువ, గౌరవం ఉంది. పంచాయితీ తీర్పుకు అందరూ కట్టుబడి ఉండడం సాధారణంగా చూస్తున్నదే. అయితే ఈ పంచాయతీలకు సామాజికపరంగా తీర్పులను ఇచ్చే అధికారం ఉంది కానీ చట్టపరంగా కోర్టులలో ఈ తీర్పులు చెల్లవు.

ఉదా: కుల పంచాయతీలలో ఇచ్చే విడాకులు, ఆస్తి పంపకాలకు సంబంధించిన తీర్పులు చెల్లవు. ఆయా మత చట్టాల ప్రకారం మాత్రమే కోర్టుకు వెళ్ళి కేసు వేసుకోవల్సి ఉంటుంది.

మన సాంఘీక నేపధ్యాన్ని మార్చనంతకాలం ఎన్ని చట్టాలు చేసినా అవి నిరర్థకం కాక తప్పదు. అప్పటిదాక ఈ కన్నీటి ప్రకరణాలు యథాప్రకారం సాగిపోతూనే ఉంటాయి.

మన మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ ఒక సందర్భంలో మాట్లాడుతూ, కేవలం చట్టాలవల్ల సామాజిక మార్పులు సిద్ధించవని, సమాజం తనకు తాను జాగృతమై తన లోపాలను దిద్దుకొని విలువలను సవరించుకోవటం ద్వారానే ఇది సాధ్యమని వాఖ్యానించటం జరిగింది.

ఇది అందరూ గుర్తుంచుకోవల్సిన అంశం. మన పోరాటం చట్టాల మీదనో, చట్టాలలోని లోపాల మీదనో మాత్రమే కాకుండా సాంఘీక దురన్యాయాలపైన, దురాచారాలపైన సాగాలి. అప్పుడే అసమానతలు అంతరిస్తాయి. వైరుధ్యంలేని సమాజం అవతరిస్తుంది.

◆



Sthanika_BW_Dec14.indd 7 28/11/14 3:36 PM

# జిల్లా ప్రణాళిక కమిటీచే జిల్లా అభివృద్ధి

1వ సూచికలో ప్రభుత్వ ఉత్తర్వులలో తెలియజేసిన మార్గదర్శక సూత్రాల ప్రకారం జిల్లా ప్రణాళిక కమిటీ (డి.పి.సి) కీలక రంగాల్లో ఆ జిల్లా బలాలు, బలహీనతలు విశ్లేషించి జిల్లా వెనుకబాటుతనాన్ని అంచనా వేయాలి. వెనుకబాటుతనాన్ని అంచానా వేసేటప్పుడు ఈ క్రింది ఒకటి లేదా అనేక ప్రమాణాలను పరిగణలోనికి తీసుకోవాలి.

- ★ తరుచుగా వరదలు, తుఫానులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, దుర్భిక్షానికి గురి అయ్యే ప్రాంతాలు.
- ★ చవుడు మరియు పోషకాల కొరత మూలంగా తక్కువ స్థాయి భూసార పరిస్థితి.
- ★ తరుచుగా సంభవించే కులాల మధ్య సంఘర్షణలు, అత్యాచారాలు (వ్యక్తిగత/బృందాల) భూతగాదాలు, కనీస వేతనాల నిరాకరణ.
- ★ ఏ మేర వరకు అడవుల నరికి వేత జరిగింది.
- ★ విద్య, త్రాగేనీరు, పారిశుద్ధ్యం, పోషకాహారం, ఆరోగ్యం, రహదారులు వంటి కనీస సౌకర్యాల అందుబాటు.
- ★ **అక్షరాస్యత** (6-14సం) : బడిలో చేరిన బాల/బాలికల నికర నిష్పత్తి మధ్యలో బడి మానేసినవారి నిష్పత్తి, పాఠశాలలో విద్య కొనసాగిస్తున్న బాల/బాలికలు ముఖ్యంగా యస్.సి/ యస్.టి మరియు బాలికల శాతం, ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి, తరగతిగది, విద్యార్థుల శాతం.
- ★ **వయోజన విద్య** (15-35సం॥) : అక్షరాస్యత శాతం ముఖ్యంగా యస్.సి/యస్.టి మరియు స్త్రీలలో.
- ★ **త్రాగునీరు:** పాక్షికంగా త్రాగునీటి సదుపాయం కలిగిన నివాస ప్రాంతాలు, రక్షిత మంచినీటి సదుపాయం లేని నివాస ప్రాంతాలు, ఫ్లొరైడు ఉప్పునీరు, కలుషితమైన నీరు, సూక్ష్మ జీవులు మొదలగు సమస్యలతో కూడిన నీరు కలిగిన ప్రాంతాలు.
- ★ **పారిశుద్ధ్యం:** దారిద్ర్య రేఖకు ఎగువ/దిగువ ఉండి వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఉన్నవారి శాతం, మరియు బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన జరుగుచున్న గ్రామముల సంఖ్య.
- ★ **పౌష్టికాహారం:** అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సేవలు పొందుతున్న సరాసరి జనాభా, 0-6 సంవత్సరాల వయస్సు కలిగి పోషకాహారం లేమి కలిగిన క్యాటగిరీ 1,2,3 మరియు 4 స్థాయిలలో ఉన్న పిల్లల సంఖ్య, స్వంత భవనాలు, త్రాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల సదుపాయం లేని అంగన్‌వాడి కేంద్రాల సంఖ్య.
- ★ **ఆరోగ్యం:** ప్రాథమిక ఆరోగ్యకేంద్రం/ ఉపకేంద్రం ద్వారా సేవలు పొందుతున్న జనాభా. ఆరోగ్య కార్యకర్తల సంఖ్య ఏ.యన్.ఎమ్‌లు మరియు ఐ.సి.డి.యస్ కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం/ఉపకేంద్రంలో వైద్యధికారులు మరియు పేరామెడికల్ సిబ్బంది సరాసరి సంఖ్య. జనన, మరణాల శాతము, వ్యాధినిరోధక టీకాలు, సంవత్సరంలోపు మరియు 1-5 సంవత్సరాలలోపు పిల్లల మరణాల శాతం, బాలింతల మరణాల శాతం, ఆసుపత్రి ప్రసవాలు.
- ★ **రవాణా సౌకర్యాలు:** అన్ని వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన రహదారులు 0-500, 500-1500, మరియు 5000 పైన జనాభా గలిగిన గ్రామాల సంఖ్య.

## విజన్ డాక్యుమెంటు ప్రచారం

జిల్లాకు తయారు చేయబడిన విజన్ డాక్యువెంటును పంచాయితీరాజ్ సంస్థలు/ పట్టణ స్థానిక సంస్థలకు సమాజంలోని అన్ని వర్గాలు వారు చర్చించడానికి విస్తృతంగా పంపిణీ చేయాలి. ప్రజలకు అందుబాటులో ఉండడానికి స్థానిక భాషలో తయారుచేసి సరఫరా చేయాలి.

## ప్రస్తుత పరిస్థితి అంచనా వేయడం

జిల్లాలో ప్రస్తుత పరిస్థితి ఈ క్రింది విధంగా అంచనా వేయాలి.

1 ప్రతి శాఖకు సంబంధించిన అందుబాటులో ఉన్న సెకండరీ డేటా ప్రతి పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ మరియు మునిసిపాలిటీలు సేకరించి వాటిని అర్థవంతంగా క్రోడీకరించాలి. ఆయా శాఖలు ముఖ్యంగా జిల్లా ప్రణాళికాధికారి (సి.పి.ఓ) ఈ విధి నిర్వహణలో ప్రధాన పాత్ర వహించాలి. ఆయా శాఖల వద్ద లభ్యమయ్యే సమాచారాన్ని సంబంధిత పంచాయతీరాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థలు వారి వారి స్థాయిలలో సమీకృతం చేసుకోవాలి. గ్రామ పంచాయతీ/మండల ప్రజాపరిషత్/ జిల్లా ప్రజాపరిషత్/ సంస్థలు ఎనెగ్జరు 2 నుండి 4 వరకు చూపిన విధంగా సమాచార సేకరణ చేయవచ్చు.

| వ.నెం. | సమాచార వివరం | సంబంధిత అధికారి |
|---|---|---|
| 1. | 2011 జనాభా, రేషన్ కార్డులు మరియు యం.పి. హెచ్ డేటా | సి.పి.ఓ. డి.ఎస్.ఓ. ఎన్.ఐ.సి |
| 2. | పశుగణన | సంయుక్త సంచాలకులు (పశుగణన) |
| 3. | వ్యవసాయ భూకమతాల గణన | సంయుక్త సంచాలకులు (వ్యవసాయం) |
| 4. | పేదలలో నిరుపేదలు(పి.ఐ.పి) బి.పి.యల్. డేటా | పి.డి.డి.ఆర్.డి.ఏ పథం మరియు ఇందిరా క్రాంతి |



Sthanika_BW_Dec14.indd 8 28/11/14 3:36 PM

| | | |
|---|---|---|
| 5. | త్రాగు నీరు నివాస ప్రాంతాల స్థితి | ఎన్.ఇ. (ఆర్.డబ్ల్యూ.ఎస్.) |
| 6. | ప్రధాన రహదారులు | ఎస్.ఇ. (పంచాయతీరాజ్) |
| 7. | విద్య (డి.ఐ.ఎస్.ఇ) సర్వశిక్షా అభియాన్ (ఎస్.ఎస్.ఏ) | జిల్లా విద్యాశాఖాధికారి, అసిస్టెంటు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ (ఎస్.ఎస్.ఏ) |
| 8. | 0-6 సం॥ విద్యార్థుల సమాచారం | ప్రాజెక్టు డైరెక్టరు స్త్రీ శిశు సంక్షేమం |
| 9. | అక్షరాస్యత సమాచారం | డిప్యూటీ డైరెక్టరు, వయోజన విద్య |
| 10. | ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఎన్.ఆర్.ఎమ్. ప్రణాళిక సమాచారం | జిల్లా వైద్యాధికారి |
| 11. | ఇందిరమ్మ | సి.ఇ.ఓ(జి.పి) |

2 జిల్లాలో లభ్యమవుతున్న ప్రభుత్వ సేవలు/పథకములు/మౌలిక సదుపాయాలు, వాటిని అమలు చేస్తున్న సంస్థల నుండి సమాచారం సేకరించి జిల్లా స్థాయిలో నిర్ణయించుట.

3 ఈ డేటాని విశ్లేషణకై జిల్లా ప్రణాళిక కమిటీ తయారు చేసిన 5 సంవత్సరాల విజన్ డాక్యుమెంటును మరియు మిలీనియం అభివృద్ధి లక్ష్యాలు, భారత నిర్మాణ లక్ష్యాలు మరియు ఇందిరమ్మ కార్యక్రమంలో ప్రాధాన్యతలు దృష్టిలో ఉంచుకోవాలి.

4 ఈ విజన్ డాక్యుమెంటును మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి రంగాలలో అభివృద్ధి అంశాలు కలిగి ఉండాలి. జిల్లా ప్రణాళిక కమిటీ యం.పి.లు యమ్. యల్.ఏలు యమ్.యల్.సీ లు మరియు ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో చర్చించాలి. సాంకేతిక సలహా కమిటీలు మరియు పంచాయతీరాజ్ సంస్థలు / పట్టణ స్థానిక సంస్థలలో సంబంధించిన అధికారులు మరియు పంచాయతీరాజ్ సంస్థలు/ పట్టణ స్థానిక సంస్థలలో సంబంధించిన అధికారులు మరియు ఇతర ప్రధానమైన లబ్ధిదారులతో విజన్ డాక్యుమెంటును పరిశీలించి ఖరారు చేయాలి. ఈ విజన్ డాక్యుమెంటులో వెనుకబాటుతనానికి/ అభివృద్ధి అంతరాలకు ప్రధాన కారణాలు మరియు అభివృద్ధిని సాధించుటలో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కార మార్గాలను విపులంగా గుర్తించాలి.

*4 జిల్లా ప్రణాళిక కమిటీ పరిధిలోనికి వచ్చే ప్రధాన విభాగాలు*

- ★ వ్యవసాయము, వ్యవసాయ విస్తరణతో సహా
- ★ పశుపోషణ, పాడిపరిశ్రమ కోళ్ళ పరిశ్రమ
- ★ మత్స్య శాఖ
- ★ త్రాగు నీరు
- ★ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు
- ★ విద్య, ప్రాథమిక మరియు ఉన్నత విద్యతోసహా
- ★ ఆరోగ్యం, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరగ్యో కేంద్రాలు మరియు డిస్పెన్సరీలతో సహా.
- ★ స్త్రీ మరియు శిశు సంక్షేమం
- ★ బలహీన వర్గాల సంక్షేమం, ప్రధానంగా యస్.సి/యస్.టి, అంగవైకల్యం కలవారు
- ★ రహదారులు రోడ్ల మరియు బ్రిడ్జిలు
- ★ పారిశుధ్ద్యము, డ్రైనేజి
- ★ సాలిడ్ వేస్టు మానేజ్‌మెంట్

## వివిధ రంగాలు / పథకాలు ప్రాధాన్యతీకరణ

జిల్లా వెనుకుబాటుతనాన్ని అధిగమించడానికి విజన్ తయారు చేసుకోవాలి మరియు నిర్ణయించుకొనిన లక్ష్యాల ప్రకారం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రంగాలను / పథకాల ప్రాధాన్యాలను గుర్తించాలి. ఈ క్రింద తెలియజేసిన ఆర్థిక, సామాజికాభివృద్ధి కొరకు నిర్దేశించబడిన ప్రధాన రంగాలలో విజయాలు మరియు అంతరాలు జిల్లా ప్రణాళికా కమిటి విశ్లేషించాలి.

1. మౌలిక సదుపాయాల అభివృద్ధి
2. మానవ వనరుల అభివృద్ధి
3. ఉత్పత్తిదాయక రంగం

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ముఖ్యంగా, భారత నిర్మాణ్, ఎ.ఆర్.డబ్ల్యు, యస్/ఆర్.జి.జి.వి.వై/ఐ.ఎ.వై/ ఆర్.పి.హెచ్./ పి.యమ్.జి.యస్.వై/ మరియు ఫ్లాగ్‌షిప్ పథకాలు:

1. సర్వశిక్షా అభియాన్, 2. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, 3. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ 4. టోటల్ శానిటేషన్ కేంపేయన్, 5. మిడ్ డే మీల్స్, 6. డ్రింకిగ్ వాటర్ మరియు శానిటేషన్ మిషన్, 7. జాతీయ ఉపాధి హామీ పథకం, 8. జె.యన్.యన్‌యు. ఆర్. యమ్. 9. పి.యం.ఎజిఎస్‌వై 9. జనధన్ పథకం.

జిల్లా ప్రణాళిక కమిటిపై తెలియజేసిన రంగాలలో/ పథకాలలో గత 3 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి విశ్లేషణ చేసి ప్రాధాన్యతా రంగాల ను గుర్తించి ప్రణాళికలో చేర్చాలి. జిల్లా ప్రణాళిక కొరకు గుర్తించబడిన ప్రాధాన్యతా రంగాలు.

1) అంగన్‌వాడి సెంటరుల నిర్మాణం మరియు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయటం.
2) గ్రామపంచాయితీ భవనాల నిర్మాణం మరియు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయటం.
3) ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం.
4) గ్రామీణ పశుగణాభివృద్ధి కేంద్రాల భవన నిర్మాణం(ఆర్ ఏల్ యు)
5) ఎస్.సి/ ఎస్.టి నివాస ప్రాంతాల విద్యుద్దీకరణ
6) సాంఘిక సంక్షేమ వసతి గృహాల భవనాల నిర్మాణం.
7) పట్టణ ప్రాంతాలలో మురికివాడల అభివృద్ధి.

ఒకవేళ, సంబంధిత పంచాయితీరాజ్ సంస్థ లేదా పురపాలక సంస్థపై తెలియజేసిన రంగాల కంటే చాలా ముఖ్యమైన అవసరాలు ఉన్నాయని భావిస్తే, ప్రత్యేక కారణంగా భావించి డి.పి.సి అనుమతి పొంది ప్రణాళికలో చేర్చవచ్చును. పైన తెలిపిన ప్రాధాన్యతా రంగాల ను పంచాయతీరాజ్ సంస్థలకు, పురపాలక సంఘాలకు పంపి ప్రచారం



Sthanika_BW_Dec14.indd 9 28/11/14 3:36 PM

చేయాలి. పై విశ్లేషణ ద్వారా ఉత్పన్నమయ్యే ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని జిల్లా విజన్ డాక్యుమెంటును తయారు చేయాలి.

### వనరులను గుర్తించడం

జిల్లాలో అమలు జరుగుచున్న అనేక పథకాలను ఈ ప్రణాళిక ద్వారా సమీకృతపరచడం మరియు జిల్లాకు వచ్చే నిధులను కలిపి ప్రణాళికలో చేర్చి జిల్లా వెనుబాటుతన్నాన్ని పరిష్కరించడం.

పైన తెలియజేసిన మార్గదర్శక సూత్రాలననుసరించి ముసాయదా ప్రణాళిక తయారుచేసేటప్పుడు ఆయా పంచాయితీ రాజ్ సంస్థలు/ పట్టణ స్థానిక సంస్థలు జిల్లాలోని వివిధ శాఖల ప్రణాళికలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు బయట నుండి సహాయాన్ని పొందే ప్రాజెక్టులను పరిగణలోనికి తీసుకోవాలి. ఇవేకాకుండా, జిల్లా పరిధిలో అమలు జరుగుచున్న రాష్ట్ర ప్రణాళిక అంశాలు కూడా ప్రణాళికలో చేర్చబడాలి. రాష్ట్ర ప్రణాళిక ద్వారా జిల్లాలో అమలులో ఉండి స్థానిక సంస్థల ద్వారా అమలు చేయబడ్డప్పటికి అట్టి పథకాలను, వనరులను కూడా స్థానిక సంస్థల ప్రణాళిక వనరులలోనికి చేర్చాలి.

నిర్థిష్టంగా, అమలులో ఉన్న ఈ క్రింది ప్రధానమైన కార్యక్రమాల నిధులను జిల్లా ప్రణాళిక పరిధిలోనికి తీసుకొని వచ్చి ప్రాధాన్యీకరించిన అవసరాలతో ఈ పథకం నిధులను స్పష్టంగా జతపరచాలి.

1) సర్వశిక్ష అభియాన్.
2) జాతీయ ఆరోగ్య మిషన్.
3) సమీకృత శిశు అభివృద్ధి కార్యక్రమాలు.
4) సంపూర్ణ భోజన పథకం.
5) మధ్యాహ్న భోజన పథకం.
6) త్రాగునీరు మరియు పారిశుద్ధ్య మిషన్
7) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
8) జె.యన్.యన్.యు. ఆర్.ఎమ్.
9) భారత నిర్మాణ్
10) ఎ.ఆర్. ఆబ్ల్యు. యస్.
11) రాజీవ్ గాంధీ గ్రామీణ వికాస యోజన
12) ఇందిర ఆవాజ్ యోజన
13) గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణం (ఆర్.పి.హెచ్)
14) ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పి.యమ్.జి.యస్.వై)
15. సన్సద్ ఆదర్శ గ్రామ యోజన (ఎస్ఎజివై)
16. జన్ధన్ పథకం

### బి.ఆర్.జి. ఎఫ్. నిధుల కేటాయింపు

***రాష్ట్రస్థాయిలో :*** బి.ఆర్. జి.ఎఫ్. నిధులు ఆయా జిల్లాలకు కేటాయించేటప్పుడు ముందుగా 5% అభివృద్ధి నిధి, 1% ప్రోత్సాహక నిధి తగ్గించి మిగిలిన నిధిలో ఆయా జిల్లాల జనాభా దామాషా ప్రాతిపదికన కేటాయింపులు చేస్తారు.

***జిల్లాస్థాయిలో:*** బి.ఆర్.జి.ఎఫ్.నిధులు పంచాయితీరాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించేటప్పుడు గ్రామీణ, పట్టణ జనాభా దామాషా ప్రాతిపదికన చేస్తారు.

ఈ కేటాయింపులు జరిగినప్పుడు వివిధ స్థాయిల పంచాయితీ రాజ్ సంస్థలకు, 50:30:20 నిష్పత్తిలో వరుసగా గ్రామ పంచాయితీ, మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్‌లకు నిధులు కేటాయింపులు చేస్తారు.

బి.ఆర్.జి.ఎఫ్. నిధులు, ఆయా గ్రామా పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులకు కేటాయించేటప్పుడు యస్.జి.ఆర్.వై మార్గదర్శక సూత్రాలననుసరించి గతంలో నిధుల కేటాయించిన విధంగా ఇప్పుడు అదే విధానం పాటించాలి.

### సాంకేతిక సలహా బృందాలు

సాంకేతిక సలహా బృందాలను జిల్లా స్థాయిలో మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా ప్రజాపరిషత్ ప్రణాళికలను, మరియు మండల స్థాయిలో గ్రామ పంచాయితీ ప్రణాళికలను, మరియు మునిసిపాలిటీ/ కార్పొరేషన్ స్థాయిలో ప్రణాళికలను పరిశీలన చేయడానికి ఏర్పాటు చేయాలి. ఆయా శాఖల నుండి, వృత్తి విద్య కళాశాల నుండి, విద్యా సంస్థలు, ప్రభుత్వ/ ప్రైవేటు రంగ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల మరియు వృత్తిపరమైన సేవలు అందించేవారి నుండి నిష్ణాతులైన సభ్యులతో సాంకేతిక సలహా బృందాలను ఏర్పాటు చేయాలి.

జిల్లా స్థాయిలో సాంకేతిక సలహా గ్రూపు జిల్లా కలెక్టరు అధ్యక్షతన పనిచేస్తుంది. జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి (సి.ఇ.ఓ.) జిల్లా పంచాయితీ అధికారి (డి.పి.ఓ.) ముఖ్య ప్రణాళికాధికారి (సి.పి.ఓ.) ప్రాజెక్టు డైరెక్టరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ -(డి.ఆర్.డి.ఏ.) ప్రాజెక్టు ఆఫీసరు, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ -(ఐ.టి.డి.ఏ. వున్నచోట), మున్సిపల్ కమీషనర్ జిల్లా కేంద్ర స్థానము, రీజనల్ సంయుక్త సంచాలకులు (మున్సిపల్ పరిపాలన) మరియు ఇద్దరు జిల్లా రిసోర్స్‌పర్సన్స్ - జిల్లా పరిషత్ శిక్షణ విభాగం (జెడ్.పి. ట్రైనింగ్ సెల్) ప్రధాన గ్రూపు సభ్యులుగా ఉంటారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి (సి.ఇ.ఓ.) సాంకేతిక సలహా గ్రూపు కన్వీనర్‌గా ఉంటారు. జిల్లా కలెక్టరు జిల్లా స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే జిల్లా అధికారులను, మరియు ప్రణాళిక, ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యం గలవారిని జిల్లా స్థాయిలో వున్న విశ్వవిద్యాలయాలు లేదా పి.జి. సెంటర్ల నుండి కోఆప్ట్ చేసుకోవచ్చును.

ప్రావీణ్యత కలిగిన సాంకేతిక వృత్తి వారిని, సైంటిస్టులు లేదా ప్రణాళికలు తయారుచేసేవారు సర్వీసులో వున్న లేదా పదవీ విరమణ చేసినవారి సేవలను వినియోగించుకోవచ్చును. జిల్లా ప్రణాళిక సంఘం సరియైన మార్గదర్శకత్వంవహించి ప్రణాళిక రచన, అమలుకు జిల్లా కలెక్టరు సాంకేతిక సలహా సభ్యులను ఏర్పాటు చేయాలి. ఇదేవిధంగా మండల స్థాయిలో కూడా సాంకేతిక సలహా గ్రూపును మండల అభివృద్ధి అధికారి కన్వీనర్‌గా, మండల రెవిన్యూ అధికారి, విస్తరణాధికారి (పి.ఆర్. ఆర్.డి), మండల విద్యాశాఖాధికారి, అసిస్టెంటు ఇంజనీరు (పి.ఆర్) అసిస్టెంటు ఇంజనీరు (గ్రామీణ నీటి సరఫరా)అసిస్టెంట్ ఇంజనీరు (ట్రాన్స్‌కో) వ్యవసాయాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు ఆఫీసరు, మండల వెటర్నరీ ఆఫీసరు, సహాయ గణాంకాధికారి, ప్రాంత సమన్వయకర్త (డి.ఆర్.డి.ఏ) మొదలైన ప్రధాన సభ్యులతో మరియు ఇతర సబ్జెక్టులు లేదా సాంకేతిక నిపుణులను ఇతర సభ్యులుగా నియమించుకోవాలి.



Sthanika_BW_Dec14.indd 10 28/11/14 3:36 PM

## సాంకేతిక సలహా గ్రూపుల విధులు

- ★ పంచాయితీరాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థలు ప్రణాళికలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వున్నవీ లేనిది ముఖ్యంగా సబ్సిడీ పరిధులు, వివిధ పథకాల మార్గదర్శకాలు, వివిధ గ్రూపులకు ప్రాధాన్యతలు, అర్హతలేని వర్గాలకు సహాయం అందించటం లేదన్న విషయాలు మొదలైనవి నిర్ధారించుకోవాలి.
- ★ ప్రణాళికలన్ని సాంకేతిక మార్గదర్శకాలకు అనుగుణంగా వున్నవా అన్న విషయాన్ని తనిఖీ చేసుకోవాలి.
- ★ అంచనాలు సక్రమంగా ఉన్నవా? ప్రాధాన్యత సరియైనదా అన్న విషయాన్ని తనిఖీ చేసుకోవాలి.

ప్రాధాన్యతలను మార్చటానికి, ఏవైన నిర్దిష్టమైన పథకం లేదా పని చేయమని ఒత్తిడి చేయటానికి సాంకేతిక సలహా బృందాలకు పంచాయతీ రాజ్ సంస్థలపైన పట్టణ స్థానిక సంస్థలపైన ఎటువంటి అధికారం లేదు.

మండల / మున్సిపాలిటీ/ కార్పొరేషన్ స్థాయిలో ఏదేని పథకం ఆమోదించంలో సమస్య వుంటే మండల స్థాయి సాంకేతిక సలహా బృందం జిల్లా సాంకేతిక సలహాబృందానికి నిర్ణయం తీసుకోవటానికి పంపాలి.

సాంకేతిక సలహాబృందం ప్రతి ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ప్రాంతాన్ని సందర్శించి సరైన సిఫారుసులు జిల్లా ప్రణాళిక కమిటీకి చేయాలి. ఒకవేళ సాంకేతిక సలహాబృందం స్థానిక ప్రభుత్వ ప్రాజెక్టులమీద ఏమైనా సమస్యను గుర్తించినట్లయితే దానిని పరిష్కరించటానికి స్థానిక సంస్థకు ఎన్నికైన ప్రజా ప్రతినిధి, అమలుపరచే అధికారితో చర్చించి సమావేశంలో పరిష్కరించాలి.

ఏ పథకం క్రిందనయినా సరిపడినంత కేటాయింపులు లేకపోతే అట్టి పథకాలను జిల్లా ప్రణాళికా కమిటీకి పంపరాదు. సాంకేతిక సలహా గ్రూపు ప్రాజెక్టుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలి.. దాని విజన్ డాక్యుమెంట్సను అనుసరించి క్రింది స్థాయిలో ప్రణాళికలు తయారుచేయబడతాయి.

◆

# వికలాంగుల అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు



**భారతదేశంలో అంగవైకల్యం గల వారి జనాభా అధికం మొత్తం ప్రపంచంలో 650 మిలియన్‌ల అంగవికలురున్నారని లెక్కలు వివరిస్తున్నాయి. అంగవికలుల హక్కులను గూర్చి యుఎన్ ప్రకటనలో 21వ సెంచరీలో వీరి అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలను గూర్చి ప్రకటించారు.**

ఈ ప్రకటనలో 147 దేశాలలో 99 దేశాలు ఈ వ్యూహానికి అంటే అంగవైకల్యం గల వారిని అభివృద్ధి చేయటానికి చర్యలు చేపట్టాయి. అదేవిధంగా యుఎన్ఓ 1983-1993 అంగ వికరుల దశాబ్దంగా ప్రకటించి వారి అభివృద్ధికి పలుచర్యలు తీసుకోవాలని సభ్య దేశాలను కోరడం జరిగింది.

అంగవైకల్యం పలు రకాలుగా ఉందని 1981 జనాభా లెక్కల ప్రకారం 12 మిలియన్లు భారత్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. అంటే మన జనాభా ఆనాటికి 1.8% కాగా, 2001 నాటికి వీరి శాతం 2.9% గా పెరిగింది. అంగవైకల్యం కలిగిన వారికి భారత ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు కల్పించింది. ప్రత్యేకంగా 3% రిజర్వేషన్ను కల్పించింది. కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలను అంగవైకల్యం కలిగిన వారి పునరావాసానికి కల్పించారు. వీరిని గూర్చి ప్రత్యేక శాసనాలు చేయడం జరిగింది. అంగవికలుల మధ్య సమాచారాన్ని, ఎన్‌జిఓలు, కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో ప్రత్యేక సదుపాయాలు కలుగజేయడం చేశారు. అంగవికలులకు అక్షరాస్యత పెంచటానికి వసతులు కల్పించారు. వీరి కోసం ప్రత్యేక భవనాలు, సదుపాయాలను కలుగజేశారు. గ్రుడ్డివారికి ప్రత్యేక హాస్టళ్లు, పుస్తకాలు ప్రచురించారు.

భౌతికమైన అంగవైకల్యం కాక, చెవుడు, కుష్టు వారికి కూడా సదుపాయాలు కల్పించింది. గ్రుడ్డివారికి చదువు చెప్పించడానికి ప్రత్యేక పాఠశాలలను, కాలేజీలను నెలకొల్పింది. సికింద్రాబాద్‌లో ఎన్‌హెచ్‌టిఐ కూడా జాతీయ వికలాంగుల శిక్షణ సంస్థ నడుస్తూ ఉంది. అదేవిధంగా కొన్ని ప్రదేశాలలో 'ఆశా' పాఠశాలలు మిలిటరీ ప్రాంతంలోను, పౌర నివాస సంస్థల్లోను శిక్షణనిస్తారు. ముఖ్యంగా బుద్ధిమాంద్యం గల అంగవికలులకు సికింద్రబాద్‌లోని శిక్షణ సంస్థ ఎనలేని సేవలను అందిస్తుంది. ఇందుకుగాను కేంద్రప్రభుత్వం పూర్తిగా నిధులను కేటాయిస్తుంది. రాజ్యాంగంలో ఆర్టికల్ 253ను అనుసరించి నెం 13 క్లాజ్ వికలాంగులకు అవసరాలు తీర్చడం సంక్షేమం రాజ్యం బాధ్యతగా చెప్పవచ్చును. దేశంలో 58వ రౌండ్ వికలాంగుల జనాభాను లెక్కించినపుడు, గ్రుడ్డి, చెవుడు, మూగవారికి, మానసిక వికలాంగులను ఆదుకొనవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

అదేవిధంగా కొన్ని స్వచ్ఛంద సేవాసంస్థలు వికలాంగత్వంతో జన్మించిన పిల్లల నికృష్ట జీవితాన్ని గడిపేవారిని చేరదీసి జెవునల్ హోమ్‌లో పెట్టడం వారి యోగ క్షేమాలను చూడడం బాధ్యతగా స్వీకరించింది. సోలిడ్ రీసెర్చ్ ద్వారా వికలాంగుల బాలబాలికల నుండి సమాచారం సేకరించి వారిని ఆదుకొనేందుకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రభుత్వాలు కేటాయిస్తున్నాయి. వికలాంగత్వ స్థితి 49% లేదా 34% అని వివరిస్తూ వ్యక్తుల స్థితిని గూర్చి అంచనా వేయడం జరుగుతుంది. అంగవికలులైన బాలబాలికలతో పాటు పని చేసేవారు లేని కుటుంబాల వారికి పునరావాస చర్యల ను చేపట్టడం జరుగుతుంది. ప్రభుత్వేతర సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయపడాలి.

*- సి.ఎం.పి.*



Sthanika_BW_Dec14.indd 11 28/11/14 3:36 PM

# వ్యవసాయం ఫలవంతానికి 'ఆత్మ' పథకాలు




అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ (ఆత్మ) ద్వారా నడుస్తున్న వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా రూపొందించాలి. ఈ దిశగా సాగుతున్న చిరుప్రయత్నంలో ఈ కథనం భాగమే. మూస ధోరణిలో సాగుతున్న వ్యవసాయాన్ని యోగ్యంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాంకేతికత, ఆధునీకతను జోడించి కొత్తపుంతలు తొక్కించాలి. ఏదో ఒక పంటనే నమ్ముకుని ముందుకు సాగడం వల్ల ఎదురయ్యే నష్టాల వరంపర నుంచి గుణపాఠాలు నేర్వాలి. పొలం, ఇల్లు, గొడ్లచావిడి, ఇంటిపెరడు ఏదీ వ్యవసాయం అనుబంధ పరిశ్రమలకు అనర్హంకాదు. వీటిని సద్వినియోగపరుస్తూ వ్యవసాయ అనుబంధ సాగును ప్రోత్సహిస్తుంది ఈ 'ఆత్మ' పథకం.

తూర్పుగోదావరి జిల్లాలో యోగ్యమైన సాగు విధానాలను దరిచేరుస్తూ అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని రైతులకు అందిస్తోంది. జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన పలు పథకాలు విజయవంతంగా సాగుతున్నాయి. వీటిని మిగిలిన వారూ అనుసరిస్తే ఆదాయానికి కొరత ఉండదు. సాగువల్ల సమస్యలు ఉండవు. ఈ పథకాలు రాష్ట్ర వ్యాప్తంగానే కాదు, దేశ వ్యాప్తంగా కూడా అమలుచేయవచ్చు.




### షేడ్ నెట్ ద్వారా కాయగూరల నారు పెంపకం

రైతులు తమ పంటపొలాల్లో ఖాళీ స్థలాలను సద్వినియోగ పరుచుకుంటూ షేడ్‌నెట్ విధానంలో కూరగాయల నారు పెంపకం చేపట్టవచ్చు. ఈ విధానంలో నారు తయారు చేయడం సులభం. చీడపీడలు, మొక్కలు చనిపోవడం వంటివి ఉండవు. నీటి ఎద్దడిని తట్టుకుంటుంది. కడియం, గోకవరం, పెద్దాపురం, ద్రాక్షారామం ప్రాంతాలలో రైతులు ఈ విధానంలో కూరగాయల నారు పెంచుతున్నారు. 10 X 10 మీటర్లలో 100 అడుగుల వ్యాసార్ధంలో నెట్‌తో షేడ్ వేసుకునేందుకు, కాయగాయల నారుకు విత్తనాలతోపాటు వాటికి కావాల్సిన సాంకేతిక ఆర్థిక సహకారాన్ని 'ఆత్మ' పథకం అందిస్తోంది.

### ఇంటి ఆవరణలోనే పుట్టగొడుగులు

ఇంటి ఆవరణలోనే వెదురు బొంగులతో తయారు చేసిన చట్రాలు, పుట్లుపై పుట్టగొడుగులు పెంచవచ్చు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేందుకు ఇది మంచి వ్యాపకం. వీటికి మార్కెటింగ్ సౌకర్యం కూడా ఉంది. అయిదు వేల రూపాయలతో యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంటే నెలకు మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఆదాయం పొందవచ్చు. ఆత్మా సంస్థ స్పానం (విత్తనాలు) అందించడంతో పాటు చిన్న యూనిట్లకు ఆర్థిక సహకారం అందిస్తుంది. ప్రస్తుతం కడియం మండలం వేమగిరి మొదలైన చోట్ల పుట్టగొడుగుల పెంపకం చేపట్టి రైతులు ఆదాయం పొందుతున్నారు.

### పట్టణాలకు సమీపంలో మొక్కజొన్న సాగు

తీపి మొక్కజొన్న పట్టణ ప్రాంతాలకు దగ్గర్లో ఉండే పల్లెల్లోనైనా రైతులు సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చు. దీని సాగుకు కావల్సిన విత్తనం, ఇతర సాంకేతిక సహకారం 'ఆత్మ' సంస్థ అందిస్తుంది. ఒక పొత్తు 5 నుండి 10 రూపాయల వరకు మార్కెట్ విలువ ఉండడంతో రైతుల పట్టణ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న రైతులు సాగుచేయడం ద్వారా మార్కెట్ తరలించుకునేందుకు సులభంగా ఉండడంతో పాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చు.

### హైబ్రీడ్ వరితో చీడపీడలకు దూరం

వరిపంటలో హైబ్రీడ్ రకం సాగుచేసుకోవడం ద్వారా అనేక విధాలుగా రైతులకు మేలు జరుగుతుంది. ప్రస్తుతం జిల్లాలో సార్వా



Sthanika_BW_Dec14.indd 12 28/11/14 3:36 PM

పంటలో స్వర్ణ, రబీలో బొండలు రకాలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. వీటికి దోమపోటును తట్టుకునే శక్తిలేదు. ముఖ్యంగా సార్వా పంటలో నవంబరు నెలలో వచ్చే తుఫాను, గాలులకు స్వర్ణ రకం పడిపోతుంది. దీనిని అధిగమించడానికి 'ఆత్మ' సంస్థ ఆధ్వర్యంలో వరిలో హైబ్రీడ్ విత్తనం ఎంసీ 13 రకాన్ని ప్రస్తుత సార్వాలో అనపర్తి మండలం బలబద్రపురంలో పలువురు రైతులకు సమకూర్చి పంట వేశారు. 110 రోజులకు దిగుబడి రావడంతోపాటు దోమపోటు, ఇతర తెగుళ్ల సోకకపోవడంతోపాటు ఎకరాకు 45 నుంచి 50 బస్తాల దిగుబడి వస్తుందని అధికారుల అంచనా వేస్తున్నారు.

## కొబ్బరిలో అంతరపంటగా కూరగాయలు

కొబ్బరి తోటల్లోను, పామాయిల్ తోటల్లోను అంతరపంటలు సాగుచేసుకుని అధిక ఆదాయం పొందవచ్చు. తక్కువ సమయంలో కాపుకు వచ్చే కాయగూరల సాగుచేపట్టడం ద్వారా వాటికి తడులు పెట్టడం ద్వారా అటు కొబ్బరి పంటలకు మేలు జరగడంతోపాటు కాయగూరల ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చు.

అలాగే ఇంటిపెరట్లోను, పశువులశాలల వద్ద కాల్వగట్లపైన, ఇతర ఖాళీ స్థలాల్లో సుమారు అర ఎకరా విస్తీర్ణంలో కాయగూరల సాగు యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. రైతులకు రూ. 10 వేల ఆర్థిక సహాయంతోపాటు విత్తనాలు, మొక్కలకు వాడే వేపనూనె, ఎరువులు, వర్మీకంపోస్టు ఆత్మా సంస్థ అందిస్తుంది. ప్రస్తుతం జిల్లాలో అనేకచోట్ల ఈ యూనిట్లు కొనసాగుతున్నాయి.

## సమీకృత వ్యవసాయ విధానం

జిల్లాలో ఉపాధి హామీ పథకంలో రైతుల పొలాల్లో గుంటలు, చిన్నపాటి చెరువులు తవ్వుతున్నారు. వీటి చుట్టూ ఆదాయాన్ని ఇచ్చే మొక్కల పెంపకంతోపాటు చెరువులు, గుంటలలో చేపల పెంపకం, చెరువుపై కర్రల సహాయంతో షెడ్లు వేసి వాటిలో కోళ్లను పెంచడం ద్వారా వాటి రెట్ట చేపలకు ఆహారం తద్వారా చేపలు బాగా పెరిగి ఆదాయం పొందడంతోపాటు, కోళ్లు, చెరువుగట్టుపై మొక్కల ద్వారా కూడా ఆదాయం పొందేందుకు సమీకృత వ్యవసాయం విధానం దోహదపడుతుంది. ప్రస్తుతం జిల్లాలో అడ్డతీగల మండలం పాతకోట, వై. రామవరం, అనపర్తి, రాయవరం, రామచంద్రాపురం మండలాలలోని పలు గ్రామాలలో ఈ తరహా విధానాన్ని అనుసరిస్తున్నారు.

## ఆదాయానికి అజోలా

రైతులు తమ పశువులకు సొంతగా నాణ్యమైన దాణాను తయారు చేసుకోవడంతోపాటు, ఇతరులకు అమ్మడం ద్వారా ఆదాయం పొందవచ్చు. దీనికి పశువులశాలల్లోగాని, ఇంటి ఆవరణలోగాని అడుగు లోతున పొడవుగా గొయ్యి తవ్వి దానిలో ప్లాస్టిక్ కాగితాన్ని అడుగుభాగం నుంచి అమర్చి దానిలో నీరునింపి అజోలా ఈనాక్యులం విత్తనాన్ని వేస్తే అజోలా తయారు అవుతుంది.

చిన్నపాటి యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా 6 నుంచి 10 వేల రూపాయల ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం జిల్లాలో పి. చిన్నయ్యపాలెం, తదితర ప్రాంతాలలో రైతులు చేపట్టారు. ఇందుకు అవసరమైన విత్తనాలు, ఇతర సాంకేతిక సహకారం 'ఆత్మ' అందిస్తుంది.



## లాభసాటిగా పెరటికోళ్ల పెంపకం

ఇంటిపెరడు, ఖాళీ స్థలాల్లో పెరటికోళ్ల పెంపకం చేపట్టడం ద్వారా గుడ్లు, మాంసం విక్రయాల ద్వారా ఆదాయం పొందవచ్చు. వనరాజా, గ్రామప్రియ వంటి కోళ్ల తరహాలో నాటుకోడిని పోలి ఉన్న ఆరువారాల వయస్సు గల కోడిపిల్లలను ఆత్మా సంస్థ అందిస్తుంది. ఒక యూనిట్‌కు 100 కోళ్లు ఇస్తున్నారు. ఒక్కొక్క కోడి రెండేళ్లలో 150 నుంచి రెండు వందల గుడ్లు పెడుతుంది. గుడ్డు ఖరీదు రూ. 8 వరకు ఉంది. కోడిమాంసం 4 కేజీలు వస్తుంది. ఈ యూనిట్‌ను చిన్నకారు రైతులు, మహిళా శక్తి సంఘాలు ఏర్పాటు చేసుకుని పెంచుతున్నారు. ఒక యూనిట్‌కు 10 నుంచి 15 వేల రూపాయలు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం జిల్లాలో గండేపల్లి మండలం మురారి తదితర గ్రామాలలో ఈ యూనిట్లు ఏర్పాటు చేసుకున్నారు.

## మేకల పెంపకంతో మంచి లాభాలు

రాష్ట్రంలో ప్రస్తుతం పెంచుతున్న మేకజాతులు అధిక బరువు రాక పెంపకందారులకు ఆదాయం సరిగా రావడం లేదు. 'ఆత్మ' సంస్థ సహకారంతో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో బార్బరీ, యమునాపారీ మేకజాతులను స్థానికంగా రైతులు, మేకల పెంపకందార్లకు అందుబాటులోకి తీసుకువచ్చి షెడ్లను ఏర్పాటు చేయించి పెంపకం చేపడుతున్నారు. దీనివల్ల రెట్టింపు మాంసం రావడంతోపాటు ఈ జాతులతో స్థానిక మేక జాతులను సంక్రమణం చేయించడం ద్వారా అక్కడ జాతిని పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కరప, రంపచోడవరం తదితర ప్రాంతాలలో ఈ యూనిట్లను ఏర్పాటు చేశారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం: ఆత్మ పి.డి

జిల్లాలో సాగును లాభసాటిగా మార్చేందుకు 'ఆత్మ' సంస్థ కృషి చేస్తోంది. దీనికోసం రైతులకు కావాల్సిన సాంకేతిక, ఆర్థిక సహకారం అందిస్తోంది. రైతులకు పంటలసాగుపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోను, రాష్ట్రేతర ప్రాంతాలకు వారిని తీసుకు వెళ్ళి శిక్షణ ఇప్పిస్తున్నారు. శాస్త్రవేత్తలతో మాట్లాడించడం, చర్చా గోష్టులను ఏర్పాటు చేస్తూ నూతన సాగును లాభదాయకం చేసేందుకు రైతులను చైతన్యపరుస్తున్నారు.

*– పుట్టా సోమన్నచౌదరి,* కాకినాడ



Sthanika_BW_Dec14.indd 13 28/11/14 3:36 PM



# పంచాయితీ స్థానిక పాలన

**మనందరికి తెలుసు మన ప్రజాస్వామ్యం, ప్రజలచే ప్రజల కొరకు, ప్రజల యొక్క ఏర్పడిన ప్రభుత్వాలని పంచాయితీ స్థానిక పాలనలో చాలా తక్కువ జనాభా కల్గి వారి అవసరాలను స్థానిక పాలన ద్వారా పంచాయితీ సర్పంచులు మరియు సభ్యులు కలసి గ్రామ ప్రజా అవసరాలను చర్చించి నిర్ణయాలను తీసుకోని గ్రామాభివృద్ధికి తోడ్పాటు చేయుటకు ఏర్పడిన పంచాయితీ వ్యవస్థ.**

ముఖ్యంగా గ్రామాలలో పేదరికం, అనారోగ్యం నిరాక్షరాస్యత పరిసరాల ప్రభావం మరుగుదొడ్ల సమస్య గత 67 సంవత్సరాల స్వాతంత్ర్యంలో ఇంకా పూర్తి కాలేదు. సాధన జరగుతూనే ఉంది. గ్రామ ప్రజలకు స్థానిక పాలన ద్వారా సురక్షిత మంచినీటి వసతి, గ్రామ రోడ్లు, ఆరోగ్యవ్యవస్థ, విద్యావ్యాప్తి, అక్షరాస్యత ఉద్యమం మరియు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

మన రాజ్యాంగంలోని పీఠికలో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాలను సాధించాలని సమసమాజ నిర్మాణం జరగాలని గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రాలు మనదేశం అభివృద్ధి చెందాలని ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేపడుతున్నాయి.

మొదటి పంచవర్ష ప్రణాళికలో మొదలుపెట్టి ఇప్పుడు మన 11వ పంచవర్ష ప్రణాళికల అంతంలో ఉన్నాం. మరి సాధించవలసినది చాలా వుంది. గ్రామస్థాయి నుండి రాష్ట్రాల స్థాయి, జిల్లా స్థాయి వరకు అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటి తగినంత అభివృద్ధిని సాధించలేకపోయామని అందరికి మనస్సుల్లో వ్యక్తమవుతుంది.

హక్కుల పరిరక్షణకు అభివృద్ధి ఫలాల పంచడానికి ఎన్నో ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అయినా ఫలాలు అందరికి అందడం లేదు. పేదరికంలో ఉన్న వాళ్ళు అతి పేదవాళ్ళుగా మారే పరిస్థితి ఇంకా కొనసాగుతుంది. మనకు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అమర్చిన మన రాజ్యాంగ నిర్మాతలు మనదేశ భవిష్యత్తును ప్రణాళిక బద్ధంగా ప్రజాపరిపాలన సాధకాలను చెప్పారు.

స్థానిక పాలన పంచాయితీ వ్యవస్థ బలోపేతం ఈనాటి అవసరం. రిజర్వేషన్లు పేరుతో సాధికారత పేరుతో Proxy Dominaaste Role ప్రభావితం చేస్తూ నిర్ణయాలను అనుకున్న లక్ష్యాలను సాధించలేక పోతున్నాం. అందుకే 'గ్రామసభ' నిర్మాణం దాని అవసరం పంచాయితీ వ్యవస్థలో ప్రాముఖ్యత సంతరించుకుంది. అందరి సమక్షంలో ప్రజల ఆలోచనలను చర్చించి నిర్ణయాలను తీసుకోవడం. అందరి కొరకు అభివృద్ధి ప్రణాళికలు వేయడం సాధన ద్వారా సాధించడం దీని ముఖ్యమార్గం.

73వ రాజ్యాంగ అధికరణ, 74వ రాజ్యాంగ అధికరణం ద్వారా స్థానిక సంస్థలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించాలని అంతే కాకుండా షెడ్యూలు కులాలకు, తెగలకు, మహిళలకు 331/3% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయం రాజ్యాంగ పరంగా తీసుకోనబడింది.

జిల్లా ప్రణాళిక కమిటీల ద్వారా గ్రామ ప్రజలు మండల ప్రణాళికలు, జిల్లా ప్రణాళికలు తయారు చేసి గ్రామాల అభివృద్ధికి ప్రాముఖ్యం ఇచ్చారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

అధికారాలను, విధులను, బాధ్యతలను అందించి ఆర్థికాభివృద్ధి ఆర్థిక సమానతను, న్యాయాన్ని సాధించాలని, కొన్ని అధికారాలు బదిలి చేయాలని నిర్ణయించింది.

పన్నులు వేచి, ఫీజులను వసూలు చేసుకోవడానికి అధికారులు గ్రామ పంచాయతీలకు ఇచ్చారు. Devonation is power to Local authorities remainded alike mirage ఎండమావిగానే మిగిలింది.

ఈ క్రింది కొన్ని శక్తులు స్థానికపాలనను అడ్డుకుంటున్నాయి. ప్రగతి నిరోధకాలు అయ్యాయి.

- ☞ గ్రామసభలు నామమాత్రంగానే నిర్వహించడం - కొద్దిమంది వ్యక్తుల చేతిలో నిర్వహణ - అందరికీ మాట్లాడే అవకాశాలు ఇవ్వకపోవటం భయం.
- ☞ చెప్పేదానికి, చేసేదానికి పొంతన లేకపోవడం-నిధుల దుర్వినియోగం కావడం.
- ☞ దొరతనం -దొంగల మధ్య దళారుల ప్రమేయంతో నిధుల నిర్వహణ అనుకున్నది సాధించలేకపోవడం
- ☞ మధ్యపానం, డబ్బుపంపిణీ చేసి స్వేచ్ఛను హరింపచేయడం.
- ☞ ప్రజా సమూహాలు ఉన్నప్పటికి ప్రశ్నించే హక్కులు లేకపోవడం.
- ☞ స్వయం సహాయక బృందాలు ఉన్న గ్రామాలు సమస్యల వలయాలు.
- ☞ పెత్తందార్ల, మధ్యదళారుల పాత్రను పెంచిపోషించడం ఈ అభివృద్ధి నిరోధక శక్తులను తొలగించి, సమస్యలు తీర్చేందుకు స్థానిక స్వయం పరిపాలన సంస్థ ప్రభుత్వాధికారులు చర్యలు చేపట్టి అమలు చేయడం.

*- చొల్లేటి రాజ్యలక్ష్మి*



Sthanika_BW_Dec14.indd 14 28/11/14 3:36 PM

మనిషికి ధైర్యం, సాహసం అవసరం . ఆ సాహసాన్ని పదిమంది కోసం ఉపయోగించడం ఆ వ్యక్తులకు ఒక గుర్తింపును తెస్తుంది. ఆ కోవకు చెందిన మహిళ, ధీరత్వం చూపిన చాకలి ఐలమ్మను తెలంగాణ రాష్ట్ర మున్నంతకాలం గుర్తుంచుకొంటారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మొక్కవోని ధైర్యాన్ని, సాహసాన్ని ప్రదర్శించిన మహిళ చాకలి (చిట్యాల) ఐలమ్మ. 40 వేల ఎకరాల విసునూరు దేశ్‌ముఖ్ రేపాక వెంకటరామచంద్రారెడ్డి దౌర్జాన్యాన్ని ధైర్యంగా ఎదుర్కుంది. ఏ మాత్రం సొంత భూమి లేని ఐలమ్మ 40 ఊర్లపై అజమాయిషీ చెలాయించే 40 వేల ఎకరాల జమీందారు వెన్నులో వణుకు పుట్టించింది.

1942లో విసునూరులో దేశ్‌ముఖ్ హైదరాబాద్‌లో తప్ప తెలంగాణలో మరెక్కడలేని విధంగా అప్పుడే 2 లక్షల రూపాయలు వెచ్చించి అధునాతన భవంతిని (గడీని) కట్టిస్తే, దీనికి అప్పటి హైదరాబాద్ ఇంజనీరు వల్లూరు బసవరాజు సూపర్‌వైజర్‌గా వ్యవహారించాడంటే ఆ భవన ప్రాధాన్యతను, ఆర్థిక ఉన్నతిని అంచనా వేయవచ్చు.



# ధీరవనిత తెలంగాణ 'చాకలి ఐలమ్మ'

వల్లూరు బసవరాజు ఆంధ్ర మహా సభల్లో పాల్గొనడమే గాకుండా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మంత్రిగా పనిచేశారు. అలాంటి విసునూరు దేశ్‌ముఖ్‌ను ఎదిరించి నిలిచింది. ఈ కుటుంబ సభ్యులు 'సంఘం' లో ప్రధాన బాధ్యులు ఉండేవారు. దీంతో వారితో మాట్లాడేందుకు వచ్చిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, డి. సుబ్బారావు లను చంపడానికి విసునూరు గుండాలు విఫల యత్నం చేశారు. వాళ్ళ ప్రయత్నం విఫలం కావడం కూడా ఐలమ్మ మీద మరింత పగ పెంచుకోవడం జరిగింది.

1944లో భువనగిరి ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజా చైతన్యానికి పటిష్ట పునాదులు వేశారు. 1946 జూలై 4న దొడ్డి కొమురయ్య (కడవెండి) అమరత్వం. వరకు అప్పటి నల్లగొండ జిల్లాలోని జనగామ తాలుకలోని గ్రామాలు ఉద్యమానికి ఊపిరిపోశాయి. ఉద్యమ దివిటీలయ్యాయి.

పాలకుర్తి, విసునూరు, కడవెండి, కామారెడ్డిగూడెం, దేవరుప్పలలు పోరాట కేంద్రాలు. పాలకుర్తిలో చాకలి (చిట్యాల) ఐలమ్మ, ఆమె భర్త నర్సింహ కొడుకులు, సోమయ్య, లచ్చయ్యలు అందరూ ఉద్యమానికి బాసటగా నిలిచారు. ఆంధ్ర సభ నేతృత్వంలో ప్రజా చైతన్యం కోసం చిన్న సభలు, సమావేశాలు ఏర్పాటు చేయడం, పాటలు పాడడం, బుర్ర కథలు, ఒగ్గు కథలు చెప్పడం పరిపాటి. పాలకుర్తిలో ఆంధ్ర సభ బృందం సభ ఏర్పాటు చేసి, బుర్రకథ చెబుతుండగా విసునూరు దేశ్‌ముఖ్ గుండాలు మిస్కిన్ ఆలీ, గుమాస్త, అబ్బాస్ ఆలీ, వుత్తాలం రామిరెడ్డి, వనమాల వెంకడ తదితరులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అయితే ప్రజలు వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తప్పతాగివున్న గూండాలకు తగిన శాస్తి చేసి పంపారు. దీనితో విసునూరు దేశ్‌ముఖ్ ప్రేరణతో పోలీసులు వనమాల వెంకడిపై హత్యాయత్నం చేశారని నేరం ఆరోపిస్తూ చిట్యాల ఐలమ్మ, భర్త నర్సింహను ఆయన ఇద్దరి కొడుకుల్నీ అరెస్టు చేసి జైలుకు పంపారు. జనగామ మున్సిఫ్‌కోర్టు, మెదక్ సెషన్సు కోర్టుల్లో విచారణ జరిగింది. విచారణ సంవత్సరం కాలం పాటు సాగింది. నరసింహతోపాటు హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కుంటున్న 12 మంది ఆ కాలమంతా జైళ్ళలోనే మగ్గిపోయారు. బెయిలుకు కూడా నోచుకోలేదు.

ఇదే అదనుగా గ్రహించి విసునూరు దేశ్‌ముఖ్ ఐలమ్మ పంటని స్వాధీనం చేసుకొందామని ప్రయత్నంచేశారు. అయితే ఈ పంటకు నిర్మల, కడవెండి, సీతారాంపురానికి చెందిన ఆంధ్ర మహాసభ కార్యకర్తలు కాపలాగా నిలిచారు. 3, 4 నెలలు పాటు కాపలా ఉన్న వీరందరికి ఊరోళ్ళందరి నుంచి బువ్వడుక్కొచ్చి పెట్టింది. "అయితే వీళ్ళు కాపలా మానుకున్న వెంటనే దొర గూండాలొచ్చి ఇంటికి నిప్పుపెట్టింద్రు. యేదం సద్దలు వోస్కపోయింద్రు. యెసుమందం పెసర్లు వోస్కపోయారు. నువ్వులు గానుగ్గట్టించుకుంటమని పోసుకుపోయారు. నేతి పట్టలైతే వాల్లకడనే గద పటువలు, ఇంతింత పటులు పట్టుకున్న పల్లగొంట్రిండు, గిట్లనే యెరుక పిల్లలకు పెల్లలే తీస్కపోయింద్రు. తినకుండ తీస్కుపోయ్నింద్రు. బండ్లు కట్టించి అన్ని తీసుకొనిపోయ్. వూళ్ళే ఇంటికి నిప్పుపెట్టారు"అని తన బాధంత స్త్రీ శక్తి సంఘటన కార్యకర్తలతో చెప్పుకొంది.

ఈ విషయాలన్నీ మనకు తెలియని మన చరిత్ర పుస్తకంలో రికార్డయ్యాయి. ఐలమ్మకు అండగా బీంరెడ్డి నర్సింహారెడ్డి, నల్లు ప్రతాపరెడ్డి, కె. రామచంద్రరెడ్డిలు తమ దళాలతో సహా విసునూరు మకాం వేసి తర్వాత కాలంలో ఈ నాయకుల్ని అరెస్టు చేసి పోలీసు స్టేషన్ విసునూరి దొరగడీ కూడా అయినా భవనంలో అమానుషంగా



Sthanika_BW_Dec14.indd 15 28/11/14 3:36 PM

హింసించారు.

సహచరులు అరెస్టు వార్త తెలుసుకొని విసునూరుకు వస్తున్న ఆరుట్ల రామచంద్రారెడ్డిపై గుండాలు దాడి చేసి, బట్టలు కూడ కుంజుకున్నారు. రామచంద్రారెడ్డి బమ్మెర గ్రామం పోయి నర్సింగరావు సహాయంతో బయటపడ్డాడు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లో రాలి నారాయణరెడ్డి అన్ని వివరాలతో డైరెక్టర్ జనరల్ అండర్సన్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ పాలకుర్తి సంఘటన మొత్తం సాయుధ పోరాటంలో అనేక కొత్త ఎత్తుగడలకు, వ్యూహాలకు కారణమయింది. దీనికంతటికీ కేంద్ర బిందువు ఐలమ్మ. ఆమె పోరాటం, త్యాగం.

తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రతిరూపంగా నిలిచిన మట్టి మనిషి. మొక్కవోని ధైర్యంతో నిర్బంధాన్ని ఎదుర్కొన్న సాహసి చిట్యాల ఐలమ్మ. భూమి కోసం, భుక్తి కోసం, భూ స్వాముల దొరల పీడనల నుంచి విముక్తి కోసం ఐలమ్మ కుటుంబం మొత్తం రక్తం ధారపోసింది. తాను, తన భర్త, కొడుకులు కష్టపడి పండించిన పంటను విసునూరు దేశ్‌ముఖ్ తరలించుకుపోదామని ప్రయత్నిస్తే సంగం అండతో అడ్డుకుంది.

తరతరాలుగా తమ కుటుంబ సాగు చేసుకొంటున్న నాలుగెకరాల భూమి ఐలమ్మ కుటుంబం ఆస్తి మల్లంపల్లి దేశ్‌ముఖ్ కరణం నుంచి కౌలుకు తీసుకుంది. వెట్టి చాకిరి వ్యతిరేకంగా సంఘం నేతృత్వంలో ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. దానితో ఆ బాధను అనుభవిస్తున్న ఐలమ్మ కుటుంబం కూడా సంగంలో చేరి వాటి కార్యకలాపాల్లో పాలు పంచుకున్నారు.

ఇది గిట్టని విసునూరి రామచంద్రారెడ్డి ఐలమ్మ భూమిపై కన్నేసి వాటిని కాజేయాలని ప్రయత్నం చేసి విసునూరు పోలీసుల సాయంతో ఐలమ్మ ఇంటి మీద దాడి చేసి కొడుకుని అరెస్టు చేసి చిత్రవధ చేయడమే కాక ఇంట్లో ఉన్న సామాన్లంటిని పగలగొట్టి మొత్తం యింటికి నిప్పు పెట్టారు. న్యాయంకోసం ఆమె హైదరాబాద్‌లో వున్న అధికారుల్ని కలిసి విన్నపాలు చేసుకొంది. ఎక్కడికైనా మొక్కవోని ధైర్యంతో వొక్కతే పోయివచ్చేది. ఆమె ప్రాణానికి హాని ఉన్నప్పటికీ బేఖాతురు చేస్తూ న్యాయం కోసం జనగాం నుంచి హైదరాబాద్ వరకు అధికారులను కలిసింది.

పోలీసు దెబ్బలకు భర్త కాళ్లెయ్యి పనిచేయ్యకుంటయ్యి. తర్వాత చనిపోయిండు. ఐలమ్మకు మొత్తం 5 గురు కుమారులు. పచ్చి బాలింతగా ఉన్న ఒక బిడ్డపై దొరల తాబేదార్లు అత్యాచారానికి ఒడిగట్టిండ్రు. అయిన ధైర్యం కూడా గట్టుకొని సంఘానికి అండగా నిలిచింది. ఈమెకు అండగా ఆరుట్ల లక్ష్మీ నర్సింహారెడ్డి, అరుట్ల కమలాదేవి నిలిచారు. కమలాదేవిపై కేసు దాఖలు కావడంతో ఇద్దరు కలిసే పేషీలకు హాజరయ్యేది.

1900 ఆ ప్రాంతంలో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో పుట్టిన చిట్యాల (చాకలి) ఐలమ్మ పేరుమీద సంఘం వాళ్ళు పాటలు వ్రాసి, పాడారు. ఉయ్యాల పదం పాడారు. ఆమెను బాలనాగమ్మ అని వర్ణించారు. భూమి కోసం, భుక్తి కోసం పదుగురి బాగుకోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పంట కోసం, సంఘం కోసం రాజ్యంకోసం తమ సమాస్తాన్ని ధారపోసిన ఐలమ్మ త్యాగం అనితర సాధ్యం. జీవితకాలంలో భర్తను, ముగ్గురు కొడుకుల్ని పోగొట్టుకొని ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10 న తనువు చాలించింది.

ఐలమ్మ పోరాటం గూర్చి ఆమెపై దొరలు చేసిన పాశవిక దాడులు గురించి గాని నేటి యువతరానికి అంతగా తెలియదు. ఆమె గురించి పాఠ్య పుస్తకాలలో ఎక్కడా ప్రస్తావన ఉండదు. ఆమె నిస్వార్థ త్యాగానికి ప్రతీక. ఆమె ప్రతిమకు ట్యాంక్‌బండ్‌పై స్థానం దక్కలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనైనా ఆమె పోరాటానికి, త్యాగానికి గుర్తింపు, గౌరవం దక్కవలె.

*- సి.ఎం.పి.*

# మూలాల్ని విస్మరించొద్దు

స్వచ్ఛమైన పల్లె గాలుల్ని పీల్చి
పట్నం వచ్చినంత మాత్రం చేత
నీ మూలాలు నిన్ను వదిలిపోవు
అక్కడ నీతాత ముత్తాతల
ఉనికి ఎప్పటికప్పుడు
నిబంధనాలను, బంధుత్వాలను
పెండ్లి పేరంటాలకుగాను
అడుగడుగున స్మృతిపథాన
మనసులో మెదుల్తూనే ఉంటుంది
పట్నం ప్రియురాలు నిన్ను

ఎంత నాగరికుడుగా మలిచినా
మురిపించి మైమరిపించినా
సహజత్వానికి నీ పల్లే నెలవు
ఎప్పుడూ సుఖసంతోషాలకు
ఆత్మీయతానుభూతులకు
అందర్నీ దగ్గరకు జేరుస్తుంది పల్లె
లౌక్యం నటన రాజకీయం
ఇవి మధ్యంతర గుణాలు, స్నేహాలు
బతికేందుకు సోపానాలు
గతం ఒక సుందర స్వప్నం

ప్రస్తుతం నీ జీవితం నిర్వీర్యం
ఇక్కడ నిన్ను కాలుష్యాలు చుట్టుముట్టి
కబళింపజేస్తాయి
అందేకే ఎంతకాలం ఊపిరాడక
మగ్గిమగ్గి పోతావు సుళ్ళు తిరుగుతూ
సమస్యల ఏ వలయంలో చిక్కుకుపోతావు
మధ్య మధ్య నీ నేల తల్లిని
పలకరిస్తూ పులకరించు
నిర్మలంగా నీ కర్మల నాచరించు

*- డా॥ మంతెన సూర్యనారాయణరాజు*
*విశ్రాంత ఉపన్యాసకులు*



Sthanika_BW_Dec14.indd 16 28/11/14 3:36 PM

# పాడి పరిశ్రమ - ఉపాధి కల్పనకు చేయూత - గ్రామాభివృద్ధి

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయాధారిత రంగాలలో ఉపాధి అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయి. వాటిలో కోళ్ళపెంపకం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ - తదితరాలను పేర్కొనవచ్చును.

ముఖ్యంగా పాడిపరిశ్రమను తీసుకొంటే మనదేశం డా. కురియన్ నాయకత్వంలో పాల ఉత్పత్తిలో ప్రపంచంలో ప్రథమ స్థానాన్ని పొందింది. రెండో స్థానాన్ని అమెరికా దక్కించుకొంది. మనదేశం 1960-62 సంవత్సరాల మధ్యకాలంలో అమెరికా నుండి పాల పొడిని దిగుమతి చేసుకొన్నాం. నేడు మనకు మనమే పాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాం. మనదేశంలోని పాల ఉత్పత్తిలో 85%. చిన్న ఉత్పత్తిదారుల నుండి మరీ ముఖ్యంగా గ్రామాల నుండి వస్తున్నది అదే విధంగా 15% డెయిరీ ఫారమ్‌లు నగరాలు, పట్టణాల నుండి పాల ఉత్పత్తి, సరఫరా జరుగుతుంది.

## గ్రామాభివృద్ధి - రైతులు

పాడి పరిశ్రమ గ్రామీణుల ఆదాయాన్ని అధికం చేసే వృత్తి. వ్యవసాయానికి ప్రత్యామ్నాయం. భారతదేశంలో ప్రజలు సంప్రదాయంగా పశువులను పెంచి పాల ఉత్పత్తిదారులుగా ఉన్నారు ఈ పాడి పరిశ్రమ రైతులకు వెన్నుదన్నుగా నిలవటమే గాక, వారి ఆదాయ మార్గాలను పరిపుష్టి చేస్తుంది. ఆపత్కాలంలో వారి ఆదాయం తరగకుండా చూసుకొనవచ్చును. పెట్టుబడులను పెంచుకొనవచ్చు. పాడిపరిశ్రమ గ్రామాభివృద్ధికి కూడా చిహ్నం. గ్రామంలోని పశుసంపద వలన గ్రామాలు కళకళలాడుతుంటాయి. గ్రామ ప్రజలను దినచర్యకు మేల్కొలుపుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు ఒక పుష్కలమైన ఆదాయ మార్గంగా కూడా మారింది.

## కులాలకు ఉపాధి

పాల ఉత్పత్తి చిన్న, సన్నకారు రైతులకు, గ్రామీణ కూలీలకు ఉపాధిని కల్పిస్తుంది. 7 కోట్ల కుటుంబాలు ఈ రంగంలో ఉన్నాయి. పాడిపరిశ్రమ రంగం 9 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తుంది. వీరిలో ఏడు కోట్ల మంది మహిళా రైతులున్నారు. ఇది నిజంగా పాల వెల్లువేనని చెప్పవచ్చును. ఇంతమందికి ఉపాధిని కల్పించటం వలన తనకు తాను పాల ఉత్పత్తి నిలబడింది.

## సహకార రంగం

పాల ఉత్పత్తి అధికంగా సాధించేందుకు సహకార సంఘాల ప్రాముఖ్యత ఎంతో ఉంది.

1960-1990 మధ్య కాలంలో శ్వేత విప్లవానికి ప్రాముఖ్యత పెరిగింది. గుజరాత్‌లో డా. కురియన్ కొద్దిమందితో ప్రారంభించిన పాల ఉత్పత్తి సహకార సంఘానికి కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహకారం లభించింది. ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రీ 1965లో ఎంతో ప్రోత్సాహానిచ్చారు. దానితో జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థగా 1967లో స్థాపించబడి ప్రచారంలోకి వచ్చింది. ఎన్‌డిడిబిని స్వయం ప్రతిపత్తి సంఘంగా డా. కురియన్ అభివృద్ధి చేసి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు.

ప్రభుత్వం నుండి ఎన్ని వత్తిడులు వచ్చిన దాని స్వయం ప్రతిపత్తి సంస్థగా తీర్చిదిద్దారే తప్ప ప్రభుత్వ నియంత్రణకు వదిలివేయలేదు. ఒక స్వతంత్ర సంస్థగా రైతుల భాగస్వామ్యంతో ఈ జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డును (ఎన్‌డిడిబి) నడిపించి కేంద్ర వ్యవసాయ శాఖలో భాగంగా తీర్చిదిద్దారు. ఇది స్వయం ఉపాధిగా మరి ఎందరికో ఉపాధిని కల్పించింది.

అదేవిధంగా పాడి పరిశ్రమ ప్రవేటు రంగంలో కూడా బాగా ప్రోత్సాహం పొందింది. ముఖ్యంగా 1969-1989 మధ్య కాలంలో సహకార సంఘాల స్థాపనకు దారితీసింది గ్రామ గ్రామాన రైతు సమాఖ్యలు ఈ పాల ఉత్పత్తికి ఎంతో ప్రాధాన్యతనిచ్చారు. పేదలకు పశువుల పెంపకాన్ని ప్రోత్సాహించి జీవనోపాధిని కల్పించేందుకు ప్రభుత్వాలు ఎంతో ప్రోత్సాహనిచ్చాయి. ప్రభుత్వ సహకారం, రాయితీల వలన ప్రవేటు డైరీలకు ఎంతో చేయూత కల్పించింది.

అంతే కాకుండా పాడి సమాఖ్యలు విదేశాల నుండి పాల దిగుమతులుపై ఆంక్షలు విధించి దేశీయ రైతు ఉత్పత్తిదారులకు చేయూత నిచ్చాయి. దీంతో రాజకీయాలను తట్టుకొని పాల ఉత్పత్తి రంగం నిలబడి ఉత్పత్తిని పెంచుకొంది. ఇందుకు పటిష్టమైన రాష్ట్ర ప్రభుత్వాలు పాల పరిశ్రమలలో ప్రభుత్వ నియంత్రణను వ్యతిరేకించారు. పాల ఉత్పత్తిని నిలకడగా ఉంచాయి.

## సంస్కరణల ప్రభావం

పాడిరంగంలో కూడా సంస్కరణ ప్రభావం చూపింది. దీనితో పాల ఉత్పత్తి రంగంలో విదేశీ బహుళజాతి కంపెనీలను 1990లో ప్రవేశించేందుకు అంగీకరించింది. దానితో మెక్‌డోనాల్డ్ కంపెనీ ప్రవేశించింది. ఇది మొట్టమొదటిగా రైతుల నుంచి పాలను సేకరించింది. 2010లో పునాలో 6 వేల ఆవులతో పూచర్ డెయిరీ ప్రారంభించింది. డైనామిక్స్‌మెక్‌డోనాల్డ్, నెస్లీ, డోనాన్, ఫ్రైడ్ చికెన్‌ల ను పాలను సరఫరా చేస్తుంది. ప్రవేటు డైరీలు స్వంతంగా ఫారమ్‌లు పెట్టుకోవడంలో సరఫరా తమ ఆధీనంలో పెట్టుకొన్నాయి.

ప్రపంచంలో పాల ఉత్పత్తిలో పెద్ద కంపెనీ పాంటర్రా మరియు ఇండియన్ పార్మర్స్ ఫెర్టిలైజర్స్ కంపెనీలు (ఇఫ్కో) ఈ ఇఫ్కో నెల్లూరు జిల్లాలో 65 వేల హెక్టార్లలో 13 వేల ఆవులతో డైరీ ఫారమ్‌ను 2010 ప్రారంభించింది. ఇందుకు 9 వేల ఆవులను న్యూజిలాండ్ నుండి దిగుమతి చేసుకొనేందుకు సన్నహం చేసుకొంది. కాని కేంద్ర పశుసంవర్ధక శాఖ నిరాకరించింది. బహుళ జాతి కంపెనీలు ఐటిసి (ఇండియన్ టొబాకో కంపెనీ) బీహారు, ఉత్తరప్రదేశ్, పంజాబ్, మహారాష్ట్ర, ఆంధ్రరాష్ట్రం, తెలంగాణలో రానున్నాయి. మేలు జాతి పాడి పశువుల ను అభివృద్ధి చేయడానికి కర్నాటక, ఒడిశా, మధ్యప్రదేశ్‌లను 261 పశుసంవర్ధక కేంద్రాలను ప్రారంభించింది.

# ఎంపిటిసిల శిక్షణకు మెటీరియల్

## ఎమ్‌పిటిపిఎస్ తయారు చేసేవారికి ఏఎమ్ఆర్ -అపార్డ్‌లో శిక్షణా కార్యక్రమం



మండల ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (ఎమ్‌పిటిసి) కొరకు శిక్షణనిచ్చే మాస్టర్ ట్రైనర్స్‌కు ఎఎంఆర్ -అపార్డులో శిక్షణా కార్యక్రమాన్ని ఎఎంఆర్-అపార్డు జాయింట్ డైరెక్టర్ (విస్తరణ శిక్షణా విభాగం) వి. రంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా (ఈటిసిఎస్) మాట్లాడుతూ, నేటి పరిస్థితిల్లో ఎన్నికైన యం.పి.టి.సిలు ఏ విధంగా వారి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయాలి, ప్రజల అవసరాలను ప్రభుత్వం సమకూర్చే పథకాలకు అనుగుణంగా వారి విధులు ఎలా నిర్వహించాలో వివరించారు. తగిన పరిజ్ఞానం, న్యాయపరమైన అంశాలతో ఎమ్‌పిటిసిలకు అవగాహన పెంపొందించేలా ఉండాలని ఆయన అన్నారు.

ఈ ఐదు రోజులు ఎమ్‌ఓటిఎస్ శిక్షణ కార్యక్రమంలో రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రాదేశిక అంశాలు, 1994 పంచాయతీరాజ్ చట్టంలో సూచించే విధంగా ఎమ్‌పిడివో, ఎమ్‌పిటిసి మండలపరిషత్ అధ్యక్షుల, ఉపాధ్యాయులు అధికారాలను గూర్చి వివరంగా తయారు చేసి అన్ని కోణాలను నిశితంగా వివరించాలని వి. రంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో విస్తరణ కేంద్రాల (ఈటిసి) నుండి ఐదుమంది సభ్యుల చొప్పున 30 మంది వివిధ విభాగాల అధికారులు, ఎన్.జి.ఓలు. తదితరులు ఈ ట్రెయినింగ్ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ మెటీరియల్‌ను తయారు చేస్తారు.

ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టరుగా సి.డి.పి.ఎ. ఫ్యాకల్టీ డా. ఆంజనేయులు వ్యవహరించారు.

*- సి.ఎం.పి.*

ఈ సంస్థ రైతులు సేకరించిన పాల నుంచి పాలపొడి పాల ఉత్పత్తులను తయారు చేసి అమ్మకాలను సాగిస్తుంది. పాడి పరిశ్రమ రంగంలో ప్రవేటు రంగంలో డైరీలు, నెస్లీ, బ్రిటానియాలు బాగా వృద్ధి చెందాయి. వ్యవసాయ వాణిజ్యానికి రుణాలిచ్చే ప్రపంచంలో అతి పెద్ద కంపెనీ రాబో బ్యాంకు మనదేశంలో అగ్రికల్చర్ బిజినెస్ ఫండ్ కంపెనీ మహారాష్ట్రలో 2012లో ప్రభాత్ డైరీకి 1.85 కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టింది.

2013 లో రాబో బ్యాంకు 1.2 కోట్ల డాలర్లు ప్రభాత్ డైరీకి పెట్టుబడుల ను యిచ్చింది. బహుళ జాతి కంపెనీలు తమ దేశాల నుండి పాల పొడి దిగుమతి చేసుకొంటాయి. వీటికి అక్కడ ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తాయి.

మనదేశంలో కూడా పాడిపరిశ్రమ రంగంలో బ్యాంకులు, ప్రైవేటు ఫైనాన్స్ వారు కూడా విరివిగా అప్పులు సమకూరుస్తున్నాయి. విదేశీయ కంపెనీల రాకతో మనదేశ ఉపాధి రంగాన్ని కృంగదీయకూడదు. కనుక రైతు సహకార సంఘాలు అప్రమత్తంగా ఉంటూ తమ ఉపాధి స్థితిని బహుళ జాతి కంపెనీలు తగ్గించకుండా చూచుకోవాలి. జీవనోపాధిని మరింత పెంచుకొనేందుకు స్థానికులు అప్రమత్తంగా ఉండాలి.

చిన్న ఫైనాన్స్ సంస్థలు పాడి పరిశ్రమలో పెట్టుబడులు పెట్టి లాభాలు పొందుతున్నాయి. కనుక దేశీయ బ్యాంకులు, పాల ఉత్పత్తి దారులు, సహకార సంఘాలు ట్రెండ్స్‌ను దృష్టిలో ఉంచుకొని ముందుకు పోవాలి.

ఏది ఏమైనా పాల ఉత్పత్తి రంగంలో భారతదేశం మరిన్ని ఉత్పత్తుల ను పెంచుకొని ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని పెంపొందించుకొనవల సిన అవసరం ఎంతో ఉంది. ఒకసారి ఉన్నత స్థాయిని పొంది దానిని నిలబెట్టుకొనేందుకు కృషి చేసి ఎదగాలి. కాని దానిని దిగజార్చుకొనకూడదు. పాల ఉత్పత్తులకు ఎగుమతి సౌకర్యాలు మెండుగా ఉన్నాయి కనుక రైతులు ఈ అవకాశాలను ఉపయోగించుకొని తమ ఆర్థిక స్థితిని పెంచుకోవాలని ఆశిస్తున్నాం.

*– డాక్టర్ కె. ఆసయ్య, సి.ఎం.పి*

ఏ దేశంలో స్త్రీ గౌరవించబడుతుందో ఆ దేశం అన్ని రంగాలలో ముందుంటుందని ఉవాచ. భారతదేశంలో కూడా మహిళలకు తగిన స్థానాన్ని మన పురాతనకాలం నుండి కల్పిస్తున్నారు. మహిళలే దేశ నిర్మాణానికి పునాదులు. భద్రతను కల్పిస్తూ ఈ దేశాన్ని ముందుకు నెట్ట కలుగుతున్నారని చెప్పవచ్చు.

నాడు నేడు రేపు కూడా మహిళ అన్ని రంగాలలో సమాన స్థానంలో ఉందో స్థానిక పాలనలనో 73,74వ రాజ్యాంగ సవరణలు మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో 50% మహిళలకు రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. నేడు ప్రతి రంగంలో మహిళలకు భాగస్వామ్యం కల్పించబడుతుంది. ఒక్క గ్రామీణ స్వపరి




# మహిళలకు సగ భాగం అందేలా చూడాలి

పాలనలోనే కాకుండా శాసనసభ, లోక్‌సభ, విదేశాంగశాఖ, అంబే సడర్లగా దౌత్య సమాచారశాఖ, సాంకేతిక రంగాలలో పురుషులతో పాటు మహిళలు అధికారంలో భాగం పంచుకొంటున్నారు.

ఈ నేపథ్యంలో మహిళల్లో ముఖ్యంగా గ్రామీణ మహిళలలోను, గిరిజన మహిళలలోను అక్షరాస్యత శాతం తక్కువగా ఉంది. పాఠశాలల నుండి మధ్యలో చదువు మానుకొనే వాళ్ళు ఎక్కువగా ఉన్నారు. అందుకు వారి ఆర్థిక, ఆరోగ్య స్థితిని కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామీణ మహిళలు అనారోగ్యస్థితిలో పడకుండా పరిరక్షణ చర్యలు వైద్య సదుపాయాలను అందుబాటులోకి తేవాలి. అదేవిధంగా పనులకు వేతనం చెల్లించేప్పుడు మహిళలకు కూడా, పురుషులతో పాటు సమాన వేతనాలను పొందేలా చూడాలి. ఈ తారతమ్యం వలన మహిళలు ఎంతో నష్టపోతున్నారు. కనుక మహిళలకు కూడా పురుషులతో పాటు ఒకే పనికి ఒకే వేతనం అందజేయవలసి ఉంది.

భారతీయ కుటుంబ వ్యవస్థలో మహిళలకు ఎంతో ఉన్నత స్థానం ఉంది. కాని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు తక్కువ కనుక ఆ స్వేచ్ఛ, సమానత్వం ఐక్యరాజ్యసమితి నినాదం ప్రకారం 'మహిళలకు సంపదలో



సగభాగం' అందేలా చూడాలి. ఈ విషయంలో మనం అన్ని దేశాల కంటే ముందున్నామని నిరూపించుకోవాలి. కుటుంబంలో మహిళల స్థానానికి వెలకట్టడంలేదు. వెలకడితే మహిళలే ఎక్కువ ఆదాయం పొందేవారవుతారు.

మహిళలు నేడు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా దూసుకు పోతున్నారు. ముఖ్యంగా మనదేశ బ్యాంకింగ్ రంగంలో చాలామంది మహిళా సి.ఇ.ఓలు గా ఎదిగారు. గ్రామీణాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం వెలకట్టలేనిది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పాడిపరి శ్రమ, కోళ్ళపెంపకం, వ్యవసాయ పనులలో మహిళలే ఎక్కువగా శ్రద్ధ తీసుకొని నడిపిస్తున్నారు. స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకొని పిల్లలను చదివించి ప్రయోజకులుగా చేసేందుకు చాలా కష్టపడతారు. పురుషులతో సమానంగా పనులు చేస్తున్న మహిళలను గుర్తించి బహుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు నడపటంలో ప్రాముఖ్యత పొందారు. ముఖ్యంగా రైతు బజారుకి సరకులు తెచ్చి అమ్మడం. పెట్టివెండర్స్‌గా మార్కెటులో గ్రామాల నుండే మహిళలు అధికంగా పాల్గొంటున్నారు. అదే పట్టణాలలో మార్కెటుకు మహిళలను ముడిపెట్టి ఉత్పత్తుల వద్ద నుండి అమ్మకాలు పెంచేవరకూ ప్రకటనలలో మహిళలే పాల్గొంటున్నారు. అంటే మహిళలు లేని రంగం మన ఆర్థిక రంగంలో లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతి మార్కెట్టులో అమ్మకానికి పెట్టే సరుకుల ప్రకటన కొరకు మహిళలనే ఉపయోగిస్తారు.

సబ్బు మొదలుకొని ఆకాశంలో ప్రయాణించే విమానరంగం వరకు మహిళలు ఏదో ఒక రూపంలో పాల్గొంటున్నారు. భారతదేశంలో తల్లిగా పిల్లల పెంపకంలో ఆమె కష్టం వర్ణించలేనిది. ఉన్నత వ్యక్తి వెనుక మహిళ జన్మనిచ్చిన వద్ద నుండి అతడ్ని సాకి ఉన్నత స్థితి తెచ్చేందుకు మహిళ చూపిన కృషి వెలకట్టలేనిది . అందుకు అమ్మ సృష్టికి ప్రతిరూపం ఆమె అవగాహన పురోభివృద్ధికి మార్గనిర్దేశనం చేస్తుంది. ◆

# తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూధనాచారి

వ్యక్తి యొక్క ప్రజా జీవితంలో నడివడికే పదవులను తెచ్చి పెడుతుంది. మనం పుట్టిన ఊరును గుర్తుంచుకొని మన ప్రజా జీవితంలో నడిస్తే అదే మనలను అందలం ఎక్కిస్తుంది ఏదో చేస్తే పదవులు వస్తాయి అని చేస్తే నిరాశ ఎదురవుతుంది. మనం మన విద్యుక్తధర్మాన్ని మన కుటుంబంతో పాటు సంఘంలో నడిస్తే అందున ప్రజలకు కొంతైన చేస్తే తప్పకుండా మనలను అందలం ఎక్కిస్తుంది. ఆ కోవకు చెందిన నాయకులు మనకు అప్పుడప్పుడు తారసపడుతుంటారు. వారిలో తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకరు పదవిని చేపట్టిన మధుసూధనాచారి ఒకరు.

### విద్య



ఎం.ఎ అర్థశాస్త్రం, పర్సనల్ మేనేజ్‌మెంటు కోర్సు చేశారు. డిగ్రీ, పి.జి ప్రొఫెసర్ జయశంకర్ సిరికొండ గారి వద్ద శిష్యరికం చేశారు.

ఆయన తల్లిదండ్రులు వెంకట నర్సయ్య-బాయమ్మ. ముగ్గురు తమ్ముళ్ళు, నలుగురు చెల్లెళ్ళు. వారందరిని వారి నాన్న ఎంతో క్రమశిక్షణగా పెంచారు. మధ్య తరగతి కుటుంబం స్వర్ణకార వృత్తిచేసి పెంచారు. నీతిని నిజాయితితో జీవించడానికి కావలసినవి సమకూర్చారు.

వారి నాన్న గారి వ్యక్తిత్వం తన మీద బాగా పనిచేసిందంటారు. రాజకీయాల్లో అతి తక్కువ మందికి మంచి అవకాశాలు దొరుకుతాయి. తెలుగుదేశం స్థాపకుడు శ్రీ ఎన్.టి.రామరావు మధుసూధనాచారికి 1983లో అవకాశం యిచ్చారు. 1984-93 వరకు ఎం.ఎల్.ఏ అవకాశం రాలేదు ఎందుకంటే బిజెపి -టిడిపి పొత్తు వలన బిజెపికి సీటు దక్కింది. 1994 లో ఎన్నికలకు ముందే ఎన్టీఆర్ 15 మందికి ఎం.ఎల్.ఏ టిక్కెట్లు ప్రకటించారు. అందులో మధుసూధనాచారి ఒకరు.

1994 లో గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. 1985 నుండి తెలుగుదేశం అధ్యక్షులు ఎన్.టి. రామారావు గారు వీరిని ఒక నిర్దిష్టమైన లక్ష్యం, స్పష్టమైన అవగాహనతో పార్టీలో చేర్చుకొన్నారు.

1985, 1989లో ఎం.ఎల్.ఎ అవకాశం వచ్చింది. కాని బిజెపి పార్టీ పొత్తుతో వారికి కేటాయించబడింది, కె.సి. ఆర్ తెలంగాణ ఉద్యమంలో పనిచేశారు. ఎన్టీఆర్‌కు, కె.సి.ఆర్‌కు పోలిక ఇద్దరు పార్టీలను పెట్టి ముఖ్యమంత్రులు అయ్యారు.

సి. మధుసూధనాచారి టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా టి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధిగా పనిచేశారు. అంతకుముందు టిడిపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా, టిడిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

రాజకీయాలలో సి. మధుసూదనచారికి ఎన్నో అవకాశాలు తమంతట వచ్చి తలుపు తట్టాయి. వ్యక్తిత్వం, నిబద్ధతను పాటించి జీవితంలో నడిచారు. కృషి చేస్తే అదృష్టం తోడౌతుంది. ఆ అవకాశాలను రాజకీయంగా ఎదిగేందుకు ఉపయోగించి కష్టించి పనిచేశారు.

రాజకీయంగా టిడిపి అధ్యక్షుడు ఎన్.టి. ఆర్ ప్రభావం బాగా ఉంది. టిఆర్ఎస్ అధ్యక్షుని ఆలోచనలతో ప్రభావితం అయ్యానని మధుసూదనచారి చెప్పుకున్నారు. ఆ అదృష్టం స్పీకరు రూపంలో వచ్చింది. తెలంగాణ సాధించడం ఒక సంతోషం అయితే తొలి శాసనసభకు స్పీకరు అవ్వడం చరిత్ర. పోరాడి తెచ్చుకొన్న తెలంగాణ అభివృద్ధి చెందాలంటే శాసనసభలో మంచి చట్టాలు రూపుదిద్దుకొనాలి. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.

కవిత్వం వ్రాయడం స్పీకరు మధుసూధనచారి గార్కి సహజం. అలా ఏదైనా సమస్య ఎదురైనపుడు దాని ఒక్క కవిత్వంగా వ్రాస్తానని చెప్పుకొంటారు.

ఇరువది సంవత్సరాల రాజకీయాల అనుభవం తెలంగాణ రాష్ట్రంకు తొలి స్పీకరుగా చేసింది. చిన్నపల్లెటూరు నుండి హైదరాబాద్‌లోని అసెంబ్లీ వరకు సాగిన ప్రయాణంలో ఎన్నో కష్టనష్టాలు ఒడుదుడుకులను ఎదుర్కొని ఎదిగిన మనిషి మన తెలంగాణ తొలి స్పీకరు మధుసూధనచారి.

ఆయన సూటిగా పోయేతత్వం శాసనసభకు హుందాతనంను ఆశించవచ్చును. ఒక ఆశయంతో రాజకీయాలలో నడిస్తే తప్పక ఉన్నత స్థాయికి చేరుకొంటారని మధుసూదనచారి గారి ప్రయాణం ఒకటిగా చెప్పవచ్చు. నూతన రాష్ట్రం తెలంగాణకు ఆయన నిబద్ధత ఒక మంచి మార్గంను శాసనాలు చేయడంలో ఉపయోగపడుతుందని ఆశించవచ్చు.

*- సి.ఎం.పి.*

# పార్లమెంటు సభ్యుల గ్రామదత్తత పథకం



పార్లమెంట్ సభ్యుల గ్రామదత్తత పథకం పేరిట ఒక సమగ్ర కార్యాచరణ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోది ఇటీవల ప్రకటించారు. సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (ఎస్ఎజివై) ప్రకారం ప్రతి పార్లమెంటు సభ్యుడు మూడు వేల నుండి ఐదువేల జనాభా ఉన్న ఒక గ్రామాన్ని గుర్తించి దానిని 2016 నాటికి సమగ్రంగా అభివృద్ధి చేయాలి. అదే కొండ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలయితే జనాభా వేయి నుండి మూడు వేలు మధ్య ఉంటే చాలు.

అదేవిధంగా ప్రతి సభ్యుడూ 2019 నాటికి మరో రెండు గ్రామాలను అభివృద్ధి చేయాలి. ఇదేదో డబ్బులతో నడిచే పథకంగా కాక, ప్రజల స్పందన, ప్రాతినిధ్యంతో అమలు చేయాల్సిన పథకం. లోక్‌సభ, రాజ్యసభ కలిసి మొత్తం 800ల మంది సభ్యులు ఉన్నారు. వీరందరూ మూడేళ్ళలో 2500 గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాలూ కూడా తమ చట్టసభల ప్రతినిధులతోనే ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తే ఈ సంఖ్య ఆరువేల నుండి ఏడు వేల వరకు ఉంటుంది.

ఈ పథకం ప్రకారం పార్లమెంటు సభ్యుడు రూపొందించే కార్యక్రమంలో తమ నియోజక అభివృద్ధి నిధులతో అంటే ఐదుకోట్ల రూపాయల కేటాయింపుతో ఇతరత్రా గ్రామాలకు అందే నిధులు, రాయితీలలోని లోటును పూరించాలి. అంతేకాక కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా డ్రైనేజి, మురుగునీటి పారుదల వంటి వాటికి అదనపు నిధులు సేకరించగలగాలి. ఈ పథకం స్థూలంగా వ్యక్తిగత మానవీయ, ఆర్థిక సామాజిక అనే నాలుగు మూల స్థంబాలపై ఆధారపడి ఉంటుంది. వీటిలో వ్యక్తిగత అంటే పారిశుద్ధ్యం, సాంస్కృతిక వారసత్వం, అలవాట్లు, ఆలోచనల తీరులో మార్పు అనే అంశాలు ఉంటాయి. అలాగే మానవీయ విభాగంలో విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, సామాజిక భద్రత అంశాలు ఇమిడి ఉంటాయి.

ఆర్థిక విభాగంలో జీవనోపాధి, నైపుణ్యాలు, ఆర్థిక సమ్మిళిత, ప్రాథమిక సౌకర్యాలు, సేవలు ఉంటాయి. అలాగే సామాజిక విభాగంలో స్వచ్ఛంద సేవ, సామాజిక విలువలు నైతికత సామాజిక న్యాయం, సమర్థపాలన వంటి అంశాలు ఉంటాయి. వీటితోపాటు పర్యావరణ పరిరక్షణ సామాజిక భద్రత వంటి అంశాలను కూడా ఈ పథకంలో భాగంగా చేపడతారు.



మానవాభివృద్ధి విభాగంలో కనీస ఆరోగ్య సౌకర్యాలను అందరికీ అందుబాటులోకి తేవడం అంటే ఆరోగ్య కార్డులు, వైద్య పరీక్షలు, సంపూర్ణ టీకీకరణ, లింగనిష్పత్తినతి సమంగా ఉంచడం, నూరు శాతం ఆసుపత్రి ప్రసవాలు, అందరికీ పౌష్టిక స్థాయిని పెంచడం, అంగవైకల్యంతో ఉన్నవారి ప్రత్యేక అవసరాలపై శ్రద్ధ వహించడం వంటివి ప్రాధాన్యాంశాలు.

పదవ తరగతి వరకు కనీస విద్యావకాశాలు అందరికీ సమంగా అందటం. సమాచార సాంకేతిక పరిజ్ఞాన సహకారంతో అన్ని పాఠశాలలనూ స్మార్ట్ పాఠశాలలుగా మార్చడం, వయోజన విద్య, ఈ-లిటరసీ, గ్రామాలలో గ్రంథాలయాలు వంటివి కూడా మానవీయ అభివృద్ధి విభాగంలో ప్రధానాంశాలుగా ఉంటాయి.

ఇక సామాజిక అభివృద్ధి విషయానికి వస్తే గ్రామంలో పెద్దలను గౌరవించడం, మహిళలను స్థానిక అవసరాల పట్ల చురుకుగా ఉంచడం, స్వాతంత్ర్య సమరయోధులు, దేశంకోసం అమరులైన

# నెల్లూరు జిల్లాలోని పుట్టంరాజు కండ్రిగను ఎం.పి సచిన్ తండూల్కర్ దత్తత

పుట్టంరాజు కండ్రిగ గ్రామ విస్తీర్ణం మొత్తం 2.5 ఎకరాలు. మొత్తం గ్రామంలో 16 ఎకరాలు సాగులో ఉంది. ఇందుకు సాగుకు 7 ఎకరాల చెరువు ఉంది. గ్రామంలో 110 కుటుంబాలున్నాయి వీరిలో 20ఎస్.సి కుటుంబాలు, 16 ఎస్.టి. కుటుంబాలు జనాభా మొత్తం 560 మంది, వీరిలో 245 మంది ఓటర్లు. చదువుకున్నవారు చాలా తక్కువ. పాఠశాలలో 45 మంది ఉన్నారు. ఉన్నత పాఠశాల చదువుకు 8 కి.మీ. దూరం వెళ్ళాలి.

ఈ గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ రేఖారాణి, ఐఎఎస్ చొరవతో సచిన్ తండూల్కర్ ఎంపిక చేయడం అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది. కలెక్టర్ శ్రీకాంత్, ఐఎఎస్ ఈ గ్రామాన్ని ఎం.పి. నిధులతో అభివృద్ధి పరచాలని సచిన్ తండూల్కర్‌ను ఒప్పించారు. సచిన్ 4 కోట్ల రూపాయలు హెచ్చించేందుకు అంగీకరించి ఈ గ్రామాన్ని 15 నవంబర్ 2014న సందర్శించారు. ప్రధానమంత్రి సన్సద్ గ్రామీణ యోజన క్రింద కండ్రిక గ్రామాన్ని అభివృద్ధి చేయటానికి నిర్ణయించటం ఎంతో సంతోషదాయకం.

ఈ గ్రామం నెల్లూరు జిల్లా గూడూరు నియోజక వర్గం ఎం.ఎల్.ఏ. (వై.ఎస్.ఆర్‌సిపి) పాశం సునీల్‌కుమార్ నియోజకవర్గంలో ఉంది.

*- సి.ఎం.పి.*

వారిని సత్కరించుకోవడం, సమాజాన్ని హింస, నేరాల నుండి విముక్తి చేసే యత్నాలు అంటే గ్రామ శాంతీ, సంఘాల స్థాపన, ప్రజలకు ముఖ్యంగా యువతరానికి అవగాహన పెంచడం, గ్రామాల్లో క్రీడలు, ఉత్సవాలు, సంబరాలను ప్రోత్సహించడర, ప్రతి గ్రామానికి ఒక గ్రామ గీతాన్ని రూపొందించి ప్రచారం చేయడం, గ్రామదినోత్సవాన్ని నిర్వహించడం. ఇంతవరకు సామాజీకీకరణ చెందని వర్గాలను కలుపుకుపోయే కార్యక్రమాలు వంటి వాటిని చెప్పవచ్చు.

ఆర్థిక అభివృద్ధిలో వ్యవసాయం సంబంధిత వృత్తులు ఇతర జీవనోపాధి మార్గాలను ప్రోత్సహించడం - అంటే పాడి, ఆధునిక విధానంలో ఫల పుష్ప పెంపకం, భూసాంద్రత సమీక్షలు, శ్రీ వరిసాగు వంటి కార్యక్రమాలకు ప్రోత్సాహం, విత్తన బ్యాంకుల నిర్వహణ, కలప కాక మిగతా అటవీ ఉత్పత్తుల సేకరణ, వాటికి అధికరేటు ఇప్పించడం పశుపోషణకు ప్రోత్సాహం, గోబర్ బ్యాంక్, పశువులకు ఆశ్రయాలు, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ సేవా కేంద్రాలు గ్రామీణ పారిశ్రామికీకరణ వంటి అంశాలు ఉంటాయి.

నూర్పిళ్ళ తర్వాతి వ్యవసాయ పనులకు నూతన సాంకేతిక విధానాలు, సూక్ష్మ ఆర్థిక సంస్థలు, ఆహార తయారీ, ఇతర సంప్రదాయ పరిశ్రమలు, యువతకు స్వయం ఉపాధి నైపుణ్యాల పెంపు, ఉపాధికల్పన, గ్రామటూరిజం, ఎకోటూరిజానికి ప్రోత్సాహం వంటి వివిధ కార్యక్రమాలు కుటుంబాలను పేదరికం నుండి విముక్తం చేసే విధంగా మహిళాస్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహం వంటివి ప్రాధాన్యాంశాలు.

పర్యావరణ ప్రోత్సాహంలో భాగంగా పారిశుధ్యానికి ప్రాధాన్యమిస్తూ ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, వాటిని సక్రమంగా వినియోగించుకునేవిధంగా ప్రజలను చైతన్యవంతులను చేయడం, సామాజిక సంస్థలకు చెందిన మరుగుదొడ్ల సక్రమ నిర్వహణ, ఘన, ద్రవ, వ్యర్థాల సక్రమ నిర్వహణ, రోడ్లకు ఇరుపక్కల చెట్టు పెంచడం, వాటర్ షెడ్ మేనేజిమెంట్, సంప్రదాయ జలవనరుల స్వశక్తీకరణ, వాన నీటి నిర్వహణ వంటి అంశాలు భాగంగా ఉంటాయి.

సామాజిక భద్రత అంశంలో పెన్షన్లు, భీమా పథకాలు రాష్ట్రీయ స్వాస్థ్య భీమా యోజన అమలు, అందరికీ పౌరసరఫరాల అందుబాటు, అన్ని కుటుంబాలకూ పక్కాఇళ్ళు, పరిశుభ్రమైన తాగునీరు, అన్ని కాలాలలోనూ మనగలిగే రోడ్లు, అన్ని ఇళ్లకూ విద్యుత్ సౌకర్యం,వీధి దీపాలు ప్రత్యామ్నాయ ఇంధన వనరలు ఏర్పాటు, సామాజిక భవనాలు, క్రీడా ప్రాంగణాలు, శ్మశానాలు, మార్కెట్లు, బ్యాంకులు, ఎటిఎంలు, బ్రాడ్‌బాండ్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలన్నీ ప్రాధాన్యాంశాలుగా పరిగణిస్తారు.

గుడ్‌గవర్నెన్స్ (సమర్థపాలన) సూచికల్లో స్థానిక ప్రజాస్వామిక సంస్థలను పటిష్టపరచడం, నిర్ణీత సమయాలలో గ్రామసభలను సక్రమంగా నిర్వహించడం, అందరికీ ఆధార్ కార్డులు అందచేత, సంవత్సరానికి కనీసం నాలుగు సార్లు గ్రామ సభలు నిర్వహించడం, ప్రతి మూడు నెలలకొకసారి బాలసభలను నిర్వహించడం, సామాజిక కార్యక్రమాలన్నింటికీ సంబంధించిన సమాచారాన్నంతా పారదర్శకం చేయడం, సకాలంలో సమస్యల పరిష్కారం వ్రాతపూర్వకంగా గ్రామ పంచాయితీకి సమర్పించిన అన్ని సమస్యలకు వివాదాలకు వెంటనే రశీదు ఇవ్వడం ప్రతి ఆరు నెలలకు సోషల్‌ఆడిట్ నిర్వహించడం మొదలైన అంశాలు ఉంటాయి.

# దేశపౌరులు



**చొల్లేటి ప్రభాకర్,** ఐ.ఎ.ఎస్.
స్పెషల్ సెక్రటరీ & కమీషనర్
పంచాయతీరాజ్ శాఖ
తెలంగాణ ప్రభుత్వం

దేశపౌరులం
భరతమాత బిడ్డలం
ఐకమత్యమే బలమని
అందరూ ఒక్కటవ్వాలని
కలిసిపోతే గెలుపు మనదేనని
మనమంతా ఆలోచించాలి
భారతావని బంగరు భవిష్యత్తు
బాటలు వెయ్యాలి !
కులాల రాజకీయాలను
వర్గాల నాయకత్వాలను
మతాల ప్రభావాలను
మనమంతా ఉద్యమించి మంటకలపాలి
రాజకీయ చైతన్యాన్ని సృష్టించాలి
ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి
దేశపౌరులు చీకటిని పారద్రోలాలి
వెలుగుబాట నడవాలి
దేశజనావళిని నడిపించాలి
మంచిపాలనను స్థాపించాలి
పేదరికాన్ని నిరుద్యోగాన్ని రూపుమాపాలి
దేశ సౌభాగ్యాన్ని పెంచాలి

## ఎందుకు చింతిస్తున్నావు! ఎందుకు చింతిస్తున్నావు!!

ఏమి లేదని చింతిస్తావు ఏమి లేదని చింతిస్తావా!
అన్నీ ఉండి చింతిస్తున్నావా! కలిమి లేములు,
కావడి కుండలు అని తెలిసి చింతిస్తున్నావా!
ఎందుకు చింతిస్తావు!
సంతోషం సగం బలం అని సంతోషమే స్వర్గమని
నీ దు:ఖమే నీ నరకమని తెలిసి కూడా చింతిస్తున్నావా!
ఎందుకు చింతిస్తావు!
గంజి మెతుకులు లేవని చింతిస్తే కంటి నిద్ర లేదని చింతిస్తే
ఆకలి మంటల ఆవేదనని చింతిస్తే అది మన జీవన విధానం !
పేదవారి కలల ప్రపంచం అని తెలిసినా చింతించడు పేదవాడు
రోజు గడిస్తే చాలనుకుంటాడు.
ధన బలం చూపాలని చింతిస్తున్నావా
మంద బలం చూపాలని చింతిస్తున్నావా
కర్ర పెత్తనం చెలాయించాలని చింతిస్తున్నావా
మానవ హక్కులను, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను
మట్టి కరిపించాలని చింతిస్తున్నావా
ఎందుకు చింతన!
సమసమాజ నిర్మాణానికి లేని చింతన
సమాజ పున: నిర్మాణానికి లేని చింతన అది చింతన కాదు!
అధికార దురహంకారం అన్నింట మిన్న
అని చెప్పే చింతన మాత్రమే, తెలుసుకో! తెలుసుకో!
అది అంతరిస్తుంది సమసమాజం వస్తుంది !
సమసమాజం వస్తుంది.





'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా
తల్లాడ మండలం, పినపాక గ్రామ బి.ఎన్.వి.లు



నిజామాబాద్ జిల్లా జాకారన్ మండలం,
చింతలూర్ గ్రామంలో యాక్సిడెంట్ అయిన
వ్యక్తికి పారితోషికం అందజేస్తున్న
ఆ గ్రామ బి.ఎన్.వి.లు

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల





డ్రైనేజిలో పేరుకుపోయిన పూడికను తీస్తున్న శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం
కింతలి గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



ప్రభుత్వ పథకాల ప్రచారంపై జరిగిన
కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా
మరిపల్లి గ్రామ బి.ఎన్.విలు మరియు
గ్రామస్తులు

Stha_Decpread.indd 2 28/11/14 3:46 PM





'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల మండలం,
సారిపల్లి గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న
పారంగాపూర్ మండలం
పోతారం గ్రామ బి.ఎన్.వి.లు

# అపూర్వ విజయాలు





స్వయం ఉపాధిపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం జిల్లా
రామభద్రాపూర్ మండలం మామిడి వలస గ్రామ బి.ఎన్.వి.లు



'స్వచ్ఛ భారత్'లో భాగంగా రోడ్లకిరువైపులా ఉన్న
చెత్తను శుభ్రం చేస్తున్న కరీంనగర్ జిల్లా బి.ఎన్.వి.లు




'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం -2014' ప్రకారం జూన్ 2న ఆంధ్రప్రదేశ్ ను రెండు రాష్ట్రాలుగా విభజించారు.

రాష్ట్ర విభజన వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని అధిగమించేందుకు గత 3 నెలల పాలనలో పలు చర్యలు తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు పోతున్నాం. ప్రమాణ స్వీకారానికి ముందే 7 ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలుపుతూ కేంద్రం ద్వారా ఆర్డినెన్స్ తెప్పించి పోలవరం ప్రాజెక్టు ఆటంకాలను తొలగించాం.

ప్రమాణస్వీకారం రోజే జూన్ 8న గుంటూరులో ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు 5 సంతకాలు చేశారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళా సంఘాల రుణమాఫీ, బెల్టుషాపుల రద్దు, పెన్షన్ల పెంపు, ఎన్టీఆర్ సుజల, ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్ళకు పెంచడంపై నిర్ణయాలు తీసుకున్నాం.

అక్టోబర్ 2 నుండి ఎన్టీఆర్ క్యాంటిన్లు, ఎన్టీఆర్ సుజల, ఎన్టీఆర్ ఆరోగ్యసేవ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నాం. 24/7 నిరంతరం విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా 7 గంటల నుండి 9 గంటలకు పెంచుతాం.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికోసం 7 మిషన్ల ద్వారా ప్రణాళిక రూపొందించాం. 'ప్రైమరీ సెక్టార్ మిషన్, అర్బన్ డెవలప్‌మెంట్ మిషన్, ఇండస్ట్రీస్ సెక్టార్ మిషన్, సర్వీస్ సెక్టార్ మిషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌మిషన్, నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఐదు గ్రిడ్‌ల ద్వారా ఒక ప్రక్క మంచినీళ్లు, ఒక ప్రక్క కరెంట్, ఒక ప్రక్క గ్యాస్, ఒక ప్రక్క రోడ్లు, ఒక ప్రక్క ఫైబర్ ఆప్టిక్ బ్రాడ్‌బాండ్ కనెక్టివిటీలు పెంచుతాం.

'వాటర్‌గ్రిడ్, పవర్‌గ్రిడ్, గ్యాస్‌గ్రిడ్, రోడ్‌గ్రిడ్, ఫైబర్ ఆప్టిక్ గ్రిడ్‌ల' ద్వారా అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులను పెంపొందిస్తాం. 'పేదరికంపై గెలుపు, పొలం పిలుస్తోంది, బడిపిలుస్తోంది, నీరు-చెట్టు, ఆరోగ్యం -పరిశుభ్రత ఐదు ఉద్యమాలతో నవ్యాంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తాం. మిషన్ అప్రోచ్, ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలోని 13 జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు.

## వివిధ జిల్లాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు

*శ్రీకాకుళం జిల్లా :* అందమైన సముద్రతీరం.. అపారమైన ప్రకృతి వనరులు...విలువైన గ్రానైట్ సంపద, ప్రాచీన దేవాలయాలు, బౌద్ధారామాలు ప్రశాంత జీవనానికి మారుపేరు. 'వంశధార, నాగావళి, మహేంద్ర తనయ, బహుదా' నదుల సాగర సంగమం చూసి తీరాల్సిందే...! శాలిహుండం, కళింగపట్నం, దంతవరపు కోట, మహేంద్రగిరి, సంగమయ్యకొండ, శాంతి సామరస్యాలకు నిలువెత్తు చిహ్నాలు. సూర్యదేవాలయం, శ్రీకూర్మనాధుడి ఆలయం, శ్రీముఖ లింగేశ్వర, మధుకేశ్వర దేవాలయాలు... శిల్ప కళావైభవానికి తార్కాణాలు. విదేశీ పక్షుల నెలవు. తేలినీలాపురం, తేలుకుంచి... చూస్తే కన్నులపండుగ! కళింగపట్నం, బారువ ప్రాచీన కాలంలోనే ప్రసిద్ధ ఓడరేవులుగా ప్రసిద్ధిగాంచాయి.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గతంలో ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేశారు. అయితే గత పదేళ్ళ కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైంది. వంశధార, నాగావళి, నీటి వనరులు ఉన్నా వ్యవసాయానికి నీరు ఇవ్వలేకపోయారు. జలయజ్ఞం పేరుతో రూ. 95 వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ప్రాజెక్టుకు నీరు ఇవ్వలేకపోయారు.

అన్ని వనరులు ఉన్న శ్రీకాకుళం జిల్లాను ఒక ఛాలెంజ్‌గా తీసుకొని కొత్త పారిశ్రామిక నగరంగా అభివృద్ధి చేస్తాం. భావనపాడు పోర్ట్, కళింగపట్నం పోర్టు, పైడిభీమవరం ఇండస్ట్రియల్ నోడ్, శ్రీకాకుళం స్మార్ట్‌సిటీ, ఫుడ్‌పార్క్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లను నెలకొల్పుతాం. వంశధార, నాగావళి ద్వారా శ్రీకాకుళం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. బారువ బీచ్ తెలినీలాపురం పక్షుల సంరక్షణ కేంద్రం, బౌద్ధ చారిత్రక కట్టడాలు, శ్రీకూర్మం మరియు అరసవెల్లి దేవాలయాలను కవర్ చేస్తూ పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చేస్తాం. ఓపెన్ యూనివర్శిటీ, ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్‌వేర్ పార్కును నెలకొల్పుతాం.

*విజయనగరం జిల్లా:* గజపతిరాజులు, బొబ్బిలి రాజుల శౌర్యపరాక్రమాలకు ప్రసిద్ధి. దేశభక్తికి మారుపేరు. సంగీత, సాహిత్య రంగాలకు వేదిక, కల్చరల్ క్యాపిటల్, దేశం గర్వించే కళాకారులను అందించిన గడ్డ. విజయనగర రాజులు సాధించిన ఐదు విజయాలకు చిహ్నంగా విజయనామ సంవత్సరం, విజయదశమి నాడు శంకుస్థాపన చేశారు కాబట్టి, ఈ పట్టణానికి విజయనగరం అనే పేరు వచ్చింది. కీ॥శే॥ పీవీజీ రాజు విద్యా, సాంస్కృతిక రంగాలకు ఎనలేని సేవలు అందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధికి విశేష కృషి జరిగింది. గత పదేళ్ళలో నిర్లక్ష్యానికి గురైంది.

పేదరికం ఎక్కువగా ఉన్న విజయనగరం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాం. విశాఖపట్నం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ వస్తే ఈ జిల్లా వైపే ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాం. పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి చేస్తాం. తోటపల్లి రిజర్వాయర్‌ను ఒక ఏడాది లోపు పూర్తిచేసి నీరు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. మెగా అగ్రికల్చర్ ఫుడ్‌పార్క్,గిరిజన విశ్వ విద్యాలయం, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ పార్క్ నెలకొల్పుతాం. విజయనగరంను స్మార్ట్‌సిటీ చేస్తాం. జిల్లాలో పోర్టును అభివృద్ధి చేస్తాం మ్యూజిక్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తాం. మెడికల్ కాలేజీ నెలకొల్పుతాం.

*విశాఖపట్టణం :* కళింగాంధ్ర ముఖద్వారం. వైశాఖేశ్వరుని ఆలయం చుట్టూ విస్తరించిన నగరం. ఇషహక్ దర్గా ఉన్న ప్రాంతం.

కాబట్టి విశాఖపట్టణంగా పేరు. ఒకప్పటి చిన్న 'బెస్త గ్రామం' నేడు ఆంధ్రప్రదేశ్‌కే ఆర్థిక రాజధానిగా మారింది. సముద్రతీరం పచ్చని పల్లెలు, ఎర్రమట్టి లోయలు, ప్రకృతి రమణీయతకు పేరొందిన ప్రాంతం. శారద, వరహా, తాండవ, నదులు, రైవాడ, పెద్దేరు, కోనాం, మేఘాద్రిగడ్డ, గంభీరం గడ్డ జలశయాలు, సుందరమైన అరకు ప్రాంతం, బొర్రా గుహలు పర్యాటక ప్రాధాన్య ప్రాంతం. తెలుగు చలనచిత్ర పరిశ్రమ (టాలీవుడ్) కు కేంద్రం వైజాగ్. బాక్సైట్, ఫాస్పైట్, క్వార్జ్, యురేనియం, థోరియం, రూబీ మైకా, రంగురాళ్ళకు ప్రసిద్ధి.

భారతదేశానికే ఆర్థిక రాజధాని కాగల సత్తా ఉన్న జిల్లా విశాఖపట్నం. మెగా సిటీగా విశాఖను చేస్తాం, భోగాపురం లేదా నక్కపల్లిలో అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. రాష్ట్రానికి బిట్స్ మంజూరైతే విశాఖ నగరానికే ఇస్తాం. సినీ పరిశ్రమకు విశాఖను కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే మహేంద్ర, విప్రో తదితర సంస్థలు విశాఖలో నెలకొల్పేందుకు ముందుకు వచ్చాయి. వీటి ద్వారా 7 వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చేస్తాం. మెట్రో రైల్‌ను పూర్తిచేస్తాం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్‌లను నెలకొల్పుతాం. మెగా ఐటీ హబ్‌గా విశాఖను చేస్తాం. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కేంద్రం ఇన్నోవేషన్ మరియు ఇన్‌క్యుబేసన్ హబ్, ఫుడ్‌పార్క్, ఎగ్జిబిషన్ మరియు కన్వెన్షన్ సెంటర్లను స్థాపిస్తాం. గంగవరం ఎల్ఎన్‌జి టెర్మినల్ నెలకొల్పడానికి సిద్ధంగా ఉన్నాం. రైల్వే జోన్‌ను తీసుకొస్తాం. ఏటికొప్పాకను ఒక చేతివృత్తుల గ్రామంగా తయారుచేసి టూరిజం స్పాట్ చేస్తాం.

*తూర్పుగోదావరి జిల్లా:* దేశానికే ధాన్యగర్భ... ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా పేరొందింది. అభ్యుదయ రైతులున్న జిల్లా అటు వ్యవసాయం ఇటు పర్యాటకం.. రాష్ట్ర రాజకీయాన్ని శాసించే జిల్లా ఇది.. ఆర్థిక, సామాజిక, విద్యా, సాంస్కృతిక కేంద్రం 'తూర్పు వికాసానికి సంకేతం 'తూర్పు' ఎప్పుడూ మార్పును సూచిస్తుంది... రాష్ట్రంలో మార్పు ఇక్కడి నుండే ప్రారంభం అవుతుంది. కోనసీమ అందాలకు నెలవు. ప్రకృతి వనరులు, చమురు, సహజ వాయు నిక్షేపాలు, సువిశాల తీరప్రాంతం సారవంతమైన పంట భూములు, పుష్కలమైన నీటి వనరులకు ప్రసిద్ధి. అన్నవరం ద్రాక్షారామం తదితర సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు ప్రసిద్ధి.

గోదావరి జిల్లాలకు తెలుగుదేశం పార్టీ రుణపడి ఉంది. ఎంతో అభిమానం, నమ్మకం చూపించారు. బీసీలకు నష్టం లేకుండా కాపులను కూడా బీసీ జాబితాలో చేర్చడానికి మంత్రివర్గం నిర్ణయించింది. తూర్పుగోదావరి జిల్లాలో పెట్రోలియం యూనివర్సిటీ, పోర్టు, ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్‌వేర్ పార్క స్థాపిస్తాం. వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లోకి కాకినాడను తెస్తాం. పెట్రోలియం కారిడార్, తెలుగు యూనివర్సిటీలను నెలకొల్పుతున్నాం. అందాలసీమ కోనసీమను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. కొబ్బరిపీచు ఆధారిత పారిశ్రామిక కాంప్లెక్స్ నెలకొల్పుతాం. స్మార్ట్ సిటీలుగా కాకినాడ మరియు రాజమండ్రిని చేస్తాం. ఫుడ్‌పార్క్‌ను ఏర్పాటు చేస్తాం. భూ ఉపరితల జలమార్గాలను అభివృద్ధి చేస్తాం. కాకినాడలో ఎల్‌యన్‌జి టర్మినల్, తునిలో ప్రతిపాదిత నౌకా నిర్మాణం కేంద్రం నెలకొల్పుతాం. ఆక్వా కల్చర్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతాం. రాజమండ్రిలో ఐటీహబ్‌ను స్థాపిస్తాం.

*పశ్చిమ గోదావరి జిల్లా :* అటు వ్యవసాయం, ఇటు పారిశ్రామికంగా ముందంజలో ఉన్న జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు ధాన్యాగారం, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్, హార్టీకల్చర్. ఒక గొప్ప కల్చర్ ఉన్న జిల్లా పశ్చిమగోదావరి జిల్లా ఒక ప్రయోగశాల ప్రతి రైతు ఒక శాస్త్రవేత్త, సరికొత్త ఆవిష్కరణలకు పెట్టింది పేరు. నిరంతర శ్రమ, పరిశోధన, అన్వేషణ అభ్యుదయం రైతులు, పారిశ్రామిక వేత్తలు, శాస్త్రవేత్తలు, కళాకారులకు పుట్టినిల్లు, వ్యవసాయంలో, పండ్ల తోటల్లో, మత్స్య, రొయ్యల పరిశ్రమల్లో నిరంతర పరిశోధన చేస్తారు. మార్టేరులో వరి పరిశోధనా కేంద్రం, పెద్దవేగిలో ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రం, కొవ్వూరులో అరటి పరిశోధనా కేంద్రం, ఉండిలో కృషి విజ్ఞాన కేంద్రం... అన్నీ ఇక్కడే ఉన్నాయి. ప్రకృతి అందాలకు నెలవు. టూరిజంకు, సినిమా షూటింగ్‌లకు ప్రసిద్ధి గాంచిన ప్రాంతం.

పశ్చిమగోదావరి జిల్లాలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్స్ లాంటివి నెలకొల్పుతాం. నరసాపురంలో ఒక పోర్ట్ వస్తుంది. తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం వస్తుంది. సిరామిక్ పరిశ్రమ, ఆయిల్ ఫామ్ పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యాటక కేంద్రంగా కొల్లేరు సరస్సును అభివృద్ధి చేస్తాం. జల మార్గాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాం. చింతలపూడి ప్రాంతంలో బొగ్గునిక్షేపాలు బైట పడడం సంతోషకరం. దానిని వెలికితీస్తాం. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తాం. కొబ్బరిపీచు ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుతాం. మెట్ట ప్రాంతాలలో 100% డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తాం. ఆక్వా కల్చర్ మరియు ప్రాసెసింగ్ యూనిట్‌లను అభివృద్ధి చేస్తాం.

*కృష్ణా జిల్లా :* కృష్ణానది పరవళ్లు, భవానీద్వీపం, మంగినపూడి బీచ్, కొండపల్లి కోట, బౌద్ధారామాలు, హంసలదీవి సాగరసంగమం... కన్నుల పండుగగా ఉంటాయి. విజయవాడ కనకదుర్గ దేవాలయం, గుణదల మేరీమాత చర్చి, శ్రీకాకుళం ఆంధ్రమహావిష్ణు ఆలయం, వేదాద్రి నరసింహ ఆలయం, ముక్త్యేశ్వరస్వామి ఆలయం, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం... ఆధ్యాత్మిక దైవభక్తికి మారుపేరు ఈ ప్రాంతం. అటు కృష్ణానది, ఇటు మున్నేరు, తమ్మిలేరు, బుడమేరు వాగులు జిల్లాను సుసంపన్నం చేశాయి. కొల్లేరు సరస్సు ప్రపంచ ప్రఖ్యాత చిత్తడి నేల (వెట్ ల్యాండ్) రైతులకు, మత్స్యకారులకు జీవనాధారం. దేశభక్తుల పుట్టినిల్లు కృష్ణాజిల్లా.

గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో విస్తరిస్తాం. మచిలీపట్నం పోర్టును అభివృద్ధి పరుస్తాం. ఆయిల్ రిఫైనరీ మరియు క్రాకర్ యూనిట్ వస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది. వీజీటీయం మెట్రో రైలుపూర్తి చేస్తాం. ఆటోమొబైల్ మరియు లాజిస్టిక్స్ హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దుతాం. ఫుడ్ పార్క్ స్థాపిస్తాం. విజయవాడను మెగాసిటీ మరియు స్మార్ట్‌సిటీ చేస్తాం ఆక్వా కల్చర్ మరియు ప్రాసెసింగా యూనిట్ ఏర్పాటు చేస్తాం. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌ను విస్తరింపజేస్తాం. టెక్స్‌టైల్స్ పార్క్ పెడతాం. భవానీ ఐలాండ్స్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధి చేస్తాం. అవనిగడ్డలో మిస్సైల్ పార్క్ వచ్చేలా చేస్తాం. విజయవాడను ఐటీహబ్‌గా మారుస్తాం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కూచిపూడిలో, కూచిపూడి నృత్య అకాడమీ నెలకొల్పుతాం. నూజీవీడులో మామిడి పరిశోధన సంస్థ పెట్టాల్సిన అవసరం ఉంది.

*గుంటూరు జిల్లా:* రాష్ట్ర రాజకీయాలకే గుండెకాయ. వాణిజ్యం, వ్యవసాయానికి ప్రసిద్ధి... రాజకీయ చైతన్యానికి మారుపేరు... చారిత్రక నేపథ్యం కలిగిన జిల్లా. ఏనాడో బకింగహామ్ కెనాల్ ద్వారా జల రవాణా జరిగింది. జిల్లాకు అత్యంత ప్రాచీనమైన, వైభోవపేతమైన చరిత్ర ఉంది. మౌర్యులు, శాతవాహనులు, పల్లవులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగరం రాజులు పరిపాలించారు. చరిత్ర ప్రసిద్ధి పొందిన 'పల్నాటి యుద్ధం' ఇక్కడే జరిగింది.

బ్రహ్మనాయుడు చాపకూడు సిద్ధాంతం (సహపంక్తి భోజనాల) ద్వారా సమానత్వాన్ని చాటారు. పెదనందిపాడు పన్ను నిరాకరణ ఉద్యమం ఇక్కడే జరిగింది. సారవంతమైన భూములు, పచ్చని పైర్లు, పుష్కల మైన నీటివసతులు ఉన్న ప్రాంతం, వరి, పొగాకు, ప్రత్తి, మిర్చి, పసుపు, పంటల సాగులో ఇక్కడి రైతులు నిష్ణాతులు... ఆధునిక వ్యవసాయ సాగు విధానాలలో అందెవేసిన చేయి... కృష్ణానది, చంద్రవంక, నాగులేరు, గుండ్లకమ్మ వాగులు జిల్లాను సుసంపన్నం చేశాయి.

గుంటూరు జిల్లాలో వీజీటీయం మెట్రో రైలు త్వరితగతిన పూర్తి చేస్తాం. వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థలను నెలకొల్పుతాం. టెక్స్‌టైల్ పార్క్ స్థాపిస్తాం. గుంటూరును స్మార్ట్ సిటీ చేస్తాం. జిల్లాలో ఒక ఫుడ్‌పార్క్ ఏర్పాటు చేస్తాం. స్పైసెస్ పార్క్ కోసం కృషి చేస్తాం. టూరిజం సర్క్యూట్‌గా అమరావతి, నాగార్జునకొండ, కొండవీడు ప్రాంతాలను రూపొందిస్తాం. నాగార్జున సాగర్ థీమ్‌పార్క్ అభివృద్ధి చేస్తాం. నాగార్జునసాగర్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తాం. జిల్లాలో సౌరవిద్యుత్ కేంద్రం నెలకొల్పుతాం.

*ప్రకాశం జిల్లా:* దేశభక్తులకు పుట్టినిల్లు. కాల్చి చంపండని తెల్లదొరల తుపాకులకు గుండెలు చూపిన 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జన్మించిన జిల్లా. 'చీరాల- పేరాల' పన్ను నిరాకరణ ఉద్యమం జరిగింది ఇక్కడే. 'రామదండు' స్వచ్ఛంద సంస్థను దుగ్గిరాల గోపాల కృష్ణయ్య స్థాపించి పేద ప్రజలకు అండగా నిలబడ్డారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టింది ఈ జిల్లాలోనే. పొగాకు పంటకు ఈ జిల్లా ప్రసిద్ధి. గ్రానైట్, పలకరాయి, ఖనిజసంపదకు నెలవు. గత పదేళ్ళలో పారిశ్రామికంగా, వ్యవసాయకంగా జిల్లా అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

ప్రకాశం జిల్లాలో దొనకొండను పారిశ్రామిక నగరంగా అభివృద్ధి చేస్తాం. యూనివర్సిటీ ఆఫ్ మైన్స్ మరియు మినరల్ సైన్సెస్‌ను స్థాపిస్తాం. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగా జోన్ కనిగిరి దగ్గర ఏర్పాటు చేస్తున్నాం. రామాయపట్నం పోర్టు వస్తుంది. ఫుడ్‌పార్క్ వస్తుంది. ఒంగోలులో ఎయిర్‌పోర్టు అభివృద్ధి చేస్తాం. ఏడాదికాలంలో వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి చేస్తాం. స్మార్ట్ సిటీ నెలకొల్పుతాం. ఆక్వా కల్చర్ మరియు ప్రాసెసింగ్ యూనిట్ స్థాపిస్తాం.

*శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా:* చారిత్రకంగా, రాజకీయంగా ప్రసిద్ధిగాంచిన ప్రాంతం. విక్రమసింహ మహావీర, మనుమసిద్ధి మహారాజులు పరిపాలించారు. కవిబ్రహ్మ తిక్కన మనుమసిద్ధి ఆస్థానకవి. మహాభారతం రాసింది ఇక్కడే తెలుగు భాష ఇక్కడే పరవళ్ళు తొక్కింది. భిన్నత్వంలో ఏకత్వం చాటే రొట్టెల పండుగ. బారాషాహిద్ కసుమూరు దర్గా లక్షల్లో భక్తులు తరలివస్తారు. తమిళభాషలో 'నెల్లి' అంటే 'వరి' అని అర్థం. వరిసాగుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం.

అందుకే నెల్లూరు అనే పేరు వచ్చింది. 'నెల్లూరు సన్నాలు' (సన్న బియ్యం) రుచేవేరు. చేపలు- రొయ్యల పెంపకానికి (ఆక్వా కల్చర్) అభ్రకం, పింగాణి, సున్నపురాయి నిక్షేపాలకు ఈ ప్రాంతం ప్రసిద్ధి. పులికాట్ సరస్సు, మైనాడ్‌బీచ్, శ్రీహరికోట అంతరిక్ష పరిశోధనా కేంద్రం, ఉదయగిరి, వెంకటగిరి కోటలు, కృష్ణపట్నం రేవు, సంగం ఆనకట్ట, పెంచలకోన, సోమశిల ప్రాజెక్టు...అన్ని సుందర రమణీయ క్షేత్రాలే.

నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం పోర్టు ఉంది. దుగ్గరాజపట్నం పోర్టు కూడా వస్తుంది. వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బెంగుళూరు, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పారిశ్రామిక వాడలు వస్తాయి. ఆటోమొబైల్ మ్యాన్యుఫాక్చరింగ్ హబ్‌గా జిల్లాను తయారుచేస్తాం. ఎయిర్‌పోర్ట్‌ను సాధించాం. పులికాట్ సరస్సు పర్యాటక కేంద్రంగా గుర్తించాం. కృష్ణ పట్నాన్ని స్మార్ట్ సిటీగా ప్రకటించడం జరిగింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ వస్తుంది. మెరైన్ ఇన్‌స్టిట్యూట్ స్థాపిస్తాం. ఎరువుల

కర్మాగారం అభివృద్ధి చేస్తాం.

***కడప జిల్లా :*** దేవుడి గడపగా' ప్రసిద్ధి చెందిన ప్రాంతం. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సన్నిధికి కడప దేవుడి గడపగా భావిస్తారు. కవి పండితులు, వాగ్గేయకారులు, పుట్టపర్తి నారాయణాచార్యులు, తాళ్ళపాక అన్నమాచార్య ఇక్కడి వారే. మహాకవి పోతన కడప జిల్లా ఒంటిమిట్టలో కూర్చుని భాగవతాన్ని రాశాడని ప్రతీతి. కడప జిల్లా పండ్ల తోటలకు ప్రసిద్ధి. ఖనిజ నిక్షేపాల ఖిల్లా ఇనుప ఖనిజం, సున్నపురాయి, బైరైటీస్, యురేనియం, థోరియం నిక్షేపాలకు నెలవు. ఆధ్యాత్మికంగా పేరొందిన ఈ ప్రాంతానికి ఒక్క కుటుంబం అరాచకాల వల్ల చెడ్డపేరు రావడం బాధాకరం.

కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, సిమెంటు పరిశ్రమలు, ఖనిజాల ఆధారిత పరిశ్రమలు స్థాపిస్తాం. స్మార్ట్ సిటీ చేస్తాం. కడప ఎయిర్‌పోర్టును వాడుకలోకి తీసుకొస్తాం. ఫుడ్‌పార్క్‌ను ఏర్పాటుచేసి అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఉర్దూ యూనివర్శిటీని నెలకొల్పుతాం. సోలార్ పవర్ మరియు విండ్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తాం. జిల్లాలో నెలకొల్పిన కాటిల్ బ్రీడింగ్ సెంటర్ ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నాం. జిల్లాలో గార్మెంట్ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. కడపదర్గా, ఒంటిమిట్ట రామాలయం, ఇతర పుణ్యక్షేత్రాలను కలుపుతూ ఆధ్మాత్మిక పర్యాటకం అభివృద్ధి చేస్తాం.

***కర్నూలు జిల్లా :*** రాయలసీమ ముఖద్వారం, రైతులు ఎడ్లబండ్లకు ఉపయోగించే 'కందెనల వోలు' కాబట్టి కర్నూలు పేరుగాంచింది. తుంగభద్ర, కృష్ణా, హంద్రీ, కుందూ, వేదవతి నదులు ప్రవహిస్తాయి. నీటి వనరులు పుష్కలం, నంద్యాల, మహానంది, నందికొట్కూరు, నందవరం... శివుడి వాహనం 'నంది' ని ఈ ప్రాంత ప్రజలు విశేషంగా ఆరాధిస్తారు. శివకేశవాలయాల సమాహారం ఈ ప్రాంతం.

శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి పుణ్యక్షేత్రం. మహానంది యాగంటి, కాల్వబుగ్గ, అహోబిలం లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలకు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తారు. వీరబ్రహ్మేంద్రస్వామి 'కాలజ్ఞానాన్ని' రచించింది. ఇక్కడే. తెల్లదొరలను గడగడలాడించిన 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' ఇక్కడివాడే.

కర్నూలును స్మార్ట్ సిటీగా రూపొందిస్తాం. 30 వేల ఎకరాలు అందుబాటులో ఉన్న ఓర్వకల్లులో నూతన విమానాశ్రయం, నూతన పారిశ్రామిక నగరం అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లో కర్నూలును ఒక కోడ్‌గా చేస్తాం. టెక్స్‌టైల్ క్లస్టర్ ఏర్పాటుచేస్తాం.

కొలిమిగుండ్లలో సిమెంటు ఉత్పత్తుల హబ్ నెలకొల్పుతాం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తాం. కర్నూలులో స్విమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థాపిస్తాం. గుహలు, దేవాలయాలు, వన్యప్రాణి సంరక్షణా కేంద్రాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ రూపొందిస్తాం. సోలార్ మరియు విండ్ పవర్ ప్లాంట్లను ప్రోత్సహిస్తాం. లైవ్‌స్టాక్ రీసెర్చ్ మరియు పాలిటెక్నిక్ సెటర్ స్థాపిస్తాం. జిల్లాను విత్తనోత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దుతాం. రైల్వే వ్యాగన్‌ల మరమ్మత్తుల కర్మాగారం వచ్చేలా చూస్తాం. మైనింగా స్కూల్, ఫుడ్‌పార్క్‌లను ఏర్పాటు చేస్తాం.

***చిత్తూరు జిల్లా :*** పరమ పవిత్ర పుణ్యక్షేత్రాలు తిరుమల తిరుపతి, కాణిపాకం, శ్రీకాళహస్తి కొలువుదీరిన ప్రాంతం ఏడుకొండలవాడు, గణపతి, మహాశివుడి దీవెనల కోసం దేశ, విదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలి వచ్చే జిల్లా మదనపల్లి బీటీ కళాశాలలోనే జాతీయ గీతం 'జనగణమణ' ఆంగ్లంలో అనవదించారు. బాణీకట్టి పాడారు. మదనపల్లిలో అనిబీసెంట్ దివ్యజ్ఞాన కళాశాలను నెలకొల్పారు. ఆధ్మాత్మికవేత్త జిడ్డు కృష్ణమూర్తి ఇక్కడే విద్యాసంస్థలు నెలకొల్పారు. అటవీ సంపదకు నెలవు చిత్తూరు జిల్లా. విలువైన రెడ్‌శాండల్ ఇక్కడే ఉంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యవసాయరంగా పారి శ్రామికంగా అభివృద్ధి జరిగింది. గత పదేళ్ళలో సహజవనరులను యధేచ్ఛగా దోచుకున్నారు. రెడ్ శాండల్ స్మగ్లింగ్ పెరిగింది.

రెడ్ శాండల్ స్మగ్లింగ్‌పై ఇప్పటికే ఉక్కుపాదం మోపాం. విలువైన కలప స్వాధీనం చేసుకున్నాం. అరాచక శక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. సహజవనరులను కంటికి రెప్పలా కాపాడుతాం. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంగా చేస్తాం. కుప్పం ఎయిర్‌పోర్ట్, ఏర్పేడు ఎన్ఐఎంజెడ్, ఐఐటి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఎడ్యుకేషన్ మరియు రీసెర్చ్, అపోలో హెల్త్ సెంటర్ నెలకొల్పాలని నిర్ణయించుకున్నాం. జిల్లాను హార్టీ కల్చర్ జోన్‌గా చేస్తాం. తిరుపతిని మెగాసిటీ చేస్తాం. జిల్లాలో మెగా ఫుడ్ పార్కు నెలకొల్పుతాం. తిరుపతి మెట్రో రైల్ ప్రతిపాదన పరిశీలించమని చెప్పాం. శ్రీకాళహస్తి, తిరుపతి, కాణీపాకంలను కలుపుతూ ఆధ్మాత్మిక, పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తాం. ఐటీహబ్‌గా తిరుపతిని మారుస్తాం.

***అనంతపురం జిల్లా :*** ఖనిజ నిక్షేపాల ఖిల్లా అనంతపురం జిల్లా.. ఇనుప ఖనిజం, సున్నపురాయి, బైరైటీస్ డోలమైట్, క్వార్ట్జ్, బంగారు/ వజ్ర నిక్షేపాలకు నెలవు. భగవాన్ సత్యసాయి బాబా ప్రేమ సందేశం ప్రపంచానికి అందించింది. ఇక్కడ నుంచే... పేదలకు విద్యా, వైద్య కోసం కృషి చేశారు. .. తాగునీటి కొరతతో గొంతెండిపోయే పల్లెల దాహార్తి తీర్చారు.. వేల కోట్ల విలువైన ధర్మవరం పట్టు చీరలు... కంచి పట్టుకు ధీటైనవి.. అగ్గిపెట్టలో పెట్టేంత చీర తయారీ ఇక్కడి నేతన్నల గొప్పదనం... లేపాక్షి బసవయ్య, తిమ్మమ్మ మర్రిమాను, పెన్న అహోబిలం, పెనుకొండ/ గుత్తి ప్రాచీన కోటలు ఈ జిల్లాలోవే! వేరుశనగ, పప్పుశనగ, పంటలకు, పండ్ల తోటలకు ప్రసిద్ధి. అనంతపురం ఒకపుపడు ఆనందపురంగా ఉండేది. గత పదేళ్ళలో అనంత విషాదంగా మార్చారు.

అనంతపురం జిల్లాలో కరువు నివారణకు 100% డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తాం. హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. సెంట్రల్ యూనివర్సిటీని ఇచ్చాం. ఎయిమ్స్‌కు అనుబంధ కేంద్రం నెలకొల్పుతాం. నూతన పారిశ్రామిక నగరం ఏర్పాటు చేస్తాం. స్మార్ట్ సిటీ చేస్తాం. బెంగుళూరు, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో హిందూపూర్‌ను నోడ్‌గా చేస్తాం. టెక్స్‌టైల్స్ పార్కు, ఫుడ్ పార్కును ఏర్పాటు చేస్తాం. ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్‌వేర్ క్లస్టర్ స్థాపిస్తాం. సోలార్ మరియు విండ్ పవర్‌ను ప్రోత్సహిస్తాం. పెనుగొండలో ఇస్కాన్ ప్రాజెక్టు వస్తుంది. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వస్తుంది. ఆధ్మాత్మిక నగరంగా పుట్టపర్తిని చేస్తాం. పుట్టపర్తిలో విమానాలకు నిర్వహణ, మరమ్మత్తుల కేంద్రం పెడతాం. మరో విమానాశ్రయం తెస్తాం. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఆధారిత ప్రాజెక్టు నెలకొల్పుతాం. హంద్రీనీవ ప్రాజెక్టును, గాలేరు, నగరి సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

*- ఐ & పి.ఆర్*

ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల కేంద్రంగా మలుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రాన్ని మళ్లీ నిర్మిస్తామని, అన్ని రకాల పరిశ్రమలనూ తీసుకొస్తామన్నారు. ఢిల్లీలో జరిగిన 'భారత ఆర్థిక సదస్సు'లో పాల్గొన్న సందర్భంగా పీటీఐ వార్తా సంస్థతో చంద్రబాబు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఎలా తీసుకొస్తార్న ప్రశ్నకు బదులిస్తూ రాష్ట్ర పారిశ్రామికర రంగాన్ని తిరిగి నిర్మించగలమన్న ఆత్మవిశ్వాసం తమ ప్రభుత్వానికి ఉందని చెప్పారు.

"ఐటీ మాత్రమే కాదు.. ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ తయారీ, ఆటోమొబైల్, ఆగ్రోప్రొసెసింగ్, పెట్రోకెమికల్స్ ఔషధతయారీ తదితర పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువస్తామన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రదేశంగా మారుస్తాం" అన్న భరోసా వ్యక్తం చేశారు.




# పెట్టుబడుల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

* రాష్ట్రానికి అన్ని రకాల పరిశ్రమలను తీసుకొస్తాం
* కొత్తగా మరో 10 ఓడరేవులను నిర్మిస్తాం
* ఆధార్‌తో అనుసంధానం వల్ల రూ. 700 కోట్ల ఆదా

అంతకుముందు, ఆర్థిక సదస్సులో మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా వెయ్యి కి .మీ.ల తీరప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు ఉందని చంద్రబాబు గుర్తు చేశారు. తూర్పుతీరాన ఇప్పటికే నాలుగు ఓడరేవులున్నాయని, మరో పదింటిని కొత్తగా ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ను నౌకాశ్రయాల కేంద్రంగా భారత్ ముఖద్వారంగా మలుస్తామన్నారు.

రాష్ట్రంలో విద్యుత్ సరఫరా గురించి చెబుతూ, గత ఐదు నెలల్లో పరిస్థితిని గణనీయంగా మెరుగుపరిచామనీ, పరిశ్రమలకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయటంపై ప్రస్తుతం దృష్టి పెట్టామన్నారు. ఖాదీ పరిశ్రమలకు ప్రత్యేక ఫీడర్‌లైన్ల ద్వారా కరెంటును అందిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టటానికి ముందుకొచ్చే వ్యక్తులైనా, సంస్థలైనా అన్ని వివరాలతో కూడిన పత్రాలను సరైన క్రమంలో సమర్పిస్తే 30 రోజుల్లోనే వారికి అనుమతి ఇస్తామని తెలిపారు.

ఇంటర్నెట్ అనుసంధానంపై స్పందిస్తూ, పంచాయితీలకు నెట్ సౌకర్యాన్ని కల్పించటం ఒక సమస్యేమీ కాదని, ప్రతి ఇంటినీ ఇంటర్నెట్‌తో అనుసంధానించటం ముఖ్యమైన విషయమన్నారు. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో ప్రతీ ఇంటికి 100 ఎంబీపీఎస్ వేగంతో నెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని తమ ప్రభుత్వం భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఆధార్ సంఖ్యతో అనుసంధానించటం వల్ల తాము రూ. 700 కోట్ల మొత్తాన్ని ఆదా చేయగలుగుతున్నామని చంద్రబాబు తెలిపారు.

ఆర్థిక సంస్కరణలు సాధారణ ప్రజలకు వ్యతిరేకమైనవి కావని, నిజానికి అవి వారికి ఉపయోగపడుతాయన్నారు. సంస్కరణ ఫలాలు పేదలకు అందేలా నీరు, రోడ్లు, విద్యుత్తు, గ్యాస్, ఫైబర్ ఆప్టిక్స్ రంగాల్లో గ్రిడ్‌లను ఏర్పాటు చేసే యోచనఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు తెలియజేశారు.

*- సి.ఎం.పి.*



# సన్సద్ ఆదర్శ్ గ్రామయోజనపై అపార్డు - కేంద్ర గ్రామీణాభివృద్ధి జాయింట్ సెక్రటరీతో వీడియో కాన్ఫరెన్సు

**దేశం మొత్తం మీద గ్రామాలను బాగు చేయటానికి, అభివృద్ధి పరిచటానికి ప్రతి పార్లమెంటు సభ్యుడు తమ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని, ఆ గ్రామాన్ని ఎం.పి.లకు కేటాయించే ఫండ్ నిధుల అభివృద్ధి చేయటానికి ఉద్దేశించిన సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజనపై అపార్డులో కేంద్ర గ్రామీణాభివృద్ధి అదనపు కార్యదర్శి ఎం. విజయానంద్ ఐఏఎస్ తో ఈ కాన్ఫరెన్సు నిర్వహించబడింది.**

ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ, యస్.ఎ.జి.వై లక్ష్యాలను వివరిస్తూ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థలు ఎన్.ఐ.ఆర్.డి సమన్వయంతో పార్లమెంట్‌సభలు గ్రామాలను ఎంచుకొని ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. ఈ ఎస్.ఎ.జి.వై (సన్సద్ ఆదర్శ్ గ్రామయోజన) పథకంను అమలు చేయటంలో ఎన్ఐఆర్‌డి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని అందుకు కావల్సిన గైడ్‌లైనును తయారు చేస్తారని విజయానంద్ చెప్పారు. అన్ని రాష్ట్రాలు గ్రామీణాభివృద్ధి ఏజెన్సీలు ఎస్.ఎ.జి.వై పై సలహాలు, సహాయాన్ని అందిస్తూ, శిక్షణా ఇవ్వాలని జాయింట్ సెక్రటరీ ఆదేశించారు.

తెలంగాణ -ఆంధ్రప్రదేశ్‌లలో పార్లమెంటు సభ్యులు తమ నియోజక వర్గాలలో గ్రామాలను ఎన్నుకొని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో 72 పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లలో 102 గ్రామ పంచాయతీలలో ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

ఈ కాన్ఫరెన్సులో తగిన శిక్షణా, సూచన, సలహాలను పార్లమెంటు సభ్యులకు ఎ.ఎం.ఆర్. అపార్డు ఏర్పాటు చేయనున్నది. ఇందుకుగాను ఎన్ఐఆర్‌డి -ఎస్ఐఆర్‌డి మధ్య సమన్వయ సహకారంతో పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో అపార్డు జాయింట్ డైరెక్టర్లు కె. యాదయ్య, వి. రంగాగార్లలతో పాటు అన్ని కేంద్రాల సెంటర్ హెడ్‌లు పాల్గొన్నారు.

*- సి.ఎం.పి.*



# ఎ.ఎం.ఆర్-అపార్డులో 9 జిల్లాల భారత్‌నిర్మాణ్ వాలంటీర్ల శిక్షణ

**తెలంగాణ జిల్లాల నుండి వచ్చిన భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఎం.ఎం.ఆర్ అపార్డులో మాజీ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ టి. గోపాలరావు ఐ.ఎ.ఎస్.ప్రారంభించారు.**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చే వారధులుగా బిఎన్‌విలు పనిచేస్తూ తమ గ్రామాలను మీరు అభివృద్ధి చేయటానికి తమ వంతు సహాయ సహకారాలను అందజేయాలని ఆయన అన్నారు. ఆయన స్వచ్ఛంధ సంస్థలను భాగస్వాములను చేసి నూతనంగా ప్రారంభించి ప్రభుత్వ పథకాలను అమలుకు చేయూత ఇవ్వాలని కోరారు.

ఎ.ఎం.ఆర్ - అపార్డు జాయింట్ డైరెక్టర్ కె.యాదయ్య మాట్లాడుతూ, ప్రతి జిల్లాలో ఆదర్శ గ్రామాలను దృష్టిలో పెట్టుకొని ముందుక పోతూ ప్రజలలో అవగాహనను కల్పించవలసిన అవసరం ఉందన్నారు. దేశంలో బిఎన్‌విలకు ప్రథమంగా శిక్షణ నిచ్చిన సంస్థ అపార్డు యొక్క ఆశయ సాధనాలకు ప్రతీకగా బిఎన్‌విలు తమ ఆలోచనల ను తమ గ్రామం పట్ల పెట్టి అభివృద్ధి చెందేలా పనిచేయాలని శ్రీ యాదయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఎన్ఆర్ఎమ్ హెడ్ హెచ్. కూర్మారావు, జయపాల్‌రెడ్డి, శ్రీ హలీం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సంపూర్ణ భద్రత

**తెలంగాణ మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు. మగువల భద్రతతో పాటు సమస్యల పరిష్కారం కోసం 181 టోల్ ఫ్రీ ఫోన్ నంబరుతో 24 గంటలు పాటు పనిచేసేలా సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి జిల్లాలో మహిళాభద్రత కోసం డీఎస్పీ స్థాయి అధికారిణిని నియమించాలని అధికారులకు సూచించారు.**

- 181 టోల్‌ఫ్రీ నెంబరుతో నిరంతర సహాయ కేంద్రం
- సామాజిక మాధ్యమంపై నియంత్రణ
- పోలీసు నియామకాల్లో 33% రిజర్వేషన్

పోలీసు శాఖల్లో అన్ని స్థాయిల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. చైనా, గల్ఫ్ దేశాల మాదిరిగా సోషల్ మీడియాపై నియంత్రణ చర్యలను పరిశీలించాలని సూచించారు. నవంబర్ 6న సచివాలయంలో మహిళాభద్రత కమిటీ సిఫార్సుల అమలుపై సీఎం కేసీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, డీజీపీ అనురాగాశర్మ, ఐఏఎస్‌లు రేమండ్ పీటర్, హర్‌ప్రీత్ సింగ్, చంద్రవదన్, సునీల్‌శర్మ, కమిటీ ఛైర్‌పర్సన్ పూనం మాలకొండయ్య, కమిటీ సభ్యులు స్మిత, సౌమ్య, స్వాతి, చారుసిన్హా, శైలజ, హైదరాబాద్ కమిషనర్లు మహేందర్‌రెడ్డి, సీవి ఆనంద్, ఎమ్మెల్సీ సునీత తదితరులు ఇందులో పాల్గొన్నారు.



కమిటీ ఇచ్చిన సూచనల్లో సాధ్యమైన వాటన్నింటినీ అమలు చేస్తామని సీఎం చెప్పారు. మహిళల సమస్యలకు సత్వరమే పరిష్కరించడంతో పాటు వారికి అవసరమైన సహాయసహకారాలు అందించేందుకు నిరంతరం పనిచేసే సహాయకేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కేంద్రం అన్ని శాఖల అధికారులు, వివిధ సంస్థలు, వ్యక్తుల మధ్య సమన్వయంతో ప్రభావంతంగా పనిచేయాలని సూచించారు.

ప్రతి పోలీసు స్టేషన్‌లో సత్వరమే మహిళా విభాగాన్ని ప్రారంభిస్తామన్నారు. మహిళల వేధింపు కేసుల సత్వర పరిష్కారం, నిందితులకు శిక్షపడేందుకు వీలుగా సత్వర విచారణ న్యాయస్థానాల (ఫాస్ట్ ట్రాక్ కోర్టులు)ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో డీఎన్ఏ ప్రయోగశాలను బలోపేతం చేస్తామన్నారు.

సెల్‌ఫోన్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సమాచార సాధనాలు, సోషల్ మీడియాను చైనా, గల్ఫ్ దేశాల మాదిరి నియంత్రించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర తెలంగాణ నగరాలు, పట్టణాల్లో మహిళల కోసం వారే నడిపే (షి) ఆటోలు, ట్యాక్సీలు నడపాలని సూచించారు. మహిళా డ్రైవర్లకు 50 శాతం రాయితీపై వాహనాలను సమకూరుస్తామన్నారు. అన్ని రంగాలలో మహిళలకు పురుషులతో సమానమైన వేతనాలు అందేలా కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా వివక్ష చూపితే వెంటనే మహిళలు సహాయకేంద్రాలకు ఫిర్యాదు చేయాలన్నారు.

మహిళా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారి పోషణ కోసం ప్రస్తుతం చెల్లిస్తున్న నెలసరి భత్యం రూ. 750 ని రూ. 2000 అంతకంటే ఎక్కువగా పెంచేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. ఈవ్ టీజింగ్ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. దీని నివారణకు రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈవ్‌టీజర్ల ఫొటోలు తీస్తున్నామని, తల్లిదండ్రులకు, కళాశాలల యాజమాన్యాలకు లేఖలు రాస్తున్నామని, కౌన్సెలింగు నిర్వహిస్తున్నామని అధికారులు చెప్పారు.

మహిళలు బస్సుల్లో సురక్షితంగా ప్రయాణం చేసేటట్లు బస్సుల మధ్యలో స్లైడర్లు (జరిపే తలుపులు) ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ముందు నుంచి మహిళలు, వెనుక నుంచి పురుషులు వరస పద్ధతిలో బస్సుల్లోకి ఎక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## మహిళా విశ్వవిద్యాలయం...

తెలంగాణలో మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కేసీఆర్ అధికారులకు సూచించారు. మహిళా ఉపాధ్యాయులను నియమించాలని, వసతి గృహాల్లో మహిళలను సంరక్షణాధికారులుగా నియమించాలని చెప్పారు. మహిళా భద్రత కమిటీ వచ్చే నెలలో సింగపూర్‌లో పర్యటించి అధ్యయనం చేయాలని తెలిపారు. మహిళలపై వేధింపులకు అడ్డుకట్ట వేయడంతోపాటు మహిళలపై గౌరవాన్ని పెంచేలా లఘు చిత్రాల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు.

*- సి.ఎం.పి.*

# గ్రామీణ రోడ్లను విస్తరించనున్న తెలంగాణ రాష్ట్రం

**తెలంగాణలోని హైవేలు, ప్రధాన రహదారులే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు కూడా బాగుపడాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆకాంక్షించారు. ఇందుకోసం తెలంగాణ రూరల్‌రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారుల ను ఆదేశించారు. పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులు, నిర్మాణం కోసం రూ. 5000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు.**

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న 20 వేల కి.మీ. రహదారులను అభివృద్ధి చేయడానికి రూ. 200 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. వచ్చే రెండేళ్ళలో బి.టి. రోడ్ల మరమ్మత్తుకు రూ. 2400 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు.

రూ. 700 కోట్ల కొత్త బకాయిలు చెల్లిస్తామన్నారు. 4,416 కి.మీ. డబ్ల్యుబిఎం రోడ్లను మరమ్మత్తు చేయడానికి రూ. 1450 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. కల్వర్టులు, బ్రిడ్జిలను మెరుగుపరచడానికి మరో రూ. 250 కోట్లను వెచ్చిస్తామన్నారు. పంచాయతీరాజ్ రోడ్ల పరిస్థితిపై సిఎం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సిఎం డాక్టర్ టి. రాజయ్య, మంత్రులు కెటి రామారావు, టి. హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంబంధిత శాఖల ముఖ్యకార్యదర్శులు రేమాండ్ పీటర్, ప్రదీప్ చంద్ర, సిఎంఓ ముఖ్యకార్యదర్శి ఎస్. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోని అన్ని రకాల రోడ్లను మెరుగు పరచాలని నిర్ణయం తీసుకున్న సిఎం కెసిఆర్ ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లపైన, పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్లపై సమీక్ష చేశారు.

పంచాయతీరాజ్ రోడ్లకు సంబంధించిన పనులు కూడా త్వరితగతిన జరగాలని, వారం రోజుల వ్యవధిలోనే టెండర్లు పిలవాలని, 15వ రోజు వర్క్ ఆర్డర్ ఇవ్వాలని, 20వ రోజు పని ప్రారంభించేలా కావాలని, నవంబర్ నెలాఖరు వరకు అన్ని పనులు ప్రారంభించేలా కార్యచరణ రూపొందించుకోవాలని వెల్లడించారు.

రోడ్ల పనుల కోసం అవసరమైన నిధులను విడుదల చేస్తామని, పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తామని వెల్లడించారు. ప్రతి ఏటా రోడ్ల మరమ్మత్తు కోసం ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇస్తామని, మరమ్మత్తులు వెంట వెంటనే చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 29 వేల కి.మీకు పైగా మట్టి రోడ్లు ఉన్నాయని, అందులో ఎన్ని రోడ్లు ఉపయుక్తంగా ఉన్నాయో గుర్తించాలని చెప్పారు.

రాష్ట్రంలో ఇంకా కొన్ని ఆవాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం లేదని, ఇక రోడ్డు సౌకర్యం లేని ఊరుగాని, ఆవాస ప్రాంతంగానీ ఉండవద్దని చెప్పారు. శాంతిభద్రతల తర్వాత రహదారులకే అత్యంత ప్రాముఖ్యత ఉన్నదని సిఎం అన్నారు.

రాష్ట్రంలోని అన్ని రహదారులను మెరుగుపరచాలని నిర్ణయం తీసుకున్న సిఎం దీనికి సంబంధించి కార్యచరణను రూపొందించేందుకు త్వరలోనే అన్ని స్థాయిల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం కావాలని నిర్ణయించారు.

రాష్ట్రంలో రహదార్లను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చి దిద్దుతామని, అందుకోసం అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తామని డిప్యూటి సిఎం రాజయ్య స్పష్టం చేశారు. తెలంగాణలో రహదార్ల నిర్మాణంపై డిప్యూటీ సిఎం అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో భేటీ జరిగింది. అనంతరం డిప్యూటి సి.ఎం. రాజయ్య మీడియాతో మాట్లాడుతూ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లగొండ పట్టణాలకు రింగ్‌రోడ్లు నిర్మిస్తామని చెప్పారు.



నాణ్యతా ప్రమాణాలతో రోడ్ల నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. రోడ్ల పరిస్థితులను అంచనా వేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా అధికారులను కోరమన్నారు. పనులు నిర్ణయం అయ్యాక 15 రోజుల్లో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరోసారి భేటీ అయి, ఎలాంటి మెటీరియల్ వాడితే రహదారులు ఎక్కువకాలం మన్నుతాయో అధ్యయనం చేసి సిఎం కెసిఆర్‌కు నివేదిక అందజేస్తామన్నారు.

◆



Sthanika_BW_Dec14.indd 17 28/11/14 3:36 PM



# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో గ్రామీణ ప్రజలు ఉత్తేజంతో పాల్గొనాలి

ఆరోగ్య పరిరక్షణ, గ్రామీణుల స్వస్థత జీవితంను మెరుగుపరచేలాగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ పంచాయితీరాజ్ స్పెషల్ కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. ఆయన మునుగోడు మండలంలోని మునుగోడు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

గ్రామాల ఎదుగుదలకు విద్య ఎంతో అవసరమన్నారు. ప్రతి డ్రాఫ్ అవుట్‌ను స్కూలుకు వెళ్ళేలా ప్రోత్సహించాలని ప్రభాకర్ సూచించారు. పరి శుభ్రతతో పాటు గ్రామాలలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. అందుకు మనందరం తగిన కృషి చేయాలని ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు బాగా పనిచేసేలా చూడాలని అన్నారు.

జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి దామోదరరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర పంచాయతీ కమీషనర్ సిహెచ్ ప్రభాకర్ మునుగోడును దత్తత తీసుకొని జిల్లాలోనే నంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దుతామనడం గర్వించదగిన అంశం అని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.





Sthanika_BW_Dec14.indd 18 28/11/14 3:36 PM

డిపిఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి ప్రస్తుతం ఉన్న 45%ను 100%కు పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. మీటింగులో మొత్తం 80 మంది వివిధ ఫిర్యాదులతో అప్లికేషన్‌లు యిచ్చారు. పూర్తి చేస్తామన్నారు.

సభాకార్యక్రమాలను సమీక్షిస్తూ ప్రతి తెలంగాణా జిల్లాలో ఒక గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చబడింది. కాబట్టి అట్లానే మునగోడు కూడా మంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

వరంగల్‌లో గంగదేవునిపల్లి, కరీంనగర్ రామచంద్రపురం రంగారెడ్డి ప్రగతినగర్, ఖమ్మంలో మేడేపల్లి, నిజామాబాద్‌లో అంకాపూర్ గ్రామం, మహబూబ్‌నగర్‌లో హజీపల్లిలు ఆదర్శ గ్రామాలుగా ఉన్నాయని వాటితో పాటు మునుగోడును అన్ని విషయాలలో ముందుంచాలని కమీషనర్ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.

ఈ విషయంలో ఐక్యతతో గ్రామస్థులందరు పనిచేయాలని ప్రభాకర్ గారు సూచించారు. అందుకు అధికారులు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని తమ వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తామని ప్రకటించారు. అనంతరం కమీషనర్ ప్రభాకర్ చౌటుప్పల్ గ్రామపంచాయతీ ఆఫీసులో చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

'మన ఊరు- మన పారిశుధ్యం'ను మనమే నిర్వహించుకొని మన ఆరోగాన్ని మనమే కాపాడుకొనేందుకు ప్రతి ఒక్కరు పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి మరియు పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ సి.హెచ్. ప్రభాకర్. ఐ.ఎ.ఎస్ అన్నారు.

ఆయన నల్గొండ జిల్లా మునుగోడులో 'స్వచ్ఛభారత్' కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మునుగోడును దత్తత తీసుకొని 3, 4, 5, వార్డులలో మొదటి సారిగా పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మన గ్రామాన్ని మనమే బాగు చేసుకోవాలంటే నిస్వార్థంగా ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని విద్య, విజ్ఞానం, పరిశుభ్రత, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని శ్రీ ప్రభాకర్ సూచించారు.

'స్వచ్ఛభారత్' కార్యక్రమంలో నల్గొండ జిల్లా పంచాయతీ(డిపిఓ) అధికారి, ఎం.పి.డి.ఓ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అమలు పరచేందుకు ప్రజలను ముందుకు రావాలని అన్నారు.

యువత ముందుకొచ్చి భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా జాయిన్ అయ్యి స్వచ్ఛంద గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని చదువుతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళాలని కె. యాదయ్య కోరారు.

'స్వచ్ఛ భారత్' ప్రతిజ్ఞను సభలో పాల్గొన్న గ్రామస్థులందరితో చేయించారు. యువత బిఎన్‌విలుగా చేరేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అనంతరం మునుగోడు గ్రామ సర్పంచ్ శ్రీ నరసింహా మాట్లాడుతూ, త్రాగునీరు, పారిశుద్ధ్యంను కలుగచేసేందుకు యువత పనిచేయాలని కోరారు. అందుకు కావలసిన నిధులు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## మునుగోడు గ్రామ పంచాయితి

నల్గొండ జిల్లాలో మునుగోడు గ్రామం పురాతనమైనది. ఈ గ్రామంలో కాకతీయుల కాలం నాటి దేవాలయాలు, చెరువులు, బావులు ఉన్నాయి. నేడు ఆధునికత దృష్టిలో ఉంచుకొని క్రమంగా ఆయా సౌకర్యాలను పంచాయతీ సమకూర్చుకుంటుంది. గతంలో పంచాయతీ సర్పంచ్‌గా ఒకే వ్యక్తి నలభై సంవత్సరాలు ఉన్నా అంతగా అభివృద్ధి సాధించలేకపోయింది.

ఈ మునుగోడు గ్రామ పంచాయతీలో 16 వార్డులున్నాయి. 32 శాఖాధికారులు గ్రామంలో వున్నా అభివృద్ధి అంతంతమాత్రం. 3,060 కుటుంబాలున్నాయి. మునుగోడు గ్రామ పంచాయతీలో 10,650 మంది ఉన్నారు. గ్రామంలో 4 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

2,500 నల్లా కనెక్షన్‌లు, 9 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 21 జీఎల్ఎస్ఆర్, 3మినీ జిఎల్ఎస్ఆర్ ట్యాంకులు 20 స్కీంబోర్లు 75 చేతి పంపులున్నాయి. ఈ గ్రామానికి ప్రతిరోజు 18 లక్షల లీటర్ల త్రాగునీరు కావాల్సి ఉండగా 11.20 లక్షల లీటర్లు సరఫరా అవుతుంది.

గ్రామ పంచాయతీకి ఇంటిపన్ను, నీటిఛార్జీలు ఏడాదికి రూ. 4 లక్షలు, పశువుల సంత వేలం వలన రూ. 6 లక్షలు, రైతు బజారు వేలం రూ. 50 వేలు చేకూరుతున్నాయి.

13వ ఆర్థిక సంఘం నుండి రూ. 12 లక్షలు, ఎస్ఎఫ్‌సి నుంచి రూ. 2 లక్షలు, బదిలీ పన్నుల ద్వారా రూ. 3 లక్షలు, నెలసరి గ్రాంటు రూ. 40 వేలు, వృత్తి పన్ను రూ. 40 వేలు, లైసెన్సు ఫీజు లక్ష వచ్చాయి. (2014-14)

ప్రతి సంవత్సరం మంచినీటి సరఫరాకు రూ. 6 లక్షలు, వీధిదీపాలకు రూ. 3 లక్షలు, సిబ్బంది జీతాలకు రూ. 11 లక్షలు, పారిశుద్ధ్యానికి రూ. 2.40 లక్షలు వ్యయం అగుచున్నది.

ఈ గ్రామంలో 353 ఇళ్ళకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేనట్లు గుర్తించారు. వీటిలో 172 పూర్తవ్వగా, 50 నిర్మాణదశలో ఉన్నాయి. ఇంకా 310 పూర్తవ్వవలసి ఉంది.

పందుల నర్సింహా, పంచాయతీ సర్పంచ్, మునుగోడు గ్రామానికి అభివృద్ధి కమిటీ వేయడంలో ప్రజల భాగస్వామ్యంతో సహకారమందించి మునుగోడు స్వచ్ఛత గ్రామంగా పంచాయతీశాఖ ప్రత్యేక కార్యదర్శి సి.హెచ్ ప్రభాకర్, ఐ.ఎ.ఎస్. సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేయటానికి నిర్ణయించారు. త్వరలో మునుగోడు పంచాయతీ ఆదర్శంగా మారగలదని ఆశిద్దాం.

*- సి.ఎం.పి.*



Sthanika_BW_Dec14.indd 19 28/11/14 3:36 PM

# శ్రీ విఘ్నేశ్వర ఎత్తిపోతల పథకం

**తూర్పుగోదావరి జిల్లాలో కాల్వల ద్వారా నీరు అందని వందలాది గ్రామాలలో బిక్కవోలు మండలంలోని తుమ్మలపల్లి, ఇళ్లపల్లి, రంగాపురం, ఇళ్ళపల్లిపాకల, రంగంపేట మండలంలోని మర్రిపూడి అనే ఐదు గ్రామాలు కూడా ఉన్నాయి. ఇవి పూర్తిగా మెట్ట గ్రామాలు ఆర్థికంగా మరియు సామాజికంగా ఎంతో వెనుకబడిన బలహీన వర్గాల వారు నివసించే గ్రామాలు. సన్నకారు, చిన్నకారు రైతుల సంవత్సరాల తరబడి తమ పంట పొలాల బీడు భూములుగా వాండి పోవటంతో కూలిపనులకోసం వలసలు పోయేవారు.**

ఇలాంటి పరిస్థితిల్లో వారు ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ గురించి తెలుసుకున్నారు. 1986 అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 5 గ్రామాలకు చెందిన 400 మంది రైతులు ఏకమయ్యారు. ఇందులో ఎస్.సిలు 15% బి.సి.లు 65%, ఒ.సి.లు 20 శాతం రైతులు ఉన్నారు. అ

తమకు చెందిన 750 ఎకరాలకు ఎత్తిపోతల పథకం మంజూరు చేయమని ఆనాటి రాష్ట్ర సహకార శాఖామంత్రి, నేటి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుకి విజప్తి చేసుకున్నారు. ఆయన సూచన మేరకు ప్రాజెక్టు ఖర్చు మొత్తంలో 50 శాతం అనగా ఎకరానికి 3 వేల రూపాయలు సమకూర్చటానికి రైతులు అంగీకరించారు. మొత్తం 28 లక్షలలో 14 లక్షలు రైతులు సమకూర్చారు. ఇందుకోసం సహకార బ్యాంకు ద్వారా అప్పుపొందారు.

రైతుల భాగస్వామ్యంతో 1993లో నిర్మాణం పూర్తయి పథకం అమలులోకి వచ్చింది. అయితే కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా అనగా బహిరంగ కాల్వల విధానం వల్ల నిర్ణీత 750 ఎకరాలకు బదులుగా 450 ఎకరాలకు మాత్రమే నీరు అందేది. ముఖ్యంగా అప్పట్లో 9 గంటల విద్యుత్ కారణంగా అనుకున్న ఆయకట్టును సాగుబడిలోకి తేవడం కష్టంగా మారింది. అయినా రైతులు ఓర్పుతో పథకాన్ని మూలపడకుండా కాపాడుకుంటున్నారు.




### ఆధునీకీకరణకు నిధులు

పథకం ఆధునీకీకరణకోసం ఎత్తిపోతల రైతు సంఘం విజ్ఞప్తి చేయగా 2011లో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 245 లక్షల రూపాయలు మంజూరు చేసింది. దీనికి తోడుగా రైతుల 10 శాతం కంట్రిబ్యూషన్ మేరకు మరో 23 లక్షలు పంపు సెట్లు కోసం మంజూరు చేసింది. ఈ నిధులతో 11 నెలల రికార్డు సమయంలో ఐ.డి.సి. అధికార్లు పనులు పూర్తి చేశారు. దీనితో ఎత్తిపోతల పథకం స్వరూపమే మారిపోయింది. ఈ విషయంలో ఐ.డి.సి. గుంటూరు ఎస్.ఇ, ఏలూరు ఇ.ఇ. రాజమండ్రి డి.ఇ.ఇ., కాకినాడ ఎ.ఇ. ఎంతో సహకరించారు. దీనికి తోడు ప్రభుత్వం నిరాటంకంగా రోజుకి 16 గంటలు ఉచిత విద్యుత్‌ను అందించడం వలన వర్షాలు కురవని సంవత్సరాల్లో కూడా 750 ఎకరాలకు నీరు అందించటం జరిగినది.

### సమగ్ర నిర్వహణ

ఎత్తిపోతల నిర్వాహణ నిమిత్తం ఇద్దరు ఆపరేటర్లను ఒక పూర్తి స్థాయి గుమాస్తాను ఒక లస్కరును నియమించి వారికి మంచి వేతనాలు ఇవ్వడం జరుగుతుంది. పంపులు - మోటార్లు మరియు విద్యుత్ పరికరాల సామర్థ్య పరిశీలన నిమిత్తం ప్రతి సీజన్‌కు నిర్ణీత మొత్తం ఇచ్చేలా ఒక టెక్నికల్ అసిస్టెంటును కూడా ఏర్పాటు చేయటం జరిగింది.

ప్రతి రైతు విధిగా నీటి తీరువా చెల్లించే విధానం అమలు చేయుచున్నాం. ఈ కారణంగా బ్యాంకు నిల్వలను కూడా పెంచుకొనగలిగాం. ప్రతి సంవత్సరం ఆయకట్టు రైతుల జనరల్ బాడీ సమావేశం జరిపి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుంది. ఐ.డి.సి సంస్థ మేనేజింగ్ డైరక్టర్లుగా పనిచేసిన ఎ.కె.జైన్, జి. రత్నకుమార్, మాజీ మంత్రివర్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి, టి.జి. వెంకటేశ్ మొదలైనవారు యీ స్కీంను సందర్శించి రైతులను అభినందించటం జరిగింది.

స్కీంలేని సమయంలో 300 ఎకరాలు పశుగ్రాస భూములుగా ఉండేవి. మరో 450 ఎకరాలలో రాగులు, కందులు, నువ్వులు, గరిసెలు పండించేవారు. ఇప్పుడు మొత్తం 750 ఎకరాలలోను వరి సాగవుతుంది. ఫలితంగా అనేకమంది రైతులు అప్పుల ఊబి నుండి బయటపడ్డారు. పనులు కోసం సన్నకారు, చిన్నకారు రైతులు వలసలు వెళ్ళటం ఆగిపోయింది. దీనికి తోడు స్థానికంగానే అనేక మందికి పొలంపనులు కూడా లభిస్తున్నాయి.

గతంలో ఒక లక్ష నుండి రెండు లక్షల రూపాయలు వుండే పొలాలు ఒక ఎకరం పొలం విలువ 10 నుండి 12 లక్షల రూపాయల వరకు పెరిగింది. రైతుల పిల్లలు పాఠశాలలకు వెళుతున్నారు. గ్రామ అభ్యుదయ కార్యక్రమాల్లో కూడా రైతులు చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ ఎత్తిపోతల పథకం క్రింద భూములు వున్న రైతులు అదృష్టవంతులు అని అందరూ అనుకొంటున్నారు. ఇంతకంటే గౌరవం ఇంక ఏమి కావాలి? అందుకే యీ ఎత్తిపోతల ఐదు గ్రామాలకు అన్నం పెట్టిన అన్నపూర్ణగా పేర్కొనవచ్చు. ◆



Sthanika_BW_Dec14.indd 20 28/11/14 3:36 PM

# రైతు సేవలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలిచే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఆకాంక్షను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు ఉపయోగపడే కార్యాక్రమాలెన్నో చేపడుతున్నది.

రాష్ట్రంలో పండించే అన్ని వ్యవసాయ పంటల మీద విస్తృత పరిశోధనలు చేపట్టడం, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి అగ్రగాములుగా నిలపడమే కాకుండా, నేరుగా రైతులకు శాస్త్రవేత్తల ద్వారా సేవలను అందించడం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. తెలంగాణ రైతాంగం త్వరితగతిన అభివృద్ధి చెందడానికి ఈ విశ్వవిద్యాలయం అందించే సేవలను తెలుసుకొని ఉపయోగించు కోవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

### ఏరువాక కేంద్రాలు

ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి మార్కెట్ యార్డ్‌లో ముగ్గురు వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతులు అందుబాటులో వుండేట్లు చేసింది. వీరు నేరుగా గాని, ఫోన్ ద్వారా గాని రైతులకు సలహాలు అందించడం, శిక్షణ తరగతులను నిర్వహించడం, ఆధునిక పరిజ్ఞానాన్ని రైతులకు చూపేందుకు రైతు పొలాల్లో ప్రదర్శనా క్షేత్రాలను ఏర్పాటు చేయడం, సమస్యాత్మక పొలాలను సందర్శించి సలహాలివ్వడం, జిల్లా వ్యవసాయ అధికారులకు ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయంలో రూపొందించిన పరిజ్ఞానం గురించి వివరించడం, రైతు సమస్యలను పరిశోధనా విభాగానికి అందించి వాటికి పరిష్కారం కనుగొనడం మొదలైన ఎన్నో కార్యక్రమాల ద్వారా రైతులకు సేవ చేస్తున్నారు.

జిల్లాలోని వివిధ పంటల మీద ఎప్పటికప్పుడు చేపట్టవలసిన వివిధ యాజమాన్య పద్ధతుల గురించి, చీడపీడల ఉధృతి గురించి స్థానిక వార్తా పత్రికల ద్వారా, దూరదర్శన్ ద్వారా రైతులకు సమాచారం చేరవేస్తున్నారు.

### కృషి విజ్ఞాన కేంద్రాలు

దాదాపు అన్ని జిల్లాలలోను కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి, అన్ని శాస్త్రీయ విభాగాలకు సంబంధించిన శాస్త్రవేత్తలను అందుబాటులో ఉంచారు. వీటి ద్వారా రైతుకు స్వయం ఉపాధి పెంపొందించుకొనే దీర్ఘకాలిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా, దేశంలోని వివిధ ప్రాంతాలలో రూపొందించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వారి దగ్గరవున్న 50 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ప్రదర్శనా క్షేత్రాలుగా ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాలలో రైతులు బస చేయటానికి హాస్టల్ వసతి, ఉచితంగా భోజన వసతి సౌకర్యం వుంటుంది. కావున రైతులు ఏవైనా వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం వారికి కావలసిన విషయ పరిజ్ఞానంపైన శిక్షణ పొందవచ్చు.

### కిసాన్ కాల్ సెంటర్

రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం ఏరువాక కేంద్రాలకు కాని, కృషి విజ్ఞాన కేంద్రాలకు కాని, పరిశోధనా సంస్థలకు కాని ఫోను చేసి నేరుగా శాస్త్రవేత్తలను సంప్రదించి వారి సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చు. ఈ సౌకర్యాన్ని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండు ఉచిత ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయడమైనది. 1800-425-1110, 1800-180-1551 నంబర్లకు ఫోన్ చేసి శాస్త్రవేత్తలతో, తమ సమస్యల గురించి చర్చించి పరిష్కార మార్గాలు పొందవచ్చు. ఈ ఫోన్ నంబర్లలో నైపుణ్యం కలిగిన, అన్ని విభాగాలకు సంబంధించిన శాస్త్రవేత్తలు రైతులకు ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో వుంటారు.

### వ్యవసాయ సాంకేతిక సమాచార కేంద్రం (ATIC)

ఇది యూనివర్సిటీ కేంద్రమైన రాజేంద్రనగర్, హైదరాబాద్‌లో వుంది. ఇందులో విశ్వవిద్యాలయం ద్వారా రైతులకవసరమైన ప్రచురణలు రూపొందించి అమ్మడం, వివిధ పరిశోధనా స్థానాలలో రూపొందించిన విత్తనాలను రైతులకు అందుబాటులో వుంచడం, యూనివర్సిటీకి సంబంధించిన పూర్తి సమాచారం అందించడం, రైతులకు సాంకేతిక సలహాలందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

ఈ కేంద్రంలో యూనివర్సిటీ రూపొందించిన వివిధ పంటల రకాల నమూనాలను, వ్యవసాయ పనిముట్లు, ఇతర సాంకేతిక అంశాల ఫొటోలు, నమూనా రూపంలో సమాచార, ప్రదర్శనా కేంద్రంగా తీర్చిదిద్దడం జరిగింది. నూతన పరిశోధనా ఫలితాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియపరిచే ఉద్దేశంతో ప్రతినెల 'వ్యవసాయం' పేరుతో ఒక మాస పత్రికను ముద్రించి రైతులకు రూ. 200ల సంవత్సరం చందాతో అమ్మడం జరుగుతుంది. ఈ సమాచార కేంద్రాన్ని 040-24015380 లేదా 9989625242 నంబరు ద్వారా సంప్రదించవచ్చు.

### ఎలక్ట్రానిక్ మీడియా వింగ్

దేశంలో ప్రప్రథమంగా ఇటువంటి కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని దూరవిద్య ద్వారా



Sthanika_BW_Dec14.indd 21 28/11/14 3:36 PM

**వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని జిల్లా వ్యవసాయ సలహా మరియు సాంకేతిక పరిజ్ఞాన కేంద్రాలు మరియు కృషి విజ్ఞాన కేంద్రాలు**

| | | |
|---|---|---|
| డాట్ సెంటర్, ఆదిలాబాద్ | 08732-230797, | 9989623816 |
| డాట్ సెంటర్, కరీంనగర్ | 0878-222151, | 9989623818 |
| డాట్ సెంటర్, ఖమ్మం | 08742-256188, | 9989623813 |
| డాట్ సెంటర్, రుద్రనిలయం, రాయగిరి, నల్గొండ | 08682-226547, | 9989623815 |
| డాట్ సెంటర్, నిజామాబాద్ | 08462-223575, | 9989623817 |
| డాట్ సెంటర్, మహబూబ్‌నగర్ | 08542-279156, | 9989623820 |
| డాట్ సెంటర్, వరంగల్ | 0870-2445410, | 9989623814 |
| డాట్ సెంటర్, సంగారెడ్డి, మెదక్ | 08455-278277, | 9989623819 |
| డాట్ సెంటర్, రాజేంద్రనగర్ రంగారెడ్డి | 040-24012668, | 9989623821 |
| **కృషి విజ్ఞాన కేంద్రాలు** | | |
| ఆదిలాబాద్ | 08732-220458, | 9989623829 |
| మల్యాల్, వరంగల్ | 08719-241438, | 9849988231 |
| రుద్రూర్, నిజామాబాద్ | 08467-284555, | 9989623830 |
| వైరా, ఖమ్మం | 08749-251803, | 9989623831 |
| కంపాసాగర్, నల్గొండ | 08689-238866, | 7702544771 |
| పాలెం, మహబూబ్‌నగర్ | 08540-228644, | 7702366110 |

అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా విశ్వవిద్యాలయం వారు దూరదర్శన్, ఇతర తెలుగు టివి చానళ్ళ ద్వారా వ్యవసాయానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని దృశ్య, శ్రవణ రూపంలో చిత్రీకరించి ప్రసారం చేయడం జరుగుతుంది. ఇంతేకాకుండా ప్రతి పంటకు సంబంధించిన పూర్తి సాగు పద్ధతులను 'డివిడి' ల రూపంలో తయారుచేసి రైతులకు అందుబాటులో వుంచడం జరుగుతున్నది.

ప్రత్యక్ష ప్రసారాల ద్వారా దూరదర్శన్‌లో ప్రతి బుధ, శుక్రవారాలలోను, టీవీ-5 ఛానల్‌లో ప్రతి శుక్రవారం, వి-6 లో ప్రతి సోమవారం మరియు మహా టివిలో ప్రతి మంగళవారం వివిధ పంటలకు సంబంధించిన శాస్త్రవేత్తలతో రైతులు తమ సమస్యల గురించి టివిలో నేరుగా మాట్లాడుకొను ఏర్పాటు చేయబడినది.

## రైతులు ఫోన్ చేయవలసిన నంబర్లు

| | | |
|---|---|---|
| దూరదర్శన్ | : | 040-27031431/27031432/27031433 |
| టీవీ-5 | : | 9959555116, 9959555117 |
| మహాటీవీ | : | 9010985111, 901098522 |
| వి-6 | : | 8790999240, 8790999246. |

## రేడియో కార్యక్రమాలు

ఆకాశవాణి, హైదరాబాదు: ప్రతిరోజు సాయంత్రం 6.50 నుండి 7.00 వరకు వ్యవసాయ వార్తలు, ప్రతి సోమవారం నిర్వహించబడే వ్యవసాయ పాఠశాల, అలాగే ప్రతి గురువారం నిర్వహించబడే ప్రత్యక్ష ప్రసారాలకు సాంకేతిక సహకారం అందించడమే కాకుండా, నేరుగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు సూచనలు చేయడం జరుగుతుంది.

## యువ రైతులకు సర్టిఫికెట్ కోర్సు

రాష్ట్రంలోని యువరైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని తెలియజేయడం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను నెల కొల్పడంలో శిక్షణను ఇవ్వడం, రైతులకు అందుబాటులో వున్న సేవల ను గురించి వివరించడం, ఆధునిక వ్యవసాయ పనిముట్ల వివరాలు తెలియజేయడం, రైతులకు అందుబాటులో వున్న సంక్షేమ, ఇన్సూరెన్సు, మార్కెట్ యార్డ్‌లు మొదలగు వాటి పూర్తి వివరాలు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. 3 సంవత్సరాల కాల వ్యవధిలో రాష్ట్రంలోని 35 సంవత్సరాల లోపు వున్న యువ రైతులందరికీ లబ్ధిచేకూరే విధంగా ఈ సర్టిఫికెట్ కోర్సును రూపొందించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమాలే కాకుండా, కిసాన్ మేళాలు, రైతు సదస్సులు, గ్రామ దత్తత కార్యక్రమాలు, రైతు శిక్షణా తరగతులు, రైతు పొలాల పరిశీలన కార్యక్రమము, ప్రదర్శనా క్షేత్రాల ఏర్పాటు, వ్యవసాయ ప్రదర్శనల ఏర్పాటు, రైతులకు విజ్ఞాన యాత్రల ఏర్పాటు, దూర విద్య కార్యక్రమం మొదలగు ఎన్నో విస్తరణ కార్యక్రమాల ద్వారా తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు అండగా నిలుస్తున్నది.

***– వి.లక్ష్మినారాయణమ్మ, ఆర్.సుధాకర్ రెడ్డి***
*ఎలక్ట్రానిక్ మీడియా వింగ్, ఎ ఆర్ ఐ, రాజేంద్రనగర్*



Sthanika_BW_Dec14.indd 22 28/11/14 3:36 PM

# వరదలు - నివారణ చర్యలు

భారతదేశంలో సరాసరి వర్షపాతం 1000 మిల్లీ మీటర్లు. దేశంలో రెండు ఋతుపవనాలు వల్ల వర్షాలు ఉంటాయి. నైరుతి ఋతుపవనాలు వల్ల ఎక్కువ వర్షాలు జూన్ నుండి సెప్టెంబర్ నెలల్లో పడతాయి. వర్షాలు బట్టి నదులలో జలసంపద ఉంటుంది. కురిసిన వర్షాలు వల్ల లభించే నీటి వాహకాలుగా నదులు ఉపయోగపడతాయి.

దేశంలో ప్రధానమైన నదులు పన్నెండు ఉన్నాయి. ఈ నదులు పరీవాహక ప్రాంతం 2535 మిలియన్ హెక్టార్లు. 46 మధ్యతరహా నదీ బేసిన్లలో కూడా 24.6 మిలియన్ హెక్టార్ల పరీవాహక ప్రాంతం ఉంది.

మనదేశంలో నదుల్లో గంగా, సింధు, బ్రహ్మపుత్ర, మహానది, నర్మదా నదులు ఉత్తర భారతావనిలో ఉండగా, గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి నదులు దక్షిణ భారతావనిలో ఉన్నాయి. ఉత్తర భారతావనిలో నదులు జీవనదులు - ఏడాది పొడవునా నీళ్ళు ఆ నదుల్లో ఉంటాయి. ఈ నదులే పర్వత ప్రాంతాలకు తీసుకొని వెడుతుంటాయి.

నీటిని తీసుకొని వెళ్ళే నదులకు వరదలు ఎందుకు వస్తుంటాయి. తక్కువ వ్యవధిలో ఆసాధారణంగా కురిసిన వర్షం వల్ల వరదలు రావడం కద్దు. సాధారణ పరిస్థితుల్లో అయితే వానలు కురిస్తే అంత ఫరవాలేదు వాన నీరు ఏరులు, సెలయేరులు ద్వారా సరోవరాలు సరస్సులు, బావులు నిండుతాయి. అదే అసాధారణంగా వర్షాలు కురిస్తే వరదలు వస్తాయి. కురిసిన వర్షం బట్టి వరద ఉధృతి ఆధారపడి ఉంటుంది.

వర్షపునీటిని తీసుకొని వెళ్లడానికి ఉపయోగపడే ఏరులు, సెల ఏరులు, నదీనదాలు ఆ నీటి ప్రవాహాలను ఇముడ్చుకోలేవు. నీరు వరదగా గట్లను దాటి పొంగి, గట్లపై పొంగి, పొర్లి పొలాల్లోకి పయనిస్తుంది. కొన్ని పరిస్థితుల్లో నదిలో వరద నీటి ఉధృతికి నదీ గమనమే మారిపోతుంది. ఒక్కొక్కసారి మనం నిర్మించుకొన్న జలాశయాలకు గండ్లు పడతాయి. నదుల ఒడ్డుకు గండ్లు కూడా పడటం జరుగుతోంది.

గంగ, బ్రహ్మపుత్ర, నర్మదా, యమునా నదులలో వరదలు కొంచెం ఇంచుమించుగా ప్రతి ఏడాది ఉంటాయి.

ఉత్తర భారతావనిలో గాక దక్షిణ భారతావనిలో గోదావరి , కృష్ణా, పెన్నానదిలకు ఉధృతమయిన వర్షాలు రావడం జరుగుతోంది.

వరద భీభత్సాన్ని వికృతరూపాన్ని అడవి బాపిరాజుగారు చక్కగా వర్ణించారు. 1944 సంవత్సరంలో సంభవించిన వరద గోదావరిని గురించి వ్రాసిన గేయం - వరద వస్తే గోదావరి ఎలా ఉంటుందో వ్రాశారు.

*'ఉప్పొంగి పోయింది గోదావరి తాను*
*తెప్పున్న ఎగిసింది గోదావరి*
*కొండల్లు ఉరికింది, కోనల్లు నిండింది*
*ఆకాశగంగతో హస్తాలు కలిపింది* ॥ఉప్పొంగి॥
*అడవి చెట్లన్ని జడలతో ముడిచింది*
*ఊళ్ళు దండలు గుచ్చి మెళ్ళోన తాల్చింది* ॥ఉప్పొంగి॥
*నదులలో గర్వాన నీడలలో సుడులలో*
*పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తు వచ్చింది* ॥ ఉప్పొంగి॥
*శంఖాలు పూరించి, కిన్నెరలు మీటించి*
*శంకరాభరణం రాగాలాప కొండకు* ॥ ఉప్పొంగి॥
*నరమానవుని పనులు సిరమెగిరేణికాలు*
*కరమెత్తి దీవించి కడలికే నడిచెరా* ॥ఉప్పొంగి॥

1964 సంవత్సరంలో ఆసాధారణ వరదలు సంభవించాయి. ఇటువంటి వరదలు సంభవించినపుడు ఎలాంటి సత్వర చర్యలు తీసుకోవాలో అధ్యయనం చేయటానికి కేంద్రప్రభుత్వం సుప్రసిద్ధ ఇంజనీరు శ్రీ మిత్రా అధ్యక్షతన ఒక కమిటీని 1964 సంవత్సరంలో నవంబరులో నియమించింది. మిత్రా కమిటీ 1965 సంవత్సరం డిసెంబరు నెలలో ఇచ్చిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. ఆ కమిటీ సిఫారసుల ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

మన దేశంలో 40 మిలియన్ల హెక్టార్ల భూమికి వరద తాకిడి ఉంటుందని అంచనా. అయితే ఇందులో 32 హెక్టార్ల భూమికి వరద తాకిడి వరదల వల్ల నష్టం కలగకుండా అనేక చర్యలు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేపట్టాయి. ప్రతి ఏడాది వరదలు వల్ల 10 నుంచి 12 లక్షల టన్నులు ఆహారధాన్యాలు నష్టం జరుగుతుంది.

1954 సంవత్సరం వచ్చిన ఉధృతమైన వరదలు వల్ల వరద నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు అవసరమన్న అభిప్రాయం అందరిలో కలిగింది. అందుకు వరద నష్టాల నివారణకు చేపట్టవలసిన చర్యలు గురించి అవసరమైన సమీక్ష చేయడానికి 1957 సంవత్సరంలో ఉన్నత స్థాయి సంఘం ఏర్పాటు చేస్తే ఆ కమిటీ 1957 డిసెంబరు నాటికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా వరద నిరోధక కృషి జరుపుతూ వచ్చింది.



## వరద నిరోధానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు

ఇప్పటి వరకు సంప్రదాయ పద్ధతులను అనుసరించి వరదనిరోధక చర్యలు భారత ప్రభుత్వం చేపట్టడం జరిగింది. వరద కట్టలను నిర్దేశించడం, వరద కట్టలు ఉన్న చోట వాటిని ఎత్తు పెంచడం, పటిష్టపరచడం, గోడలు కట్టడాలను నిర్మించడం జరుగుతుంది. ఇప్పటి వరకు 16.46 మిలియన్ల హెక్టార్ల భూమికి వరద ముంపు కలగకుండా రక్షణ చర్యలు తీసుకొనడం జరిగింది. దీనికిగాను 16200 కిలోమీటర్లు వరద కట్టలు నిర్మించటం, 3200 కిలోమీటర్లు నిడివి గల మురుగు కాలువలను నిర్మించడం పట్టణాల దగ్గర 906 రక్షిత కట్టడాలు నిర్మించడం జరిగింది.



Sthanika_BW_Dec14.indd 23 28/11/14 3:36 PM

| 2004 సంవత్సరం నుంచి వరదలు వల్ల సంభవించిన నష్టాలు | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఎప్పుడు సంభవించినది | విపత్తు | ఎన్ని జిల్లాలు ప్రభావితం | ఎన్ని కుటుంబాలు ప్రభావితం లక్షల్లో | జననష్టం | పశు నష్టం లక్షల్లో | ఇళ్ళ నష్టం లక్షల్లో | పంట నష్టం లక్షల హెక్టార్లు |
| 2004 డిశంబరు 26 | సునామి | 9 | 0.42 | 107 | --- | 0.2 | --- |
| 2005 సెప్టెంబర్ 18 | భారీవర్షం | 12 | 70 | 107 | 0.14 | 1.19 | 5.52 |
| 2006 ఆగష్టు 2 | తుఫాను | 16 | 2.77 | 165 | 0.21 | 277 | 2.20 |
| 2006 సెప్టెంబర్ 14 | భారీవర్షాలు | 12 | 0.05 | 52 | 0.05 | 0.03 | 2.2 |
| 2006 అక్టోబర్-నవంబరు | తుఫాను | 5 | 2.77 | 44 | 3.5 | 0.95 | 3.85 |
| 2007 జూన్ 21-24 | వరదలు | 12 | 1.84 | 50 | 0.47 | 1.94 | 0.17 |
| 2008 ఆగష్టు 3-11 | వరదలు | 15 | 6.13 | 122 | 0.04 | 6.54 | 1.02 |
| 2008 ఆగష్టు14-16 | వరదలు | 9 | 0.2 | - | 3.70 | 1.48 | 0.59 |
| 2008 నవంబరు 25 | వరదలు | 5 | 0.2 | 9 | 28 | 10.252 | 1.40 |
| 2009 సెప్టెంబర్, అక్టోబర్ | వర్షాలు | 14 | 4.60 | 90 | 49686 | 259095 | 2.66 |
| 2010 మే 17 | వర్షాలు | 22 | 1.99 | 65 | 7236 | 11022 | 2.77 |
| 2010 అక్టోబర్, నవంబర్ | వర్షాలు | 13 | 5.11 | 63 | 1140 | 20554 | 4.83 |
| 2010 డిశంబర్ 5 | వర్షాలు | 15 | 1.81 | 21 | 3.76 | 3169 | 12.08 |
| 2011 | | | | | | | |
| 2012 | | | | | | | |
| 2014 అక్టోబరు | తుఫాను | 1 | 1.80 | 20 | 26 | 11500 | 11.60 |

## రాష్ట్రంలో వరద నిరోధక చర్యలు

వరదనిరోధక చర్యలో భాగంగా నదుల వరద కట్టలు ఎత్తు పెంచడం జరిగింది. ఎత్తు పెంచిన వరద కట్టల నిడివిని కిలోమీటర్లు బ్రాకెట్లలో ఇవ్వడమయింది. గోదావరి (544), కృష్ణా (359), వరాహ (76), చంపావతి (15) ఎర్రకాల్వ (29) తమ్మిలేరు(47), ఎనమదుర్రు (117), కాళంగి (10), స్వర్ణముఖి (73), ఇతర నదులు 341 కిలోమీటర్లు మేరకు ఎత్తు పెంచడం జరిగింది.

ప్రధాన డెల్టాలలో 1907 కిలోమీటర్ల నిడివిగల 108 ప్రధాన డ్రయినులు, 1885 కిలోమీటర్ల నిడివిగల 232 మధ్య తరహా డ్రయినులు, 6492 కిలోమీటర్ల 2270 మైనర్ డ్రయినులు ఉన్నాయి. ఇవన్నీ 25లక్షల ఎకరాలకు ఉపయోగపడుతున్నాయి.

ఈ విపత్తులను ఎదుర్కొటానికి ప్రధానమంత్రి సహాయనిధి నిరంతరంగా పనిచేస్తున్నది.

ఉధృతమైన వరదలు వల్ల నీరు నిరుపయోగం అయిపోతున్నది. తుఫానులు వచ్చినా కూడా వరదలు రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. జూన్ -సెప్టెంబరు మాసాల మధ్య ఏడాదికి ఏడు, ఎనిమిది సార్లు బంగాళాఖాతంలో తుఫాను రావడం జరుగుతున్నది.

ఉధృతమైన వరదలు వల్ల నీరు నిరుపయోగం అయిపోతుంది. 1986 సంవత్సరంలో గోదావరిలో వచ్చిన వరదల వల్ల 35.75 లక్షల క్యూసెక్కుల నీరు ధవళేశ్వరం దగ్గర వరదగా పారింది. 1903 సంవత్సరంలో కృష్ణాలో వచ్చిన వరదల వల్ల 11.94 క్యూసెక్కులు 1964 సంవత్సరంలో వచ్చిన వర్షంవల్ల వరద 9.88 లక్షల క్యూసెక్కుల నీరు విజయవాడ బ్యారేజీ వద్ద డిచ్చార్జి అయింది. అయితే 2009 అక్టోబరులో వచ్చిన వరద 25.50 లక్షల క్యూసెక్కులు నీరు పోగు అయింది.

1982 సంవత్సరంలో సంభవించిన వరదలవల్ల 15 లక్షల క్యూసెక్కులు, వంశధారకు 1980 సంవత్సరంలో సంభవించిన వదరలు వల్ల 4.01 లక్షల క్యూసెక్కులు, 1990 సంవత్సరంలో నాగావళికి వచ్చిన వరదలు వల్ల నీరు పారింది. ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకోవడం వల్ల వరదల ముంపు తగ్గుతూ వస్తున్నది.

వరదలు విసయంలో శ్రీనాథ కవిసార్వభౌముడు కష్ట నష్టాలు అనుభవించారు. కృష్ణానది పరీవాహక ప్రాంతంలో జీవిత చరమ దశలో జీవిత యాత్ర చేయటానికి వ్యవసాయాన్ని చేపట్టినా వీరి కృషి వరద దెబ్బకు గురై ఆయన ఎలా నష్టపోయారో, ఎలా నష్టాలు అనుభవించారో ఈ పద్యంలో వివరించారు.

*కృష్ణవేణమ్మ గొనిపోయె నింత ఫలము*
*బిలాబిలాక్షులు దినిపోయె దిలలు పెసలు*
*బొడ్డు పల్లెను గొడ్డేరు మోసపోతి*
*నెట్లు చెల్లింతు తలవంచి నేడు నూర్లు*

వరదల ముంపుకు గురి అవుతూ నష్టాల బారిన పడుతున్న ఆంధ్రప్రదేశ్‌లో వరద నీటిని పొలాలకు మళ్లించడం ద్వారా పొలాలను సుక్షేత్రాలుగా మార్చటానికి జలయజ్ఞం విజయవంతంగా అమలు జరిగిన రోజున వరద ముంపు తీవ్రత తగ్గిపోతుంది - తెలుగుసీమలో సౌభాగ్యం వెల్లివిరుస్తుంది అన్నారు.

*- డి.వి.డి*



Sthanika_BW_Dec14.indd 24 28/11/14 3:36 PM

# జెడ్‌పిటిసిలు ప్రజల అవసరాలను తీర్చేందుకు పకడ్బందిగా పని చేయాలి

గ్రామాలలోని ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు శ్రద్ధ తీసుకొని పని చేయవలసిన అవసరం ఉందని మాజీ ఐఎఎస్ అధికారి కె. చంద్రమౌళి అన్నారు.

ఆయన ఈరోజు ఎ.ఎం.ఆర్ - అపార్డులోని సెంటర్ ఫర్ డి సెంట్రలైజేషన్ ప్లానింగ్ వారు ఏర్పాటు చేసిన జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యుల శిక్షణా కార్యక్రమంలో ప్రధానోపాన్యసం చేస్తూ చెప్పారు.

జెడ్‌పిటిసి సభ్యులు వారి నియోజక వర్గం సమస్యలను పరిష్కరిస్తూ తమ నాయకత్వ పటిమను చూపించుకొని జనం గుర్తుంచుకొనేలా స్థానిక గ్రామ సమస్యలు ముఖ్యంగా త్రాగునీరు, రేషన్ అందుబాటులో ఉండే విధంగా సహాయపడవలసిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సిడిపిఎ సెంటర్ హెడ్ ఆర్. సూర్యనారాయణ ఎ.ఎం.ఆర్ అపార్డుల జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య పాల్గొన్నారు.

గతంలో అంటే 17.11.2014 నుండి 19.11.2014 వరకు మెదక్ జిల్లా జెడ్.పి.టిసిలకు పంచాయతీరాజ్ సంస్థలు గ్రామీణాభివృద్ధిపై శిక్షణ ఇవ్వగా 20.11.2014 నుండి 22.11.2014 వరకు రెండో బ్యాచ్‌గా కర్నూలు జిల్లా జెడ్.పి.టి.సిలు ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో పంచాయతీరాజ్ చట్టం 1994 జిల్లా పరిషత్ వివిధ అంశాలు అధికారాలు, విధులు బాధ్యతలు నైతిక విలువలు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక స్వచ్ఛభారత్, త్రాగునీరు తదితర విషయాలను గూర్చి శిక్షణను నిర్వహించడం జరిగింది.

*- సి.ఎం.పి.*

# 'రొమ్ము క్యాన్సర్' పై అవగాహన సదస్సు

మనిషికి ఆరోగ్యమే మహాభాగ్యం అనినానుడి. ఆ నానుడు తల్లినుండి పిల్లలకు సంక్రమిస్తుంది. తల్లి, తండ్రి ఆరోగ్యంగా ఉంటే వారి సంతానం కూడా అదే ఆరోగ్యాన్ని దక్కించుకుంటుంది. ఆనందంగా జీవితాన్ని సాగించగలరు. అలాంటి సంతోషకరమైన జీవితం కావాలంటే తల్లి ఆరోగ్యం ఎంతో ముఖ్యం. అమ్మ అనారోగ్యం పాలయితే పిల్లలు కూడా దాని బారిన పడటానికి అవకాశం ఉంది.

మహిళ ఎదుర్కొనే ప్రాణాంతకమైన వ్యాధి క్యాన్సర్. ఆ క్యాన్సర్ రొమ్ములకు వస్తే చాలా ప్రమాదకరమైనది. కనుక ఆ రొమ్ము క్యాన్సర్ వ్యాధిని గూర్చి సెర్ప్ అనే సంస్థ అన్ని రంగాలకు చెందిన మహిళలలో అవగాహన కల్పించేందుకు 'రొమ్ము క్యాన్సర్ పై స్పృహ' అనే దానిపై ఒకరోజు సదస్సును అపార్డులో నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్రంలోని సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ (ఎస్ఈఆర్‌పి) అనే సంస్థ ద్వారా నవంబర్ 2న 600 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శి రేమండ్ పీటర్, ఐఏఎస్ ప్రారంభోపన్యాసం చేశారు. ఎస్ఈఆర్‌పి సి.ఇ.ఓ ఎ.మురళీ, ఐఏఎస్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ సురేష్ చంద్రా, ఐఎఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ- హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డాక్టర్ రఘురాం సి.ఇ.ఓ, ఉషాలక్ష్మీ బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ముఖ్యంగా కొన్ని విలక్షణమై, వినూత్నమైన విధానాలలో రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో కనుక్కుంటే కలిగే పెద్ద లాభాల గురించి స్పృహ కలిగించడం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తోందని వివరించారు.

ఈ కార్యక్రమాలు ఇట్లా కొనసాగుతూ ఉండగా, రాబోయే సంవత్సరాలలో మరొక కార్యక్రమం చేపట్టడానికి శ్రీకారం చుట్టింది. అది రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో కనిపెట్టడానికి సరళంగా, ఖరీదు తక్కువగా, ఆచరణకి సాధ్యంగా ఉండి, ఎక్కువ కాలం ఉపయోగపడే విధానం రూపొందించి, ఎక్కువ కాలం ఉపయోగపడే విధానం రూపొందించి, రొమ్ము స్క్రీనింగ్ చేయడం ద్వారా మహిళలకు ఈ విధానం పరిచయం చేసింది.

మన దేశంలో 10 నిమిషాలకు ఒకరు రొమ్ము క్యాన్సర్‌తో మరణిస్తున్నారనే వాస్తవాన్ని డాక్టర్ రఘురాం వివరించారు.

ఈ కార్యక్రమంలో సెర్ప్ సంస్థ ద్వారా వచ్చిన మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై పూర్తిగా అవగాహన కల్పించడంతో పాటు, శిక్షణలో పాల్గొన్న 600 మంది మహిళా కార్యకర్తలకు శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తల ద్వారా క్లినికల్ రొమ్ము పరీక్షలు నిర్వహించడం జరిగింది. శిక్షణ పొందిన మహిళా కార్యకర్తలు తెలంగాణా జిల్లాల్లోని గ్రామాల్లో గల ప్రతీ మహిళకు క్లిరికల్ రొమ్ము పరీక్షలు నిర్వహించాలనే ప్రణాళికలతో కార్యక్రమం ముగిసింది.

*- సి.ఎం.పి.*



Sthanika_BW_Dec14.indd 25 28/11/14 3:36 PM

# వర్షపాతం - పూర్వపరాలు

**ఆకాశం నుండి భూమిపైకి పడే నీటి బిందువుల ప్రక్రియను అవపాతం, వర్షం లేదా వానగా అభివర్ణిస్తారు. తెలుగుభాషలో వర్షం అనగా సంవత్సరం"అనే అర్థం కూడా ఉంది. ప్రతి సంవత్సరం వర్షాలు పడే కాలాన్ని 'వర్షాకాలం' అంటారు. వర్షం అనగా కురియడం లేదా నీళ్ళు చిలకరించడం అని అర్థం.**

**ఆకాశం నుండి కురిసిన వర్షం అంతా భూమికి చేరదు. కొంత శాతం వర్షం పొడి గాలి ద్వారా వర్షం పడుతూ ఉంటూనే గాలిలో ఆవిరైపోతుంది. కురిసిన వర్షం అంతా భూమికి చేరుకోపోవడాన్ని విర్గా అంటారు. ఇది వాలూ వరకు లోగల ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటుంది. వర్షాలు ఎలా సంభవిస్తాయి, ఎలా కురుస్తాయి, అసలు వర్షాలు సరిగా పడకపోవడానికి గల కారణాలు ఏమిటి ? దానిలో ప్రకృతి మరియు మానవుని పాత్ర ఎంత ఉందో తెలుసుకుందాం.**

ప్రకృతిలో జలచక్రంలో (వాటర్ సైకిల్) వర్షం ప్రధాన భూమిక వహిస్తుంది. నీరు సముద్రాల నుండి ఆవిరై, ఆ తేమ తిరిగి ఆకాశంలోకి ద్రవీభవించి ఏర్పడిన అవపాతం ఆకాశంలో తేలుతుంది.

ఆ అవపాతం వర్షంగా కురుస్తుంది. పడిన వర్షాలు నదుల్లోకి, సముద్రాల్లోకి తిరిగి చేరడం ద్వారా జలచక్రం పూర్తి అవుతుంది. మొక్కలు పీల్చుకున్న నీటిని శ్వాసక్రియ ప్రక్రియలో భాగంగా ఆవిరి రూపంలో వాతావరణంలోకి వదులుతాయి. ఆ విధంగా వాతావరణంలోకి చేరిన ఆవిరి ఇతర నీటి అణువులను కలిసి నీటి బిందువులుగా ఏర్పడుతాయి.

సాధారణంగా వర్షాన్ని అవపాత పరిమాణం మరియు అవపాతానికి కారణం అనే రెండు విషయాలతో వర్గీకరిస్తారు. అవపాత పరిమాణ ప్రకారం వర్షాన్ని ఈ క్రింది విధంగా విభజించారు.



- ★ అతి తేలికపాటి వర్షం-అవపాతం గంటకు 1 మి.మీ కంటే తక్కువగా ఉంటే.
- ★ తేలికపాటి వర్షం -అవపాతం గంటకు 1 మి.మీ కంటే తక్కువగా ఉండి 1 మి.మీ మధ్యలో ఉంటే.
- ★ ఒక మోస్తరు వర్షం - అవపాతం గంటకు 2 మి.మీ నుండి 5 మి.మీ మధ్యలో ఉంటే.
- ★ 4 భారీ వర్షం-అవపాతం గంటకు 5 మి.మీ నుండి 10 మి.మీ మధ్యలో ఉంటే.
- ★ అతి భారీ వర్షం - అవపాతం గంటకు 5 మి.మీ నుండి 10 మి.మీ మధ్యలో ఉంటే.
- ★ కుండపోత వర్షం (అత్యంత భారీ వర్షం) అవపాతం గంటకు 20 మి.మీ కంటే ఎక్కువగా ఉండటం

**వర్షమానము:** వర్షపాతాన్ని సాధారణంగా వర్షమానిక (రెయిన్ గేజ్) తో కొలుస్తారు. ఈ కొలతను ఒక చదరం మీద సేకరించిన నీటి యొక్క లోతుగా వ్యక్తీకరిస్తారు. 0.1 మి.మీ. లేదా 0.01 అంగుళాలు ఖచ్చితత్వంలో వర్షాన్ని కొలవగలరు.

వర్షం వచ్చే విధానాన్ని బట్టి వర్షాన్ని 3 విధాలుగా వర్గీకరిస్తారు.

1. పర్వతీయ వర్షపాతం
2. సంవాహణ వర్షపాతం
3. చక్రవాత వర్షపాతం

### పర్వతీయ వర్షపాతం

సముద్రాలు మరియు భూభాగం సూర్యరశ్మిని గ్రహించి వేడెక్కటంలో గల భేదాల మూలంగాను, నిరంతరం వీచే ప్రపంచ పవనాల మూలంగా సముద్రాల ఉపరితలం నుండి భూభాగం మీదికి తేమతో కూడిన గాలులు వీస్తాయి. ఇటువంటి పవన మార్గానికి అడ్డంగా ఎత్తైన కొండగానీ, పర్వతంగానీ, వాలు ఎక్కువ ఉండే పీఠభూమి అంచుగానీ అడ్డు తగిలినప్పుడు తేమలో కూడిన గాలి ఎత్తుగా ఉండే అడ్డంకి దాటడానికి పైకి లేస్తుంది.

గాలి పైకి వెళ్ళే కొద్ది వాయు పీడనం తగ్గడం మన వ్యాకోచిస్తుంది. వాయు నియమాల ప్రకారం వ్యాకోచించే గాలి యొక్క ఉష్ణోగ్రత తగ్గుతుంది. దాని ఫలితంగా సాపేక్ష ఆర్ధ్రత పెరిగి, గాలిలలోని నీటి ఆవిరి, నీటిబిందువులుగా ద్రవీభవించి మేఘాలుగా



Sthanika_BW_Dec14.indd 26 28/11/14 3:36 PM

హిమాలయాల్లో దక్షిణ ప్రాంతంలో మేఘాలయ రాష్ట్రంలో గల చిరపుంజి ప్రాంతం ప్రపంచంలో అత్యధిక వర్షపాతం గల ప్రదేశంగా నమోదు అయింది. ఈ మధ్యనే దీనికి సమీపంలో గల మాసిన్రం ఈ రికార్డ్‌ను కైవసం చేసుకుంది. అయితే మాషినంలో వర్షపాతం నమోదు చేయడానికి వాతావరణ కేంద్రం లేకపోవడం వలన ఇప్పటివరకు చిరపుంజినే అత్యధిక వర్షపాతం గల ప్రదేశంగా పరిగణించబడుతుంది.

తయారు అవుతాయి. మేఘాలు తేలుతూ ఉండటానికి బరువైనప్పుడు వర్షం సంభవిస్తుంది.

### సంవాహన వర్షపాతం

పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే ఉష్ణమండల ప్రాంతాల్లో మరియు సమశీతోష్ణ ప్రాంతాల్లో వర్షాలు సంభవిస్తాయి. ఎత్తుకు వెళ్ళే కొద్ది, వాయు పీడనం తగ్గడం వలన గాలి వ్యాకోచిస్తుంది. దాని వలన గాలి యొక్క ఉష్ణోగ్రతలు తగ్గి, సాపేక్ష ఆర్ద్రత పెరిగి, నీటి ఆవిరి నీటి బిందువులుగా ద్రవీభవించి పేరుకపోయిన అస్థిరమైన మేఘాలు ఏర్పడుతాయి. ఇవి బరువెక్కి వర్షాన్నిస్తాయి. సంవాహన వర్షపాతంలో కుంభవృష్టి లేదా వడగండ్ల వానలు కురుస్తాయి.

### చక్రవాత వర్షపాతం

ఒక చక్రవాతం గానీ, అల్పపీడనంగానీ ఒక ప్రదేశం మీదుగా పయనించేటప్పుడు ఈ రకమైన వర్షపాతం సంభవిస్తుంది.

భారతదేశంలో ముఖ్యంగా మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పూర్వం వర్షాన్ని వ్యవసాయ సంబంధంగా కొలిచేవారు. శరీరం మీద పడే వానను తడిచే వాన గాను దీనినే బట్ట తడపు వాన అని, నాగలితో దున్నే పదును పడితే - దుక్కి వర్షం అని, మడిగట్టు నిండే వానపడితే దుక్కి వర్షం అని పిలిచేవాళ్ళు.

### వర్షాలు్ వ్యవసాయం

వర్షాలు వ్యవసాయాన్ని చాలా ప్రభావితం చేస్తాయి. అన్ని మొక్కలు జీవించడానికి కొంతైనా నీరు అవసరం. వర్షం అనేది నీరు అందజేయడానికి చాలా సులువైన పద్ధతి. కాబట్టి వ్యవసాయానికి చాలా ఉపయోగకరమైనది. సాధారణంగా ఒక క్రమపద్ధతిలో పడే వర్షాలు మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి దోహదపడ్తాయి. కాని అతివృష్టి, అనావృష్టి ఈ రెండూ కూడా మొక్కల పెరుగుదలకు ఆటంకం కలుగజేస్తాయి. కరువు పరిస్థితుల్లో పంటలు పెద్ద ఎత్తున నాశనం అవుతాయి. విపరీతమైన తడి వలన హానికరమైన శిలీంధ్రాలు ఎక్కువ

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఆయా సంస్కృతుల్లో వర్షాలపై భిన్న అభిప్రాయాలు వున్నాయి. సమశీతోష్ణస్థితి కలిగిన ఐరోపాలో వర్షాన్ని దు:ఖ సూచకంగా పరిగణిస్తారు. ఇలాంటి ధోరణి వలననే" రెయిన్ రెయిన్ గో అవే") అనే పిల్లల రైమ్స్ వచ్చాయి.

ఎల్‌నినో అంటే.. స్పానిష్ భాషలో లిటిల్‌బాయ్ అని అర్థం. దక్షిణ అమెరికా పశ్చిమ తీరాన వందల సంవత్సరాల క్రితం జాలర్లు తొలిసారిగా ఎల్‌నినో ను గుర్తించారు. దక్షిణ అమెరికా పశ్చిమ తీరంలోని పసిఫిక్ మహాసముద్రంలో నీటి ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా అసాధరణంగా పెరగడాన్ని ఎల్‌నినో అంటారు. సాధారణ ఉష్ణోగ్రత కంటే 2 నుండి 3 డిగ్రీల ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పెరుగుతుంది. సాధారణ పరిస్థితుల్లో వేడి సముద్ర గాలులు తూర్పు, మధ్య పసిఫిక్ నుండి ఇండోనేషియా, ఆస్ట్రేలియా వైపు వీస్తాయి. ఎల్‌నినో సమయంలో మాత్రం తూర్పు, మధ్య పసిఫిక్ సముద్ర ప్రాంతాల్లో అసాధరణంగా సముద్ర ఉపరితలం వేడెక్కడం దాని ప్రభావం ద్వారా అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో విపరీత వర్షపాతం నమోదు కావడం తత్ఫలితంగా పశ్చిమ పసిఫిక్ ప్రాంతమంతా చల్లగా ఉంటూ భారతదేశం, ఇండోనేషియా, ఆస్ట్రేలియా ప్రాంతాల్లో రుతుపవనాలు బలహీనపడి వర్షపాతం తగ్గుతుంది.

అవుతాయి వివిధ మొక్కల జాతులు పెరగడానికి వివిధ మొత్తాలలో వర్షపాతం అవసరం.

### వర్షాలు సరిగా పడకపోవడానికి గల కారణాలు

వాతావరణంలో జరిగే మార్పులు అనుహ్యాంగా ఉంటాయి. వేల లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్రాల్లో జరిగే మార్పులు మన భారతదేశంలో వర్షంపై ప్రభావం చూపిస్తాయంటే అతిశయోక్తిగా ఉంటుంది. మన భారతదేశంలో వాతావరణానికి ఒక పద్ధతి ప్రకారం నమోదు చేయడం ప్రారంభించిన తర్వాత, మనదేశంలో నాలుగు నుండి ఐదు సంవత్సరాలకొకసారి ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతున్నట్లు గమనించడం జరిగింది.

### భారతదేశంలో వ్యవసాయంపై ప్రభావం

మనదేశ వ్యవసాయ రంగాన్ని తక్కువస్థాయి నుండి తీవ్ర స్థాయిలో ప్రభావితం చేసే అంశాల్లో ఎల్‌నినో ఒకటి. ఎల్‌నినో సాధారణంగా 3 నుండి7 సంవత్సరాల కొకసారి సంభవిస్తూ ఉంటుంది. మన దేశ రుతుపవనాల కాలంలో దీని ప్రభావం ద్వారా పంటల దిగుబడి దారుణంగా దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది. దీని వలన వ్యవసాయ ఆదాయం తక్కువైతే, ఇది అనేక రంగాలపై దుష్ప్రభావం చూపుతుంది. 1991 నుండి ఇప్పటి వరకు 7 ఎల్‌నినో ప్రభావాలు ఏర్పడ్డాయి.

కాని ఈ ఏడింటిలో కేవలం రెండు మాత్రమే తీవ్రమైన కరువు పరిస్థితులకు దారి తీసాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలల్లో జూన్ సెప్టెంబర్ మధ్య నైరుతి రుతుపవనాల ప్రభావం అధికంగా ఉంటుంది. తెలంగాణ ప్రాంతంలో నైరుతి రుతుపవనాలు, కోస్తా రాయలసీమల్లో ఈశాన్య రుతుపవనాలు అధికంగా ప్రభావం చూపిస్తాయి.

*– రాపాక ఝాన్సీరాణి,*
*ట్రైనింగా ఆఫీసర్, అపార్డ్*



Sthanika_BW_Dec14.indd 27 28/11/14 3:36 PM




# హైదరాబాద్ ఖ్యాతిని పెంచిన మెట్రో పోలీస్ ప్రపంచ కాంగ్రెస్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం మెట్రో పోలీస్ ప్రపంచ కాంగ్రెస్‌కు ఆతిథ్యమిచ్చింది. దీనిలో 55 దేశాలు ఎన్నో నగరాల ప్రతినిధులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్ ఖ్యాతి మరింతగా పెంచింది.

ఒక్క ముక్కలో చెప్పుకోవాలంటే, ఈ సదస్సు మనకు సంబంధించినంత వరకు హైదరాబాద్ చుట్టూనే ప్రదక్షిణం చేసింది. ముందు ముందు మన హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా విఖ్యాతి చెందుతుంది అనేందుకు ఈ తొలి అడుగే ప్రత్యక్ష సాక్ష్యం.

మనదేశం మాత్రమే కాదు, చాలా ప్రపంచ దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు పరుగులు తీస్తున్నాయి. ఈ పరుగులతో పాటుగానే అన్ని దేశాలలో పట్టణీకరణ, నగరీకరణ పెరిగిపోతోంది. అదే క్రమంలో పట్టణ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలూ పెరుగుతున్నాయి.

మౌలిక సదుపాయాల మొదలు రవాణా, గృహవసతి, తాగునీరు. ఈ అన్నింటిని మించి పారిశుద్ధ్యం, ఆధునిక విద్య, వైద్య సదుపాయాల కల్పన వరకు అన్నీ సమస్యలే అన్న విధంగా పరిస్థితి మారుతూ వస్తోంది.

ఈ నేపథ్యంలో మన హైదరాబాద్ నగరంలో అక్టోబర్ 6 నుంచి ఐదు రోజుల పాటు జరిగిన పదకొండవ వరల్డ్ మెట్రో పోలీస్ కాంగ్రెస్‌కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమస్యలను లోతుగా చర్చించడమే కాకుండా సరైన పరిష్కార మార్గాలను సదస్సు సూచించింది. సమిష్టి లక్ష్యాలను నిర్దేశించుకుంది.

ఇదొకటి అయితే 55 కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ సదస్సుకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వడం ఒక విశేషం. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం హైదరాబాద్ నగరంలో జరిగిన తొలి అంతర్జాతీయ సదస్సు ఇదే కావడం, మన దేశంలో జరిగిన తొలి మెట్రో పోలీస్ సదస్సు కొత్త రాష్ట్ర రాజధానిలో జరగడం కూడా మరో విశేషంగానే చెప్పుకోవచ్చును.

ఈ సదస్సులో హైదరాబాద్ నగర మేయర్ మజీద్ హుస్సేన్ సహా ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన నగర మేయర్లు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. మన దేశం నుంచి ఇంచు మించుగా అన్ని నగరాల మేయర్లు ఇతర పుర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సదస్సు నగరీకరణ అనివార్యతను గుర్తిస్తూనే, నగరాలు కేవలం ధనిక వర్గాలకు, ఉన్నత స్థాయి విద్యావంతులకు మాత్రమే కాదని, గ్రామాల నుంచి నగరాలకు వలస వచ్చే పేదలకు కూడా నగరాలలో జీవించే హక్కు అధికారం ఉండాలని నొక్కి చెప్పింది.

అందుకే 'అందరికి కోసం నగరాలు' అన్నదే మెట్రోపాలీస్ నినాదమైంది. అందుకు తగ్గట్టుగానే సన్నాహక సమావేశం మొదలు చివరిదాకా నగరంలో పారిశుద్ధ్యం, అందరి నివాసం, యువత - ఉపాధి, నగర జీవనం - గ్రామీణ పరిస్థితులు వంటి పలు అంశాలపై చర్చలు జరిగాయి.



Sthanika_BW_Dec14.indd 28 28/11/14 3:36 PM

నిజానికి, ఆ సదస్సు నగరాల్లో మురికి వాడల పరిస్థితుల పై చర్చతోనే ప్రారంభమైంది. అక్టోబర్ 6 తేదీన జరిగిన సన్నాహక సమావేశంలో హైదరాబాద్‌కు చెందిన బాలలు రాజకుమార్, మాలతి యాదవ్‌తో సహా వివిధ ప్రాంతాలకు చెందిన బాలలు, నగరాల్లో మరీ ముఖ్యంగా మురికి వాడల్లో ప్రజలు అందునా బాలలు ఎదుర్కునే సమస్యలను అనుభవ పూర్వకంగా వివరిస్తూ, పరిష్కార మార్గాలను కూడా వారే సూచించారు.

ఇక అసలు విషయంలోకి వస్తే ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యతనిచ్చాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ లాంఛనంగా ప్రారంభించిన సదస్సు ముగింపు సమావేశంలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్వయంగా పాల్గొని చక్కని దిశానిర్ధేశం చేశారు.

అలాగే ప్రారంభ సదస్సులో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం కీలకోపన్యాసం చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎం. వెంకయ్య నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కె. తారక రామరావు, మరెందరో కేంద్ర రాష్ట్ర ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాట్లాడుతూ, అందరి కోసం నగరాలు అంటే ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల నగరాలు అంటూ నగరాలు ఎలా ఉండాలో, నగర జీవనంలో ప్రజల భాగస్వామ్యం ఏవిధంగా ఉండాలో చాలా చక్కగా వివరించారు. నగరానికి కొత్త నిర్వచనాన్ని ఇచ్చారు. తొలి పలుకులలోనే పతాక సన్నివేశాన్ని ఆవిష్కరించారు.

ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఒక్క మనదేశానికి మాత్రమే కాదు, ప్రపంచ దేశాలకు భారతీయ అంతరాత్మను రుగ్వేద ఆధారంగా ఆవిష్కరించారు. "విశ్వంలోని అన్ని వైపుల నుంచి ఆలోచనలు వచ్చుగాక" అన్న రుగ్వేద మంత్రాన్ని గుర్తు చేస్తూ మెట్రో పోలీస్ ప్రపంచ కాంగ్రెస్‌లో వచ్చిన అన్ని ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

అంతేకాదు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తమ విశేష అనుభవాన్ని రంగరించి పట్టణ, నగర పాలక సంస్థలకు పారిశుధ్యమే తొలి సవాల్ అని ఒక నిండైన సత్యాన్ని నిర్మొహమాటంగా సదస్సు ముందుంచారు.

అదే క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోది మానస పుత్రిక 'స్వచ్ఛ భారత్' కార్యక్రమం విశేషతను ప్రస్తుతించారు. అందరికీ మరుగుదొడ్లు ప్రధాన లక్ష్యంగా ప్రారంభమైన 'స్వచ్ఛభారత్' అభియాన్ శుభ్రమైన నగరాలు, పట్టణాలకు బాటలు వేస్తుందని రాష్ట్రపతి అన్నారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం దేశంలో 500 పట్టణాలు, నగరాల అభివృద్ధికి చేపట్టిన పట్టాణాభివృద్ధి జరగాలని సూచించారు. అలాగే ఒక్క మనదేశంలోనే కాకుండా అనేక ప్రపంచ దేశాల్లో మహిళల భద్రత ప్రభుత్వాలకు ప్రధాన సవాలుగా మారిందని అంటూ ప్రజా భద్రతకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

సదస్సు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ నరసింహన్, పట్టణా భివృద్ధి శాఖ మంత్రి ఎం. వెంకయ్యనాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూధనాచారి నగరీకరణకు అనుగుణంగా సౌకర్యాలు వసతుల కల్పన పెరగ వలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అదే విధంగా ప్రజల భాగస్వామ్యం కూడా పెరగాలని అన్నారు. నగరాలను పచ్చదనంతో నింపాలని, పరి శుభ్రంగా ఉంచాలని ఈ బృహత్తర కార్యక్రమంలో యువత కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మానస పుత్రిక 'స్వచ్ఛ భారత్' అభియాన్ సంకల్ప లక్ష్యాలను, ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్య అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. పట్టణాలు నగరాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులు కలిపించాలంటే శాటిలైట్ టౌన్ షిప్‌ల ఏర్పాటు మాత్రమే పరిష్కారమని గవర్నర్ నరసింహన్ సూచించారు.

అలాగే ప్రజల ఆరోగ్య పరిరక్షణ, సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం, కాంక్రీట్ జంగల్‌గా మార్చకుండానే అందరికి గృహ వసతి కలిపించడం శాటిలైట్ టౌన్ షిప్స్ ద్వారానే సాధ్యమని గవర్నర్ నరసింహన్ అన్నారు.

ఇలా ఐదు రోజుల పాటు సాగిన మెట్రో పోలీస్ సదస్సుకు ముందుగా అనుకున్నట్లుగా కొత్త రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర రాజధాని ఆతిథ్యం ఇవ్వడం ఒకత్తు అయితే, ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు, ఐటీ శాఖ మంత్రి కె.తారకరామరావు ఆవిష్కరించిన హైదరాబాద్ నగర భవిష్యత్ సుందర స్వరూపం ఒక్కటి ఒక ఎత్తుగా నిలిచింది.

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే మేటి నగరంగా తీర్చిదిద్దుతామని, అందుకు తగిన విధంగా ప్రణాళికను రూపొందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే, కొత్త రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలను అభివృద్ధి చేస్తామని అందుకు తమ వద్ద స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఐటీ శాఖ మంత్రి తారక రామరావు హైదరాబాదును ఐటీ హబ్‌గా, పరిశ్రమలకు పట్టుకొమ్మగా మారుస్తామని పేర్కొన్నారు.

మొత్తంగా చూస్తే, హైదరాబాద్ నగరంలో ఐదు రోజుల పాటు జరిగిన మెట్రో పోలీస్ అంతర్జాతీయ సదస్సు ఆతిధ్య నగరం హైదరాబాద్‌కు కొత్త కాంతులు తెచ్చింది, అందులో సందేహం లేదు. మెట్రో పోలీస్ ప్రెసిడెంట్ తమ ప్రారంభ ముగింపు ఉపన్యాసాలలో హైదరాబాద్ ఆతిధ్యాన్ని మరిచిపోలేమని, అలాగే హైదరాబాద్ నగరం ఎంతో వేగంగా అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందనడంలో సందేహం లేదని అన్నారంటే, సదస్సు నిర్వహణ ఎంత చక్కగా సాగిందో వేరే చెప్పనక్కర్లేదు.

*-ఎన్.పి.ఆర్*



Sthanika_BW_Dec14.indd 29 28/11/14 3:36 PM

జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణా రాష్ట్ర మొదటి బడ్జెట్‌ను ఆ రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఈటెల రాజేందర్ నవంబర్ 5 న రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టారు.

తెలంగాణా ఉద్యమ స్ఫూర్తిని, తెలంగాణా రాష్ట్ర సమితి ఎన్నికల ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు అర్థమవుతుంది. ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరచేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది.

ఈ బడ్జెట్‌ను ప్రజాధనాన్ని న్యాయబద్ధంగా వినియోగించాలనే స్పృహతో, అంత:కరణ శుద్ధితో నిజాయితీగా రూపకల్పన చేసినట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు.

"బడ్జెట్ అంటే అంకెల కసరత్తుగా చూడడం లేదు. తెలంగాణా ప్రజల కలలను సాకారం చేసే సజీవ ఆర్థిక కరదీపికగా భావించాం. బంగారు తెలంగాణా స్వప్నం సాకారమయ్యేందుకు చేసే సుదీర్ఘ ప్రయాణంలో ఇది తొలి అడుగు. ప్రజల భాగస్వామ్యంతో లక్ష్యాన్ని చేరుకుంటాం" అని తెలంగాణా రాష్ట్ర ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.



సాగునీటి ప్రాజెక్టుల నుంచి వేడిశాతం నీటిని తీసుకొని గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా రక్షిత మంచినీరు అందదించాలన్నది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. గ్రామాలలోని ప్రతివ్యక్తికి 100 లీటర్లు, పట్టణప్రాంతాలలోని ప్రతివ్యక్తికి 150 లీటర్ల స్వచ్ఛమయిన నీరు అందించాలన్నది ప్రభుత్వ ఆశయం. ఇందుకోసం కృష్ణా నది నుండి 41.7 టీఎంసీల నీటిని, గోదావరి నది నుండి 5 టీఎంసీల నీటిని వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టులకు ఉపయోగిస్తారు. ఇప్పటికే మంజూరైన త్రాగునీటి పథకాలకు సంబంధించి మరో రూ. 637 కోట్లను ప్రత్యేకంగా తెలంగాణా ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది. ఈ నిధుల్లో నుండి ప్రపంచ బ్యాంకు రుణం ద్వారా చేపట్టిన త్రాగునీటి పథకాలకు రూ. 194 కోట్లు, కేంద్ర పథకమైన జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకానికి రూ. 379 కోట్లు ఖర్చుచేస్తారు.

# ప్రజల కలల్ని సాకారం చేసే బడ్జెట్

తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ ఆ రాష్ట్రంలోని అన్ని వర్గాలను సంతృప్తి పరచేదిగా రూపొందించబడిందనడంలో ఎటువంటి సందేహంలేదు. ప్రస్తుత బడ్జెట్ డిసెంబర్ 1వ తేదీ నుండి మార్చి 2015 వరకూ అంటే కేవలం నాలుగు నెలలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ బడ్జెట్‌లో పన్నులు పెంచే యోచన ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపించడం లేదు. సహజంగానే ప్రజలు ఈ అంశాన్ని హర్షిస్తారు.

## త్రాగునీరుకు ప్రాధాన్యం

ప్రతి మనిషికి అవసరమయిన నిత్యావసరాలలో త్రాగునీరు మఖ్యమైనది. మనిషి ఆహారం లేకుండా కొంతకాలం బ్రతకగలడు. నీరు లేకుండా ఎక్కువకాలం బ్రతకలేడు. తెలంగాణాలోని అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉంది. తరుచుగా  అనేక ప్రాంతాలలో వర్షాభావ పరిస్థితులు ఉండడం వలన ప్రజలు తీవ్రమైన త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.

నల్లగొండ జిల్లా వంటి చోట త్రాగునీటిలో ఫ్లోరైడ్ ఉన్నందువలన ఆ ప్రాంత ప్రజలు అనేకరకాల జబ్బుల భారిన పడుతున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయ తలపెట్టిన వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యం కల్పించడం హర్షంచదగ్గది. రాబోయే నాలుగు సంవత్సరాలలో తెలంగాణాలోని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా నీరు అందించాలన్నది వాటర్‌గ్రిడ్ లక్ష్యం. ఈ ప్రాజెక్టు అమలుకు ప్రాథమిక వ్యయ అంచనాల ప్రకారం 25 వేల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ అమలుకు రెండు వేలకోట్ల రూపాయలను కేటాయించారు. ఈ మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన ఐదునెలలో ఖర్చుచేస్తారు.

## వ్యవసాయరంగానికి భారీగా కేటాయింపులు

తెలంగాణ ప్రాంతంలోని ఎక్కువమంది గ్రామీణుల జీవనోపాధి వ్యవసాయం. దురదృష్టవశాత్తు ఈనాడు వ్యవసాయరంగం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. అతివృష్టి, అనావృష్టి, ఎరువుత కొరత, కరెంటు కష్టాలు తెలంగాణా రైతులను అనే కష్టాలకు గురి చేస్తున్నాయి. తెలంగాణాలో సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయాన్ని మళ్ళీ లాభసాటిగా చేసేందుకు బడ్జెట్‌లో అనేక సాకారాత్మక చర్యలను ప్రకటించడం జరిగింది. బడ్జెట్‌లో సంక్షేమం రంగం తర్వాత అత్యధిక కేటాయింపులు వ్యవసాయరంగానికి చేయడం వల్ల కొంతమేర తెలంగాణా రైతుల కష్టాలు గట్టెకుతాయి.

ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రూ. 8,511 కోట్లు కేటాయించారు. ఇందులో ప్రణాళికా వ్యయం రూ. 3,061 కోట్లు కాగా, ప్రణాళికేతర వ్యయం రూ. 5,499 కోట్లు.

భారతదేశంలో తెలంగాణాను విత్తన భాండాగారంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో ఇందుకోసం బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించారు. వ్యవసాయ రైతులకు ఎక్కువ లాభం రావాలంటే వ్యవసాయాన్ని యాంత్రీకరించాలి. ఈ విషయాన్ని గమనించిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆధునికశాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు మరింత చేరువ చేసేందుకు వీలుగా వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 100 కోట్లు బడ్జెట్‌లు ప్రతిపాదించారు.

ఒక్కో రైతుకు  లక్ష రూపాయల వరకూ పంటరుణం మాఫీ చేస్తామని ఎన్నికల్లో చేసిన వాగ్దానానికి అనుగుణంగా తెలంగాణా ప్రభుత్వం



Sthanika_BW_Dec14.indd 30 28/11/14 3:36 PM

## 2014-15 తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ ప్రధానాంశాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మొత్తం బడ్జెట్ | 1,00,637.96 | నగరానికి కేటాయించిన | | ఫాస్ట్ | 2734.95 |
| ప్రణాళిక | 48,648.47 | నిధులు (రూ॥కోట్లలో).... | | దళితులకు భూమికొనుగోలు | 1000 |
| ప్రణాళికేతర | 51,989.49 | వైద్యం | 640 | ఆర్అండ్‌బి రోడ్లు | 2000 |
| ప్రణాళిక వ్యయంలో- | | త్రాగునీరుపారిశుధ్యం | 600 | పంచాయతీరాజ్‌రోడ్లు | 2000 |
| ఎస్సీ ఉప ప్రణాళిక | 7579.45 | మెట్రో రైలు ప్రాజెక్టు | 416.67 | కళ్యాణలక్ష్మి | 330 |
| ఎస్టీ ఉప ప్రణాళిక | 4559.81 | ఎం.ఎం.టీ ఎస్ రెండోదశ | 20.83 | కృష్ణా -గోదావరి నీటి | 581 |
| ప్రాధాన్యతా రంగాల వారీగా | | స్లమ్‌ఫ్రీ సిటీ | 250 | నీటి సరఫరా పథకాలు | |
| ప్రణాళికా వ్యయం(రూ.కోట్లలో) | | అర్బన్ కమ్యూనిటీ | | గ్రేటర్‌లో మురికివాడల నిర్మూలన | 250 |
| గ్రామీణాభివృద్ధి | 8092 | డెవలప్‌మెంట్‌మెంట్ | 35 | హరితావనం | 300 |
| సాగునీటి రంగం | 6500 | విద్యుత్‌రంగం | 216 | తెలంగాణా అమరవీరుల | |
| సంక్షేమం | 6907.85 | ఆర్టీసీబస్సులకొనుగోలు | 100 | కుటుంబాలకు | 100 |
| పట్టణాభివృద్ధి | 4179.08 | గ్రీన్‌వారేజ్ | 250 | యాదగిరి గుట్ట అభివృద్ధికి | 100 |
| వ్యవసాయం, అనుబంధరంగాలు | 3061.71 | హరితహారం | 25 | నిమ్స్ | 200 |
| సామాజిక భద్రతా-సంక్షేమం | 1442.64 | తెలంగాణా కల్చరల్ | | ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు | 200 |
| బి.సీ. సంక్షేమం | 1840 | సెంటర్ నిర్మాణం | 15 | నియోజకవర్గ అభివృద్ధి పథకం | 234 |
| విద్య | 3663.26 | సాంస్కృతిక వాత్సవాలు | 70 | పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహకాలు | 355 |
| వైద్యం | 2282.86 | ఉస్మానియా విశ్వవిద్యాలయం | 170 | పరిశ్రమలకు విద్యుత్ రాయితీ | 200 |
| నీటి సరఫరా, పారిశుద్ధ్యం | 2914.78 | ముఖ్యపథకాలకూ కేటాయింపులు | | సోలార్ పంపు సెట్లకు | 200 |
| పరిశ్రమలు | 1165.75 | రుణమాఫీ | 4250 | సీ.ఎం. ప్రత్యేక అభివృద్ధినిధి | 500 |
| రవాణా | 2295.55 | వాటర్‌గ్రిడ్ | 2000 | మార్కెట్ డొక్యనిధి | 400 |
| గృహనిర్మాణం | 1004 | సంక్షేమ పింఛన్లు | 1689.99 | సూక్ష్మసేద్యం | 250 |

ఇప్పటికే రూ. 4250 కోట్లను బ్యాంకులకు విడుదల చేయడం జరిగింది. వాటికి బడ్జెట్‌లో కేటాయింపు చూపింది. ప్రభుత్వం ఈ సంవత్సరం ఒక్కోరైతుకు బాకీలో 25 శాతం ప్రభుత్వం చెల్లిస్తుంది. నిధులు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో కేటాయిస్తారు.

వ్యవసాయరంగంలోని అనుబంధ రంగాలకు కూడా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. పూలు, కూరగాయల దిగుబడులు పెంచెందుకూ వెయ్యి ఎకరాల్లో పాలీహౌస్ నిర్మాణానికి సుమారు రూ. 37 లక్షల ఖర్చవుతుంది. సూక్ష్మ సేద్యం పథకం కింద బిందు, తుంపర్ల పరికరాల ఏర్పాటుకు రైతులకు రాయితీలిచ్చేందుకు రూ. 250 కోట్లు కేటాయించారు.

తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా బోరునీటి ద్వారా వ్యవసాయం చేయడం వలన సూక్ష్మ సేద్య, బిందుసేద్య పథకం ప్రాముఖ్యాన్ని కలిగి ఉంది. తెలంగాణా రాష్ట్రం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నందున వ్యవసాయ బోర్లకు సౌర విద్యుత్ పరికరాలను అమర్చడం అవసరం. సౌరవిద్యుత్ పరికరాల ఏర్పాటుకు అయ్యే వ్యయంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాయితీని భరించేందుకూ రూ. 200 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఈ సంవత్సరం తొలుత 1500 బోర్లకు ఈ పరికరాలు అమర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

### ప్రతి ఎకరా భూమికి నీరు

బీడు వారిన తెలంగాణా వ్యవసాయ భూములను సస్యశ్యామంల చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం. ఇందుకోసం వినూత్న ప్రణాళికతో రాష్ట్రంలోని ప్రతి ఎకర భూమికి నీరందించి రైతుల కళ్ళల్లో వెలుగులు నింపేందుకు సాగు నీటిరంగానికి బడ్జెట్‌లో పెద్ద పీటవేశారు. తెలంగాణా రాష్ట్ర బడ్జెట్‌లో నీటి పారుదల రంగానికి రూ. 9,407, 20 కోట్లు కేటాయించారు. ఇందులో ప్రణాళికా వ్యయం రూ. 6,500 కోట్లు కాగా, ప్రణాళికేతర వ్యయం రూ. 2,907,20 కోట్లు. ప్రణాళికా వ్యయంలో భారీ నీటిపారుదల శాఖకు రూ. 4,500 కోట్లు, చిన్ననీటి పారుదలశాఖ రూ. 2,016 కోట్లు కేటాయించారు.

కాకతీయుల కాలం నుంచి తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయానికి వెన్నుముకగా ఉన్న గొలుసు కట్టు చెరువుల పునరుద్ధరణ ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రాధాన్యాన్ని కల్పించింది. ఇందుకోసం రెండువేల కోట్లను ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించారు. తెలంగాణలోని 45 వేలకు పైగా చెరువులను వచ్చే ఐదు సంవత్సరాలలో బాగు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యసాధనలో భాగంగా ప్రతి సంవత్సరం తొమ్మిది వేల చెరువులను పునరుద్ధరించడం జరుగుతుంది.

తెలంగాణా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కేంద్రం చెరువు. ప్రాచీన చరిత్రలో తెలంగాణాను చెరువుల దేశంగా పేర్కొన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణకు పూనుకోవడం శుభసూచకం.

తెలంగాణా రాష్ట్ర తొలిబడ్జెట్‌లో పల్లెల ప్రగతికి బాటలు వేయడం జరిగింది. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఆర్థిక మంత్రి రూ. 10,889.76కోట్లు కేటాయించారు. 'మన ఊరు- మన ప్రణాళిక', 'సమగ్ర కుటుంబ సర్వే' వివరాల ప్రాతిపదికన ప్రాధాన్య క్రమంలో బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. తెలంగాణా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మెప్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ బడ్జెటును రూపొందించింది తెలంగాణ ప్రభుత్వం.

***- డా॥ పులకంటి మోహనరావు***

*అసోసియేట్ ప్రొఫెసర్, రైల్వే డిగ్రీ కళాశాల,*

*సికింద్రాబాద్*



Sthanika_BW_Dec14.indd 31 28/11/14 3:36 PM

# 'ఎయిడ్స్' వ్యాధి బారి నుండి బయట పడాలి

'ఎయిడ్స్' ఒక ప్రాణాంతకమైన వ్యాధి. ఇది ఒకరి నుండి ఒకరికి అక్రమ సంబంధాల వలన సంక్రమిస్తుంది. ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన వారికి మందులులేవు. కేవలం నివారణ తప్ప. ఎయిడ్స్ సోకిన వారినుండి ఒకరికొకరు తాకితే రాదు. కేవలం 'సెక్స్'వల ననే వస్తుంది. బ్లేడులు ద్వారా, రక్తం ద్వార లేదా వారితో లైంగిక చర్యల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది. అయినా ఎయిడ్స్‌ను నియంత్రించకలిగి నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ఎయిడ్స్ వ్యాధికి పెద్ద చరిత్ర ఉంది. మన దేశంలో కూడా పూర్వకాలంలో 'రాచపుండు వ్యాధి లేదా పెద్ద రోగం వచ్చేది' అనేవారు. ఆ రాచపుండు ద్వారా చాలామంది ప్రాణం పోతుందనేవారు.

అంతేగాక ఆ రాచపుండు వంశ పారంపర్యంగా కుటుంబంలో వారికి వస్తుందని ప్రజల నోట్లో నానేడిది. ఈ రాచపుండు సోకితే మందులకు లొంగదని వ్యాధి సోకిన వారు చనిపోతారని ప్రచారంలో ఉండేది.

అదేవిధంగా ఈ రాచపుండు వ్యాధులు సోకకుండా గ్రామాలలో ప్రచారం ఉండేది. కచేరి చావిడి వద్ద, రచ్చబండ వద్ద కలిసినపుడు ఒకరి నుండి ఒకరికి నోటిమాట ద్వారా తెలియచేయబడేది.

ఈ ఎయిడ్స్ వ్యాధి మొదట మామూలుగా ఉండి తర్వాత తీవ్ర రూపం దాల్చుతుంది. కాబట్టి దీనిని నివారించడం మనందరి బాధ్యతగా ప్రజలకు గుర్తు చేయాలి. హెచ్.ఐ.వి. వైరస్ ద్వారా శరీరంలోకి సంక్రమిస్తుందని, ఎయిడ్స్ ప్రతి వారిలో హెచ్. ఐ.వి. వైరస్ ఉంటుందని కాని హెచ్.ఐ.వి వున్న వారందరిలో ఎయిడ్స్ రాకపోవచ్చనని చెప్పాలి.

ఈ ఎయిడ్స్ దినాన్ని డిసెంబర్ 1, 2014 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుతారు. ఎయిడ్స్ ఒక సామాజిక సమస్యగా మారిందని, ఈ వ్యాధికి చికిత్స లేనందున దీనిని వారించడమే నియంత్రణ మార్గం. అందువలన ప్రచార అవసరం చాలా అవసరం. ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించటానికి అంగన్‌వాడి పనివారు, గ్రామస్తులు కలిసి పనిచేయాలి.



ప్రపంచ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న వ్యాధి ఎయిడ్స్ 1980 దశకం పాశ్చాత్యదేశాలను భయభ్రాంతులను చేసింది. 1989 నాటికి ఇండియాలో ఈ వ్యాధిగ్రస్తులు ప్రవేశించారు. విదేశాల నుండి సంక్రమించి నదే.

టూరిజం అభివృద్ధి చెందడంతో ఈ వ్యాధి కూడా మన రాష్ట్రానికి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్‌వ్యాధిలో రెండో స్థానంలో ఉంది. ఈ వ్యాధి ఎక్కువుగా రక్తమార్పిడి వలన ఒకరి నుండి మరొకరికి సోకిందని అంటారు.

ఈ వ్యాధి మనదేశంలో మొదట 1986లో ఉందని తెలిసింది. ముంబాయి, మద్రాన్, మణిపూర్‌లు మూల కేంద్రాలుగా ఎయిడ్స్ వ్యాపించినట్లు నిర్ధారణ అయింది.

1989 నాటికి దేశాలలో 60 వేల మంది పేషంట్లుండగా మనదేశంలో కూడా ఈ వ్యాధి గ్రస్తులు పెరిగారు. మనదేశంలో 13 ఆసుపత్రులు, కళాశాలలు ప్రస్తుతం ఎయిడ్స్ రోగులకు చికిత్సా సౌకర్యాన్ని అందిస్తున్నారు. రోజు రోజుకు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పెరగడం వలన ప్రపంచ ఆరోగ్య సంస్థ నిధులతో ఇండియాలో కూడా ఎయిడ్స్ నియంత్రణ జాతీయ సంస్థను (ఎన్ఏఎసి) ను ప్రభుత్వం నెల కొల్పి ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించేందుకు చర్యలు తీసుకొంటుంది.

ఈ వ్యాధి నివారణకు పంచాయతీరాజ్ సంస్థల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకం. ప్రజా ఆరోగ్య పరిరక్షణ, ఎయిడ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ సంస్థల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యం. పౌర సమాజం కూడా ప్రజా ఉద్యమంగా ముందుకు సాగ వలసి ఉంది. స్థానిక ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అమలు పర్చడంలో క్రియాశీలకంగా, నిబద్ధతతో పనిచేయవలసి ఉంది. పంచాయతీసంస్థల నాయకులు ఎయిడ్స్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలి.

*- సి.ఎం.పి.*

**డిసెంబర్ 1 - ప్రపంచ ఎయిడ్స్ దినం**



Sthanika_BW_Dec14.indd 32 28/11/14 3:36 PM



# జెండర్ సమానత్వాన్ని వేతనాలు చెల్లింపులో పాటించాలి

పని విలువను బట్టి జండర్ సమానత్వాన్ని రోజు వారి పనులలో పాటించి మహిళలకు అన్ని రంగాల్లో భాగస్వామాన్ని కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని తెలంగాణ స్త్రీ మరియు శిశు సంక్షేమ సంస్థ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి శ్యాంసుందరి కుమారి అన్నారు.

ఆమె ఎ.ఎం.ఆర్-అపార్డులో జరిగిన 'జండర్ బడ్జెటింగ్' శిక్షణ కార్యక్రమంలో ప్రధాన ఉపన్యాసం చేస్తూ , మగవారి మదిలోనే న్యూనత చోటు చేసుకొనటం వలన మహిళలు చేసే పనులకు విలువ కట్టడం లేదని అన్నారు. మహిళలను చిన్న చూపు చూచే సమాజంలోకి తెచ్చి ఆమెను బాధ పెట్టే దానికంటే ఆడపిల్లను ఈ ప్రపంచంలోకి తేకుండా ఉంటే మంచిదనుకొనే మహిళలే వ్యతిరేకించడం జరుగుతుందని శ్యామసుందరి కుమారి కొన్ని ప్రత్యక్ష ఉదాహరణలు చెబుతూ వివరించారు.

వ్యవసాయరంగంలోగాని, ఉత్పత్తి రంగంలోగాని మహిళలు పాల్గొన్నా, వారికి సమానమైన స్థాయిని కల్పించడం లేదని అన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న అధికారులు ఈ అంశం మీద స్పందిస్తూ, మహిళలకు ఇన్ని రిజర్వేషన్స్ ఇచ్చిన ఇంకా వెనుకబడే ఉన్నారనే దానికి సమాధానం చెబుతూ మహిళలు చేసేపనికి విలువ కట్టకుండా సహజంగా అసమానత్వాన్ని చూపుతూ పురుషులు ఆధిపత్యం చెలాయించడం వల్ల ఇలా జరుగుతుందని అన్నారు.

పార్లమెంటులో స్థానిక ప్రభుత్వాలు, పంచాయతీరాజ్ సంస్థల్లో కూడ ఈ జెండర్ అసమానత్వంను పెంచి పోషిస్తున్నారని శిక్షకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్ని సౌకర్యాలు కల్పించిన మహిళలను తక్కువగా చూస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమానత్వం, స్వేచ్ఛనొసగి ఆర్థిక పరిపుష్టి లభిస్తేనే మహిళలకు ఆర్థిక స్థితి కలుగుతుందని జిల్లా అధికారులు ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించగలరని అన్నారు. ఈ కార్యక్రమం కోర్సు డైరెక్టర్‌గా సెంటర్ హెడ్ శ్రీమతి హరిప్రియ వ్యవహరించారు.

*- సి.ఎం.పి.*

# శానిటేషన్ 'శిక్షణా మెటీరియల్'పై ఒక రోజు వర్క్‌షాప్


భారతదేశ వ్యాప్తంగా పరిశుభ్రతపై శిక్షణ, అవగాహనను కలిగించేందుకు శిక్షకులకు కావలసిన విషయాంశాలను తయారు చేసి కొంత మెటీరియల్‌ను ఒక పుస్తకంగా ప్రచురించే నిమిత్తం ఒక రోజు వర్క్‌షాప్‌ను ఎ.ఎం.ఆర్– అపార్డులో నవంబర్ 19న సెంటర్ ఫర్ వాటర్ సానిటేషన్ వారు నిర్వహించారు.

ఈ వర్క్‌షాప్‌లో వివిధ శాఖలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, నీటి పారిశుద్ధ్య శాఖల నుండి వివిధస్థాయి అధికారులు పాల్గొని గ్రామ పంచాయతీలు త్రాగునీరును, పరిశుభ్రతను ఏ విధంగా పాటించాలో అందరికి అవగాహన కలిగించాలనే అంశాన్ని కూలంకషంగా చర్చించి ఒక విషయాంశాలతో కూడిన ప్రణాళికను తయారు చేశారు. ఈ విషయాంశాలు దేశంలోని అన్ని ఎస్ఐఆర్‌డిలు వారి వారి భాషలలో ప్రచురిస్తాయి. తద్వారా అవి శిక్షణకు వినియోగించబడతాయి..

ఈ వర్క్‌షాపును సి.డబ్ల్యుఎస్ సెంటర్‌హెడ్ శ్రీ ఎ. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా, సిడిపిఎ సెంటర్‌హెడ్ ఆర్. సూర్య నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు.

*- సి.ఎం.పి.*

# అందరిని ఆనందపరచే "క్రిస్టమస్' పండుగ



'క్రీస్తు యేసు' పుట్టిన రోజును ప్రపంచమంతా ఒక పండుగగా డిసెంబర్ 25 ను జరుపుకొంటారు. ఈ పండుగ క్రైస్తవులకు ఏకైక పండుగ. క్రీస్తు యేసు బెత్లేహేముపురంలో పశువుల పాకలో జన్మించగా మొట్టమొదటి సారిగా గాబ్రియేలు దేవదూత ఆ చలికాలపు రోజుల్లో గొర్రెల కాపారులు తెల్లవారు జామున వారికి ప్రత్యక్షమైన వెలుగు లోకరక్షకుడు యేసు బేత్లేహముపురంలో జన్మించారని వెల్లడించారు. వారు భయపడుచుండగా వారికి పశువుల పాకలో యేసు పుట్టిన వివరాలు చెప్పగా వారు వెళితే రోమ్ సామ్రాజ్య చక్రవర్తి హెరోదు రాజు శిక్షకు గురి అగుతామని సందేహం వ్యక్తం చేయగా–

'భయపడకుడి లోకరక్షకుడు యేసు జన్మించాడని ఆయన పుట్టుకతో లోకానికి విముక్తి ప్రసాదించుతారు' అని ఆ దూత వ్యక్తం చేయగా ఆ గొర్ర్రెల కాపరులు పశువుల పాకలోని తొట్టెలో గడ్డిపై పరుండ పెట్టిన బాలునికి నమస్కరించిన మొదటి ధన్యులు అయ్యారు. ఆయన పుట్టుకకు సూచనగా ఆకాశంలో ఒక తార వెలసింది. ఆ తార వెలుగును చూచిన తూర్పు దేశపు జ్ఞానులు ఆ తార(చుక్క) మార్గాన్ని ఖగోళశాస్త్రం నుండి తెలుసుకొన్న వారై ఆ తార చూపిన మార్గం గుండా పయనించి యేసుక్రీస్తు పుట్టిన బెత్లేహముకు చేరుకొంటారు.

ఆ తార ఆగిన ప్రదేశాన్ని గుర్తించి ఉంటారని ఊహించిన జ్ఞానులు తమ కానుకలను తీసుకొని హేరోదు చక్రవర్తి నివాసానికి చేరి తాము వచ్చిన విషయాన్ని తెలియజేస్తారు. ఆ రాజు ఉగ్రుడై నన్ను మించిన లోకరక్షకుడు ఉండకూడదు అని ఆవేశం వ్యక్తం చేశాడు. తిరిగి ఆ జ్ఞానులు తార చూపిన మార్గం గుండా ఆ పశువుల పాకకు చేరి మ్రొక్కి ఆ బాలునికి విలువైన కానుకలు, సాంబ్రాణి, బోళం, సమర్పించారు. ఆయనను దీవించిన వారిలో ఆనాటి తూర్పుదేశపు జ్ఞానులు, గొల్లలు ఉన్నారు.

లోకరక్షకుడు యేసు పశువుల పాకలో జన్మించి మానవులు రక్షణ నిమిత్తం అంటే పాపుల పాపపరిహారం కొరకు తన రక్తంను ధారపోసి, చనిపోయి మూడోరోజు లేచి తిరిగి వస్తాడని బైబిలులోని యేషయ గ్రంథమందు వ్రాయబడి ఉంది. అదే విధంగా బైబిల్‌లో మత్తయి సువార్తలో యూదుల చేత సిలువయేయబడుతాడని ఆ రక్తం ద్వారా పాపులు రక్షించబడి వారి పాపాలు కడగబడతాయని వివరించారు. ఇదే విషయంను ఋగ్వేదంలో వ్రాయబడినట్లు యేసు అనే యూదుడు పుట్టి, ఆయన యజ్ఞ పశువుగా మానవుల పాపం నిమిత్తం చనిపోయి తిరిగి లేస్తాడని, వ్రాయబడింది.

దీని ప్రకారం యేసు యూదుడు (జెఈడబ్ల్యూ) గా జన్మించగా తనను ఆ యూదులే శిలువ వేయడం జరిగింది. యూదుల హెరోదు ప్రతినిధియైన ఫిలాతు ఈయన యందు ఏ పాపంలేదని ఈయనకు శిక్ష వేయలేను అనగా బందిపోటు అయిన బరబ్బాను వదలి యేసుకు శిలువ వేయడం జరిగింది. ఆ ఊరి శిలువయే మానవుల పాపాలన్ని కడిగివేయబడ్డాయని క్రైస్తవుల నమ్మకం. అంతేకాకుండా యూదులు ప్రపంచంలోనే తెలివైన జాతని వీరినుండి యేసుక్రీస్తు పాపరక్షకుడైతే, కార్మికులను రక్షణకు పనిచేసిన కారల్‌మార్క్స్ కూడా యూదుడు. వినాశనకరమైన ఆటంబాంబును కనుకొన్న ఐన్‌స్టన్ కూడా యూదుడే. మనిషి కలలు, స్వప్నాన్ని వివరించ కలిగిన మానసిక శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్ కూడా యూదుడే. అంటే మహాపురుషులందరూ యూదపుగోత్రం నుండి వచ్చారు. నేడు యూదుల దేశంగా 'ఇజ్రాయేలు' పురోభివృద్ధి సాధించి ప్రపంచంలోనే తల మానికగా వెలుగొందుచు అమెరికా లాంటి అగ్రరాజ్యాన్ని నియంత్రించ కలుగుతుందంటే వారి విజ్ఞాన సంపద ఎంతో గొప్పదని చెప్పవచ్చును.

లోకరక్షకుడుగా యేసు జన్మించిన దినాన్ని 'క్రిస్‌మస్' గా జరుపుకొంటున్నాం. కాని కొందరు క్రైస్తవులు ఆ రోజు క్రీస్తు పుట్టలేదంటారు. అదే రోజు పుటామస్ అనే ఆయన జన్మించాడు. అని ప్రొటెస్టెంట్ క్రైస్తవులు క్రొత్త సంవత్సరం జరుపుకొంటారు. ఈ ప్రపంచంలో నేడు అత్యధికంగా ఆరాధించబడుతున్న దేవుళ్ళలో క్రీస్తుయేసు ఒకరు.

ఈ క్రైస్తవుల్లోని రెండు విభాగాల వారున్నారు. 1. రోమన్ కేథలిక్‌లు 2. ప్రొటెస్టెంట్ లు మరల వీరు అనేక గ్రూపులుగా విభజించబడి ప్రపంచ నలుమూలలకు వ్యాపించబడ్డారు. క్రైస్తవులకు ఆరాధ్య గ్రంథమైన బైబిలు నేడు 1425 భాషల్లో ప్రచురించబడి లిపిలేని అనేక ట్రైబల్ భాషల వారికి బైబిలు బోధించబడుతుంది. ఈ బైబిలు రెండు భాగాలు మొదటి భాగం : పాత నిబంధన గ్రంథం. రెండవది : క్రొత్త నిబంధన గ్రంథాలు. ఈ రెండింటిలో కూడ యేసుక్రీస్తు ప్రభువుగా చెబుతూ మోక్షం, రక్షణ, విముక్తి కలిగించే విధంగా ప్రబోధించబడుతుంది. ప్రపంచంలో మొదట, అత్యధికంగా చదువబడుతున్న గ్రంథ రాజం బైబిలు.

యేసుక్రీస్తు పుట్టిన తరువాతనే కాల విభజన జరిగింది. కాలాన్ని గుర్తించేందుకు క్రీస్తుపూర్వం అని, క్రీస్తు పుట్టినసంతరం క్రీస్తు శకం అని విభజించబడింది. బైబిలు గ్రంథం అన్ని శాస్త్రాలను గూర్చి చెబుతుంది. ఆధునిక సైన్సును గూర్చి కూడా తెలుపబడుతుంది. అందుకే ఈ సృష్టి ఉన్నంతకాలం బైబిలు, యేసుక్రీస్తులుంటారని నానుడి. ఈ సృష్టికి క్రీస్తు పుట్టుక వెలుగునింపి ఐశ్వర్యాలను కలుగజేయాలని ఆశిద్దాం.

*– సి.ఎం.పి.*



# గ్రామ పంచాయతీలు సౌరవిద్యుత్‌ను ప్రోత్సహించాలి



విద్యుత్‌ను తయారుచేయడం నేర్చుకున్న మనిషి విద్యుత్‌కు దాసుడైపోయాడు ప్రస్తుత పరిస్థితుల్లో ఏ చిన్న పనిచేయాలన్న విద్యుత్ అవసరం. అలాంటి విద్యుత్ మన నిత్య జీవితంలో ఏ కొద్దిసేపు లేనట్లుయితే అనేక ఇబ్బందులు పడుతుంటాం.

సౌరశక్తికి కొదవలేని దేశం మనది. ప్రకృతి ప్రసాదిస్తున్న ఈ ఇంధన వనరును సమర్ధంగా వినియోగించుకోగలిగితే, దీర్ఘకాలంలో సమృద్ధంగా విద్యుత్తును ఉత్పత్తి చేసుకోగలుగుతాం.

ఒకదేశ అభివృద్ధిని నిర్ణయించే అంశాల్లో ఆ దేశంలో వినియోగించే విద్యుత్ కూడా ఒక అంశంగా ఉంటుంది. ఇటువంటి విద్యుత్ కొరత వల్ల మానవుడు అనేక విషయాల్లో వెనుకబడి పోతున్నాడు. ఎందుకనగా విద్యుత్ కొరత వల్ల మానవుడు తన సౌకర్యాలకై తాను కనిపెట్టిన పరికరాలను వినియోగించుకోలేకపోతున్నాడు.

మనదేశంలో అయితే విద్యుత్ ఉత్పత్తికి వినియోగానికి అంతరం బాగా పెరిగిపోయింది. పెరుగుతున్న జనభా అవసరాలకు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి జరగకపోవడం వల్ల డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేయలేని పరిస్థితుల్లో నేడు మనదేశం పలు సమస్యలను ఎదుర్కొంటుంది.

పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఎంతో కొంత నయమనిపించినా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా రోజులో కొంత సమయం మాత్రమే సరఫరా అవుతున్న విషయం మనకందరికి తెలుసు.

మన రాష్ట్రంలో అయితే వ్యవసాయ అవసరాలకు విద్యుత్‌ను సరఫరా చేయడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నప్పటికీ ఈ లక్ష్యం సాధించడానికి కష్టమవుతుంది. భారతదేశంలో చాలా గ్రామాలు విద్యుతీకరణకు నోచుకోలేక కారు చీకట్లోనే మగ్గుతున్నాయి. పరిశ్రమలకు ఉత్పత్తికి సరిపడు విద్యుత్‌ను అందించలేక పోవడం వల్ల పరిశ్రమలు మూతపడి వేలాది కార్మికులు రోడ్డున పడుతున్నారు.



ఇటువంటి పరిస్థితుల్లో విద్యుత్‌లోటును భర్తీ చేయాలంటే బొగ్గు, జలవిద్యుత్ వంటి సాంప్రదాయ వనరులను సౌరశక్తి, పవనశక్తి వంటి సాంప్రదాయేతర వనరులను ప్రత్యామ్నాయంగా వినియోగించుకోవాలి. ఇటువంటి వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రపంచ దేశాలు కొంతమేర ముందున్నప్పటికి భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశం వెనుకబడి వుంది.

మనదేశంలో విస్తారంగా లభిస్తున్న మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని సౌరశక్తి వినియోగాన్ని పెంపొందించుకోగలిగితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. అయితే ప్రస్తుత వాడుకలో ఉన్నట్లుగా చిన్న చిన్న పరికరాలను వేడి చేసుకోవడానికి, వెలిగించుకోవడానికి మాత్రమే పరిమితం కాకుండా సౌరశక్తి ద్వారా విద్యుత్‌ను నిలువచేసుకుని పెరుగుతున్న అన్ని గృహ ఉపయోగ అవసరాలకు సోలార్ విద్యుత్‌ను ఉపయోగించుకోగలగాలి.

ఇలా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గృహానికి సౌరవిద్యుత్



ఉపయోగించినట్లయితే మన దేశం, రాష్ట్రాల నుండి విద్యుత్ వల్ల వచ్చే కష్టాలను పారద్రోలవచ్చు. దీనికి ప్రతి పౌరుడు సహకరించాలి. దానికి పంచాయతీరాజ్ సంస్థలు కృషి చేయడంతో పాటు వాటి భాగస్వామ్యం తప్పనిసరి.

ఈ విషయంపై పంచాయితీరాజ్ సంస్థలకు ప్రాతినిధ్యం వహించే గ్రామాల్లో సాంప్రదాయేతర ఇంధన వనరులుపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చి ప్రజలను ప్రోత్సాహించాలి. ప్రతి గృహానికి సౌరవిద్యుత్ పరికరాలను అందజేసేందుకు కృషి చేయాలి.

ఈ వినియోగంపై ప్రభుత్వం అందించే రాయితీలను ప్రజలకు తెలియజేయాలి. కరెంటు అందుబాటులో లేని వ్యవసాయానికి రూపొందించిన ప్రత్యేక సోలార్ పద్ధతులను కూడా రైతులకు తెలియజేయాలి.

సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి ఉపయోగించేలా గ్రామసభలో చర్యలు జరిపేవిధంగా గ్రామపంచాయితీ కృషి చేయాలి అదేవిధంగా ప్రణాళికలను రూపొందించాలి.

ఈ విధంగా అవగాహన, ఆర్థిక సహాయం అందిన ప్రతి గృహస్థుడు తక్కువలో తక్కువగా సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోగలిగేలా వ్యవస్థ ఏర్పడితే మనకున్న విద్యుత్ అంతరాయం నుండి ఉపశమనం ఏర్పడి ప్రభుత్వానికి సరఫరా ఖర్చులు ఉండవు ఈ విధంగా చేస్తే భారతదేశం వివిధ రాష్ట్రాల్లో ఉండే ప్రతి గుడిసె నట్టడివిలో ఉన్నా, ఎడారి మధ్యలో ఉన్నా విద్యుత్ అందించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం, సౌరశక్తి వినియోగదిశలో ముందడుగు వేస్తుంది. నవ తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా సౌర విద్యుత్తు పార్కులు నెలకొల్పడానికి, కావలసిన చొరవ, నిర్దిష్టమయిన నిర్ణయాలు తీసుకుంటుంది. దీనికోసం, స్థానిక ప్రభుత్వాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, ప్రజాసంఘాలు అందరూ భాగస్వాములు కావాలి.

*- కె. యాదయ్య*
*జాయింట్ డైరెక్టర్, అపార్డ్*

# ఆదర్శనీయులు - వెలుగోడు భారత్ నిర్మాణ్ వాలంటీర్లు



వెలుగోడు గ్రామం కర్నూలు జిల్లాలోని ఒక మండల కేంద్రం, తెలుగుగంగ బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌తో పుష్కలమైన నీటివసతి, అందరికి చేతి నిండా పని వున్నటు వంటి గ్రామం, విప్లవయోధుడు చంద్రపుల్లారెడ్డి, స్వాతంత్ర్య సమరయోధులు గుర్రం వెంకటరెడ్డి, నరసింగరావు లాంటి వాళ్ళు పుట్టి పెరిగిన గ్రామం.

ఇటువంటి గ్రామంలో 'మా గ్రామ బాగోగులు కోసం మేము' అనే నినాదంతో 'అపార్డు కీ క్యాప్' కార్యక్రమంతో స్పూర్తి పొందిన 20 మంది యువకులు భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా నమోదు చేసుకొని అపార్డు సంస్థలో శిక్షణ పొందిన తరువాత గత రెండు సంవత్సరాలుగా వివిధ స్వచ్ఛంధ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్నలను పొందుతున్నారు. వీరిలో అన్ని కులాలవారు, మతాలవారు, విభిన్న వృత్తుల వారు ఉండి స్వచ్ఛంద సేవకు కులాలు, మతాలు, వృత్తులు అడ్డురావని నిరూపిస్తూ ముందుకు వెళుతున్నారు.

### వెలుగోడు భారత్ నిర్మాణ్ వాలంటీర్లు చేపట్టిన కార్యక్రమాలు

- గత సంవత్సరం పూర్వపు హైస్కూల్ విద్యార్థుల సమ్మేళనాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి వయస్సు మళ్ళిన, పదవీ విరమణ చేసిన పలువురు ఉపాధ్యాయులకు సన్మానం చేయడం.
- పలు సంవత్సరాలుగా సుదూరంగా వివిధ ప్రాంతాలలో వున్నటువంటి పాతమిత్రులు ఒకరినొకరు కలుసుకుని చిన్ననాటి అనుభవాలను గుర్తుకు తెచ్చుకునేలా చేయడం.
- అందరూ కలిసి సామూహిక భోజనాలు చేయడం.



- ఈ సందర్భంగా భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అధ్వర్యంలో పూర్వపు విద్యార్థులంతా గ్రామాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి సహకరించుకోవాలని నిర్ణయించుకోవడం. ఒక నిధిని ఏర్పాటు చేయడం.
- అట్టి నిధిని పూర్తి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని నిర్ణయించుకోవడం.
- గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు పేద హైస్కూల్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున మొత్తం రూ. 15000 ఆర్థిక సహాయం అందజేయడం.
- అలాగే ఈసంవత్సరం 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున మొత్తం రూ. 55,000 అందజేయడం, వారిని పాఠశాలలో సన్మానించడం.
- ఉన్నత పాఠశాల భవన మరమ్మతులకు జిల్లా పరిషత్ ద్వారా రూ. 4,50,000 మంజూరు చేయించుకొని దగ్గరుండి మరమ్మతులు పూర్తి చేయడం.
- పాఠశాలలో మరుగుదొడ్లు శిథిలావస్థలో వుండగా జిల్లా కలెక్టరును కలిసి రూ. 1,80,000 మంజూరు చేయించుకొని నూతన మరుగుదొడ్లు భారత్ నిర్మాణ్ వాలంటీర్లల సమక్షంలో పూర్తి చేసి వాడుకలోకి తేవడం.
- రూ. 10,000 సొంత ఖర్చులతో గ్రామంలోని ఆర్.టి.సి బస్టాండులో ప్రయాణీకుల సౌకర్యార్థం బండలతో బెంచీలు వేయించడం.
- ఒకవైపు హైస్కూల్ విద్యార్థుల కోసం, మరో వైపు గ్రామ ప్రజల కోసం రూ. 2,00,000 స్థానిక మెంబర్ ఆఫ్‌పార్లమెంట్ (యంపి) నిధులతో గ్రామ ప్రజల కోసం మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయించడం.

ఇంతేకాకుండా తమ పరిసర గ్రామాలలోని యువతను ఉత్తేజపరచి వారిని కూడా భారత్ నిర్మాణ్ వాలంటీర్లుగా నమోదు చేయించి. స్వచ్ఛంద సేవవైపు మళ్ళించేప్రయత్నం చేయడం నిజంగా హర్షనీయం.

ఇలాగే ప్రతి గ్రామంలో యువతీయువకులు వెలుగోడు గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లను ఆదర్శంగా తీసుకొని తమ గ్రామ బాగోగులు కోసం నడుం బిగిస్తారని ఆశిద్దాం.

*- జి.జయపాల్‌రెడ్డి, సలహాదారుడు*
*సిఎస్ఆర్ఎమ్, అపార్డ్*

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఒక ఉద్యమాన్ని మొదలు పెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ ఎందరికో మార్గాన్వేషణ చేశారు. ఈయన విద్యాధికుడు, సాంఘిక ఉద్యమకారుడు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతాలకు రూప శిల్పి.**

1952 నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన యోధుడు. ఎందరికో స్ఫూర్తి దాత. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నదుల నీటిని సమానంగా విభజించకపోవడమే ప్రత్యేక రాష్ట్రానికి దారి తీసిందని చెప్పవచ్చు. ప్రొఫెసర్ జయశంకర్ మాజీ వైస్ ఛాన్సలర్, కాకతీయ విశ్వవిద్యాలయం. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పునాదిని వేశారు.

ప్రొఫెసర్ జయశంకర్ హైదరాబాద్ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలోని, ఆత్మకూరు మండలంలో, అక్కంపేట గ్రామంలో 6 ఆగస్టు 1934న జన్మించారు. ఈయన విశ్వకర్మ కమ్యూనిటీకి చెందిన కొత్తపల్లి లక్ష్మీ కాంతరావు, మహాలక్ష్మీ వీరి తల్లిదండ్రులు.

అవగాహన కలిగించేందుకు కృషి సల్పారు. అందుకే జయశంకర్ తెలంగాణ ఉద్యమనేతగా గుర్తించబడ్డారు. 1962 లో మొదలైనది ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం 1969లో పెద్ద ఉద్యమంగా మారింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు 1952 నుండి జయశంకర్ ఎంతో కృషి చేశారు. తన ఉన్నత ఉద్యమంలో ప్రజా ఉద్యమాన్ని 'గోంగూర గో బ్యాక్ - ఇడ్లి సాంబార్ గో' బ్యాక్ నినాదం యిచ్చి ఉద్యమంలో నిరంతరంగా కృషి చేశారు. ఈయన ఆలోచన ప్రకారం 'పూరిమటన్' తెలంగాణలో ప్రచారం చేశారు. 1969 జయశంకర్ 10 మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ 10 మందిలో 9 మంది పోలీసు కాల్పుల్లో చనిపోగా ఈయన ఒక్కరే మిగిలారు.

జయశంకర్ ఆ తరువాత తెలంగాణ జన సభను ప్రారంభించారు. దీనిని భారత ప్రభుత్వం నిషేధించింది. ఈయన చాలా పుస్తకాలు రాశారు. పరిశోధక వ్యాసాలు రాశారు. అవి అన్ని కూడా తెలంగాణ సమస్య మీదనే వ్రాయడం గమనార్హం.

# తెలంగాణ రాష్ట్ర జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్



జయశంకర్ హనుమకొండ, వరంగల్‌ల్లో విద్యాభ్యాసం చేశారు ఎం.ఏ అర్థశాస్త్రం బనారస్ హిందూ విశ్వవిద్యాలయాంలో చదివారు. మరో ఎం.ఏ అర్థశాస్త్రం ఆలీఘర్ విశ్వవిద్యాలయం నుండి కూడా చేశారు. పి.హెచ్‌డిని అర్థశాస్త్ర శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పొందారు. బి.ఇడిని కూడా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే చేశారు. జయశంకర్ విద్యార్థిగా స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో నిర్భంధాలు, బంధకాలను ఎదుర్కొని ధైర్యంగా ఈ ఎత్తుపల్లాల సమాజంలో ముందుకు నడిచారు.

హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం పాలనలో ప్రతి పాఠశాలలో నిజాంను పొగుడుతూ ఒక పాటను పాడడం తప్పనిసరి. ఆ సమయంలో జయశంకర్ 4వ తరగతి విద్యార్థిగా నిజాంపై పాట పాడడాన్ని ధిక్కరించి 'వందేమాతరం' ను గీతాన్ని పాడేవారు.

### తెలంగాణ ఉద్యమం

1952లోనే జయశంకర్ ఇంటర్మీడియట్ చదువుచుండగా రాష్ట్ర పునర్నిర్మాణ కౌన్సిల్‌కు వ్యతిరేకంగా కాలేజి తరగతులను బహిష్కరించారు. 1952లో 'ముల్కి ఉద్యమం'ను బస్‌లోనే ప్రారంభించారు. 1952 లోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యయంలో చేరారు. అప్పట్లో విద్యార్థి నాయకుడుగా ఉండేవారు. 1968లో లెక్చరర్‌గా పని చేస్తున్నపుడు తెలంగాణ ఉద్యయం తిరిగి ప్రారంభమయింది. ఆ తెలంగాణ పునర్నిర్మాణం ఉద్యమంలో చేరి, తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ఉండాలని పరిశోధన, విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ప్రజలకు

ప్రొఫెసర్ జయశంకర్ 1999 లో తెలంగాణ అభివృద్ధి ఫోరమ్ (టిడిఎఫ్) ను అమెరికాలో స్థాపించేందుకు కృషి చేశారు. ఈయనను అమెరికా తెలుగు అసోసియేషన్ వారు ప్రాంతీయ అసమానత్వాలను గూర్చి 2000 మరియు 2002 లలో ఆహ్వానించి సన్మానించారు. అదేవిధంగా తెలంగాణా అభివృద్ధి (ఎఫ్‌డిఏ) వారు 2000లలో తెలంగాణలో ప్రాంతీయ విభేదాలను గూర్చి తెలియజేయడం జరిగింది. ఆయన చనిపోయే ముందు వరకు సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ ఛైర్మన్‌గాను వ్యవహరించారు. తెలంగాణ ఐక్యవేదిక స్థాపకుడుగా, ఎక్సిక్యూటివ్ మెంబరుగా పనిచేశారు.

తెలంగాణా సిద్ధించాలంటే కేవలం రాజకీయ ప్రక్రియ ద్వారానే సాధ్యమౌతుందని ఎంచి మొత్తం రాజకీయ వర్గాలన్నింటిని ఏకం చేశారు శ్రీ జయశంకర్‌గారు. దానితో మొత్తం తెలంగాణ కోరుకొనే వర్గాలను ఒక తాటిపై నడిపించారు. ప్రొ. జయశంకర్ ఉపాధ్యాయునిగా, నిస్వార్థంగా తెలంగాణ ఏర్పాటు ఉద్యమానికి కృషి చేసిన మహానుభావుడు. ఈయన బ్రహ్మచారీగా ఉన్నారు. చాలా నిరండంబరమైన జీవితాన్ని గడిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ 21 జూన్ 2011 11.15 గంటలకు స్ట్రోక్ క్యాన్సర్‌తో బాధపడుతూ మరణించారు. ఆయన అనేక ఉపాధ్యాయ సంఘాలలో పనిచేసి తన సేవలు అందించారు. ఈయన తెలంగాణ ఏర్పాటుకు, ఆంధ్రా-తెలంగాణ ప్రాంతాల మధ్య నీటి పంపకం కోసం అవిరళ కృషి సల్పిన మహనీయుడు.

*- సి.ఎం.పి.*

# నా రంగుల చిరునామా -పల్లె



కష్టజీవుల బతుకు చిత్రాన్ని ఆవిష్కరించిన ఒకే ఒక్క కళాకారుడు తోట వైకుంఠం. ఆయన చిత్రాల్లో తెలంగాణ సంస్కృతి, శ్రమ, జీవితం కనిపిస్తుంది. వైకుంఠం రంగుల వెనుక మర్మం మనకంటే ముందు పాశ్చాత్య దేశాలు కనిపెట్టి ఆ గ్రామీణ కళాకారుడిని ఇండియన్ ఆర్ట్‌కు ఐకాన్‌గా గుర్తించారు.

ఆయనతో మాట్లాడుతున్నప్పుడు ఇప్పచెట్టు కింద తంగేడు పూల పరిమళం పీల్చిన అనుభూతికి లోనవుతాం. ఆయన ప్రతీ మాటలో నిజాయితీ, స్వచ్ఛత, కళ పట్ల ప్రేమ, కష్టజీవుల పట్ల కరుణ కనిపిస్తుంది.

కరీంనగర్ జిల్లాలోని మారుమూలన ఉన్న బూరుగుపల్లి గ్రామం నుండి 1960లో బతుకు తెరువు కోసం హైదరాబాద్ నగరానికి వచ్చిన వైకుంఠం ఎన్నో కష్టాలు పడి చిత్రకళారంగంలో ఎవరూ చేయని కొత్త ఒరవడి సృష్టించి తెలంగాణ బతుకు చిత్రాన్ని ప్రపంచం ముందుంచారు.

## రండి వైకుంఠం ముచ్చట్లు వినండి...

"నేను ఆర్టిస్టునవ్వాలనుకున్నా... కానీ ఏ ఆర్టిస్టో నాకు తెల్వదు... చందమామలో బొమ్మల్లాంటివి గీయాలా? డ్రాయింగ్‌టీచరా? పబ్లిసిటీ డిజైనరా? క్యాలండర్ ఆర్టిస్టా...? జేఎన్‌టీయూలో చేరినంక ఇదీ నా కన్ఫ్యూజ్యన్. ముందు నువ్వు లైఫ్ స్కెచింగ్ నేర్చుకో అని సలహా ఇచ్చిండు లక్ష్మాగౌడ్ సారు. హైదరాబాద్‌లో కొన్ని రోజులుంటే నీ కంటూ దారి ఏర్పడుతుంది అని ధైర్యం చెప్పిండు రూమ్మేట్ గంగారామ్. ఈయన ఫొటోగ్రాఫర్. నన్ను పల్లె నుండి సిటీకి తెచ్చిందీయనే.. నా బతుకులో టర్నింగ్ పాయింట్ గంగారామే. జేఎన్‌టీయూలో పరిస్థితులు చూసినాక...ఇగ నేనపుడే డిసైడ్ చేసుకున్నా.. మనమెట్లయినా బొమ్మలు గీసుకునే బతకాలి. ఇగ వేరే పని మన వల్ల కాదు" 1960లో తన పరిస్థితినిలా వివరించారు తోట వైకుంఠం.

## తెలంగాణ బ్రతుకు 'చిత్రం'

"ఒక సారి బరోడాలో ఆర్ట్‌క్యాంప్‌కి పోయినా అక్కడ ఇండియన్ ఆర్ట్‌మీద పెద్ద చర్చ జరిగింది. ఇండియన్ ఆర్ట్ అంతా వెస్ట్రన్ ఇన్‌ఫ్లూయిన్స్ అని కొందరు కామెంట్ చేసిండ్రు. అప్పటినుండీ నేను ఆలోచనలో పడినా.. గీతల్లో రంగుల్లో కొత్తదనం ఉండాలి. మన బతుకు, కల్చర్, శ్రమ కన్పించాలి.. దీని కోసం మళ్లీ మా బూరుగుపల్లి పోయినా, నా గ్రామాన్నే కాన్వాసుగా చేసుకున్నా, కష్టజీవులు, పల్లెపడుచులు వారి కట్టూ,బొట్టూ, తెలంగాణ పండుగలు అన్నీ స్టడీ చేసినా... నా పెయింటింగ్స్‌లో డైమన్షన్స్ ఉండవు. అన్నీ ఫ్లాట్‌గా... మారని మా పల్లె బతుకుల్లా, తెలంగాన ప్రజల కష్టం, శ్రమించే చేతులు, తరతరాల







కన్నీళ్లకు దర్పణంగా నా చిత్రాల్లో వారి శరీరాలను డార్క్ కలర్‌లో చూపిస్తాను. అది నాలుగు లేయర్ల వర్ణం.. వాటిని చూస్తే నా తెలంగాణ చరిత్రలోకి తొంగి చూసినట్టే... మై కలర్స్ బిలాంగ్స్ టు మై విలేజ్..'' అని తన ముదురు రంగుల వెనక ముచ్చటను విప్పారు.

## ఊరు మారలేదు...

''జర్నలిస్టుగా.. మీరు పల్లెల్లో తిరుగుతుంట్రు కదా.. అవి ఏమైనా మారాయా..? నేను పుట్టి పెరిగిన ఊరు గిప్పటికీ ఏమ్ మార్లేదు. మాది వేములవాడ పక్కనే బూరుగుపల్లి. ఊరు మధ్యలో మర్రి చెట్టుకింద ఆడుకునేటోళ్లం.. అప్పటి ఆటలిపుడెక్కడున్నయి.. మా నాన్న షావుకారు.. మేం ఎక్కడైనా బతికేయగలం కానీ బడుగు, బలహీన వర్గాల



పరిస్తేంది... వారి బతుకులెట్ల మారుతాయి.... వారిని చూస్తుంటే ఇప్పటికీ దిగులనిపిస్తోంది.''

## వాళ్లు గ్రేట్ రైటర్స్..

''ఉదయం పత్రిక మొదలైన కొత్తలో పతంజలి సారు, నాతో బొమ్మలు గీయించుకున్నడు. ఆయన రాసిన వేట కతలకనుకుంటా నేను వేసింది. అదే ఫస్ట్ టైం పత్రికల్లో బొమ్మలు గీసింది. అపుడు నాకు రెమ్యూనరేషన్ కూడా ఇచ్చింట్రు. దాంతో నా ఆర్థిక బాధలు కొంత తీరాయి. నామిని సుబ్రమణ్యనాయుడు కతలు కూడా బొమ్మలు వేసినా అయితే నామిని భార్యకు నా బొమ్మలస్సలు నచ్చలేదట.. గివేమీ బొమ్మలని ఆయనతో అన్నదట. అందరికీ నా బొమ్మలు నచ్చాలని లేదుగా, ఆమెకే కాదు సానా మందికి నా ఆర్ట్‌మీద కంప్లైట్ ఉంది... వారి అభిప్రాయాన్ని కూడా గౌరవించాలి కదా...'' అని నవ్వుతూ అన్నారు.

''నామిని నాకు మంచి దోస్తు. తిర్పతి వెళ్లినప్పుడల్లా ఇంటికి పిలుస్తడు... పతంజలి, నామిని గొప్ప రచయితలు...'' పరవశంగా చెప్పాడు.

## వాళ్ల బొమ్మలు ఇష్టం

''ఇప్పటి పిల్లలు చాలా బాగా వేస్తున్నరు. చాలా వేగంగా బొమ్మలు గీస్తున్నరు. ఎవరి పద్ధతి వారిది. మారుతున్న కాలంతో పాటు ఆర్టులో కూడా మార్పులొస్తున్నాయి. నాకైతే ఇప్పటికీ సూర్యప్రకాశ్, లక్ష్మాగౌడ్‌ల బొమ్మలిష్టం. నా బొమ్మలు అనుకరించే వాళ్ల గురించి నాకు తెల్వదు. పిల్లలు కదా వాళ్లకు చాల భవిష్యత్ ఉంది'' అని తన బొమ్మలను అనుకరించే వారి గురించి ఎంతో వినయంగా చెప్పారు తోట వైకుంఠం.

*- శ్యాంమోహన్, ఇండిపెండెంట్ జర్నలిస్ట్*

Printed & Published by: J. Raymond Peter, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : J. Raymond Peter**